ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

2-10-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 243, పేజీలు : 10+4 వెల : 8.00


ఇరాన్‌లో వేర్పాటువాదుల దాడి: 25 మంది మృతి 5లో

రాజ్యసభలో విపక్షనేత పదవి ఎవరికి?

## నేడు దుర్గమ్మకు సిఎం పట్టు వస్త్రాలు

### అమ్మవారి సేవలకు ఇరిగేషన్ స్థలం: మంత్రి కొట్టు సత్యనారాయణ

### దుర్గమ్మకు చినజియర్ స్వామి సారె

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 1, ప్రభాతవార్త :** కడగంటి చూపుతో సకల సిరులనొసగే మహాలక్ష్మి దేవిగా బెజవాడ దుర్గమ్మ భక్తులను అనుగ్రహించింది. శనివారం మహాలక్ష్మి దేవిగా దుర్గమ్మను దర్శించుకోటానికి భక్తులు వెల్లువలా తరలివచ్చారు. ఎక్కడ చూసినా దుర్గమ్మ నామస్మరణే. ఆలయ పరిసర ప్రాంతాలన్ని భక్తులతో నిండిపోయాయి. అధికారులుఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ భక్తులకు నిరంతంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నారు. కలెక్టర్ ఢిల్లీరావు, నగర సిపి క్రాంతిరాణాటాటా, ఆలయ ఇఒ డి భ్రమరాంబ ఇతర శాఖాధికారులు అధికారులకు భక్తుల తీవ్రతను బట్టి ఆదేశాలు జారీ చేస్తూ ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులకు దర్శనమయ్యేలాచేయడంలో ≫2



# ఇప్పటిదాకా 66 స్కిల్ హబ్‌లు

**మొత్తం 175 నియోజకవర్గాల్లో ఏర్పాటుకు కృషి ● యువతకు ఉపాధిని కల్పించే దిశలో ప్రోత్సాహం ● రాష్ట్రంలో 30 పైగా నైపుణ్యాభివృద్ధి కాలేజీలు: సిఎం జగన్**

**విజయవాడ,అక్టోబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మానవ వనరులను సద్వినియోగం చేసుకోవడాని వీలుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మాణాత్మకంగాను, ప్రయోగాత్మకంగాను చర్యలు చేపట్టింది.ఇందులో భాగంగా రాష్ట్రంలో ఇప్పటి వరకు 66 స్కిల్ హబ్‌లను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. 10వ తరగతి,ఇంటర్‌లు ఉన్నవారితో సహా ఇంకా ఆపై ఉన్నత విద్యా అర్హతలున్న వారికి,వారి అభిరుచులకు అనుగుణంగా ఉపాధి అవకాశాలను అందించే దిశలో చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో 175 శాసనసభా నియోజకవర్గాలో స్కిల్ హబ్స్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తోంది.మొదటి విడుతలో ఇప్పటికే 66 హబ్‌లు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో మిగిలిన వాటిని రెండవ విడుతలో అందుబాటులోకి తీసుకుని వస్తోంది.వీటితో పాటు నైపుణ్యాభివృద్ధి కళాశాలలను ఏర్పాటు చేస్తుంది.నూతన ఏర్పాటు అయ్యే పరిశ్రమల్లో స్థానికులకే అవకాశం కల్పించేందుకు వీలుగా ఈకార్యచరణను పటిష్టంగా ఏర్పాటు చేస్తోంది. యువతలో సృజనాత్మకతను గుర్తించి, ఆయా నైపుణ్యరంగాల్లో వారికి ప్రోత్సాహం ఇచ్చేదిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది.మారుతున్న సాంకేతిక విజ్ఞానాన్ని రాష్ట్రీయ స్థాయిలో విద్యార్థులు అందిపుచ్చుకుని చదవు పూర్తయిన వెంటనే ఉపాధి కల్పించే దిశలో కార్యచరణ అమలు చేస్తోంది. ఇందుకు అనుగుణంగా డిగ్రీ విద్యావిధానంలోను,సాంకేతిక కోర్సులోను మార్పులు చేసు_ంది. కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచడంతో పాటు అంతర్జాతీయ పోటీ రంగంలో రాష్ట్ర విద్యార్థులు దీటుగా నిలిచేందుకు వీలుగా ప్రణాళికను అమలు చేస్తోంది. ఈ అంశాలకు సంబంధించి ఎప్పటికప్పుడు సిఎం జగన్మోహనరెడ్డి స్వయం పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. అధికారులనుంచి తాజా సమాచారాన్ని తీసుకుని, అందుకు అనుగుణంగా పనులు వేగవంతంగా జరిగేందుకు వారికి మార్గదర్శకాలు అందజేస్తున్నారు,అనేకాంశాలకు సంబంధించి కీలకాదేశాలు జారీ చేస్తున్నారు. విద్యార్థులకు విద్యతో పాటుగా ఉపాధి కల్పించే దిశలో చర్యలు ≫2



# ఇక కొత్త డిజిటల్ ప్రపంచం

### 5జి సేవలను ప్రారంభించిన ప్రధాని మోడీ

### 130 కోట్ల మంది భారతీయులకు టెలికాం అందిస్తున్న బహుమానం

### ఢిల్లీలో ఉండి స్వీడన్‌లో కారునడిపిన ప్రధాని

**న్యూఢిల్లీ:** 5జి టెక్నాలజీ టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తుందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. 21వ శతాబ్దంలో ఇది చరిత్రాత్మకమైన రోజు అని ప్రధాని అన్నారు. ప్రధాని మోడీ శనివారం 5జి స్పెక్ట్రమ్ సేవలను ప్రారంభించారు. అంతకుముందు ఆయన 6వ ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగించారు. 5జి సేవలు దేశంలో కొత్తశకానికి నాంది పలికాయని, 130 కోట్ల భారతీయులకు టెలికాం పరి ≫2

# 92 గ్రూప్-1 ఉద్యోగాలకు నోటిఫికేషన్

## 17అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టరు ఉద్యోగాలకు నోటిఫికేషన్

**విజయవాడ,అక్టోబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం మరో పర్యాయం శుభవార్త తెలిపింది.92 గ్రూప-1 ఉద్యోగాలకు,17 అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టరు ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసింది.గ్రూప్-1 పోస్టుల భర్తీకి రాతపరీక్ష కచ్చితంగా ఉంటుంది.దీంతో పాటుగా ఇంటర్వూలను కుడా నిర్వహిస్తారు.గతంలో రద్దుచేసిన ఇంటర్వూలను ప్రభుత్వం తాజా పునరుద్ధరించింది.ఇక పోతే గ్రూప్-1 ఉద్యోగాలకు ఈ నెల 13నుంచి నవంబర్ 2వ తేదివరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ప్రిలిమినరీ ఎగ్జామ్ డిసెంబరు 18న జరుగుతుంది,ఇందులో ఎంపికైన వారికి వచ్చే ఏడాది మార్చి15న మెయిన్స్ జరగనున్నాయి.పూర్తి వివరాలకు హెచ్‌టీటీపీఎస్://పీఎస్‌సీ.ఎపి.జీఓవి.ఐఎన్/ అని ఆంగ్లంలో కొట్టి వెబ్‌సైట్‌లో సంప్రదించాల్సి వుంటుంది.

17 అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టరు ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదలైన క్రమంలో నవంబరు 2నుంచి నవంబర్22 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.



అవార్డులు అందుకుంటున్న మంత్రి ఆదిమూలపు, అధికారి శ్రీలక్ష్మి

## రాష్ట్రానికి స్వచ్ఛ సర్వేక్షణ అవార్డుల పంట

### విజయవాడ, విశాఖ సహా పలు ప్రాంతాలకు 11 అవార్డులు

**నందిగామ,అక్టోబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు స్వచ్ఛ సర్వేక్షణ అవార్డుల పంట పండింది.దేశ రాజధానిలో జరిగిన స్వచ్ఛ అమృత మహోత్సవంలో ఏపీకి ఏకంగా 11 స్వచ్ఛ సర్వేక్షణ అవార్డు లభించాయి.క్లీన్ మునిసిపాలిటీ విజయవాడ, క్లీన్ బిగ్ సిటీగా అవార్డులు అభించాయి, పరిశుభ్రత విషయంలో ఈ రెండు నగరాల సాధించిన ప్రగతికి జాతీయ స్థాయిలో ప్రశంసలు లభించాయి.,ఈ అవార్డులను మున్సిపల్, పట్టణ, నగరాభి వృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సరేష్, మున్సిపల్ అధికారి శ్రీలక్ష్మి ≫2









శనివారం తిరుమలేశుని ధ్వజస్తంభంవద్ద మొక్కుతున్న సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ యుయు లలిత్

# తిరుమలేశుని సేవలో సుప్రీం సిజెఐ జస్టిస్ లలిత్

**తిరుమల,అక్టోబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయు లలిత్ శనివారం సాయంత్రం సతీసమేతంగా శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. రాత్రి జరిగిన స్వామివారి గరుడసేవలో పాల్గొని మల యప్ప ఆశీస్సులందుకున్నారు. శనివారం సాయంత్రం తిరుమలకు చేరుకున్న జస్టిస్ లలిత్‌కు ఆలయం వద్ద టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వాగతంపలికారు. తొలుత ఆల యంలో ధ్వజ స్తంభం మొక్కారు. ఆనందనిలయం లోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని, ఆశీస్సు లందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డి శ్రీవారి ప్రసాదా లను, చిత్ర పటాన్ని అందించారు. సిజెఐ వెంట రాష్ట్ర హైకోర్టు సిజె జస్టిస్ మిశ్ర ఉన్నారు.

# ఇక కొత్త డిజిటల్ ప్రపంచం

≫ శ్రమ అందిస్తున్న బహుమానం ఇదన్నారు. డిజిటల్ ఇండియా అనేది నాలుగు స్తంభాలపై ఉంటుందని ప్రధాని అన్నారు. పరికరం ధర, డిజిటల్ కనెక్టివిటీ, డేటా కాస్ట్, డిజిటల్ ఫస్ట్ అప్రోచ్ అని ఆయన పేర్కొన్నారు. ఈ నాలుగింటిపై మన ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. 2014లో దేశం నుంచి ఒక్క మొబైల్ కూడా ఎగుమతి కాలేదన్న ప్రధాని..ఇప్పుడు వేలకోట్ల రూపాయల విలువైన మొబైళ్లను ఎగుమతి చేసేస్థాయికి చేరుకున్నామని తెలిపారు. దాంతో, మొబైల్ ధరలు తగ్గాయన్నారు. తక్కువ ధరకే అనేక ఫీచర్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఒకప్పుడు 1జిబి డేటాకు రూ.300 అయ్యేదని, ఇప్పుడది రూ.10కి లభ్యమవుతుందన్నారు. దేశంలోని ప్రజలు సగటున నెలకు 14జిబి వినియోగిస్తున్నారని, ఆ లెక్కన రూ.4200 అయ్యేచోట రూ.125 నుంచి రూ.150 మాత్రమే ఖర్చవుతోందన్నారు. ప్రభుత్వ కృషి వల్లే ఇది సాధ్యపడిందన్నారు. డిజిటల్ టెక్నాలజీ వల్ల ఇప్పుడు చిన్న వీధి వ్యాపారి కూడా యుపిఐ సేవలను వినియోగించుకుంటున్నారని ప్రధాని గుర్తు చేశారు. మధ్య దళారీలు లేకుండా ప్రజలు నేరుగా ప్రయోజనాలు పొందగలుగుతున్నారన్నారు. టెక్నాలజీ,టెలికాం రంగంలో జరుగుతున్న అభివృద్ధి వల్ల పారిశ్రామిక విప్లవం 4.0కు భారత్ నేతృత్వం వహిస్తుందన్నారు. 2014లో మొబైల్ తయారీ కంపెనీలు రెండే ఉండేవని, ఇప్పుడు వాటి సంఖ్య 200కు చేరిందని ప్రధాని తెలిపారు. 5జి టెలికాం సాంకేతికత ద్వారా వినియోగదారులకు నిరంతరాయ సేవలు లభిస్తాయి. ప్రధాని మోడీ ఇండియా కాంగ్రెస్, 5జి సేవలు ప్రారంభించిన అనంతరం ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ఈ నెల 4 వరకు ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో జరగనున్నది. ఎయిర్‌టెల్,జియో,వడాఫోన్ ఐడియా టెలికాం సంస్థలు ప్రధాని మోడీకి 5జి సేవలకు సంబంధించిన డెమో ఇచ్చాయి. 5జి సేవలు ముందుగా ఢిల్లీ, ముంబయి,కోల్‌కతా,చెన్నై,హైదరాబాద్‌తోపాటు మొత్తం 13 నగరాల్లో అందుబాటులోకి వస్తాయి. ఆ తర్వాత దశలవారీగా దేశమంతటా ఈ సేవల్ని అందుబాటు లోకి తేనున్నారు. 4జితో పోలిస్తే 5జి సాంకేతికతతో 7 నుంచి 10 రెట్ల స్పీడ్‌తో ఇంటర్నెట్‌ను పొందవచ్చును..

**ఢిల్లీలో ఉండి స్వీడన్‌లో కారు నడిపిన ప్రధాని**

5జి సాంకేతికత వల్ల సాధ్యమయ్యే అద్భుతాలను ప్రధాని మోడీ అనుభవపూర్వకంగా చూశారు. ఢిల్లీలో 5జి లింక్‌ను ఉపయోగించి ఐరోపాలో కారు నడిపారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ ప్రగతి మైదాన్‌లో ఏర్పాటు చేసిన ఎరిక్‌సన్ కేంద్రం నుంచి స్వీడన్‌లో కారు నడిపారు. దీనికి సంబంధించిన చిత్రాన్ని కేంద్రమంత్రి పీయూష్‌గోయల్ ట్విట్టర్‌లో షేర్ చేశారు. 'భారత్ ప్రపంచాన్ని నడిపిస్తోంది. ప్రధాని మోడీ 5జి సాంకేతికతను ఉపయోగించి స్వీడన్‌లో కారు నడిపారు అంటూ గోయల్ ట్వీట్ చేశారు.



మీడియా పాయింట్లో వివరాలు వెల్లడిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు, సిపి క్రాంతిరాణా టాటా

# మూల నక్షత్రానికి సర్వం సిద్ధం

## స్పష్టం చేసిన కలెక్టర్, సిపి

## సిఎం పర్యటనకు ఏర్పాట్లు కట్టుదిట్టం

## రెండున్నర లక్షల మంది భక్తులు వస్తారనే అంచనా

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 1, ప్రభాతవార్త :** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ మూలా నక్షత్రం రోజున చదువుల తల్లి శ్రీ సరస్వతి మాతగా అనుగ్రహం అందుకోడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశముందని రెండున్నర లక్షల మంది భక్తులు వస్తారనే అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ ఢిల్లీరావు, నగర సిపి క్రాంతిరాణా టాటాలు వెల్లడించారు. శనివారం మీడియా పాయింట్లో వారు మాట్లాడుతూ సిఎం సెక్యూరిటికి కూడా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. మూలా నక్షత్రం సందర్భంగా దుర్గమ్మకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మధ్యాహ్నం 3 గంటలకు రాను న్నారని ఆ మేరకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామన్నారు. ఇక మూలా నక్షత్రం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు వస్తారని భక్తులందరికి ఉచిత దర్శనాలకు ఏర్పాటు చేశామన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేక దర్శనా లుండవన్నారు. టికెట్లు కొనుగోలు చేసిన 700 మంది ఉభయదాతలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామ న్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ అంక్షలుంటా యన్నారు. పోలీస్ కంట్రోల్ రూం నుండి వినాయక టెంపుల్ వరకు, పండిట్‌నెహ్రూ బస్టాండ్ నుండి ప్రకాశం బ్యారేజ్‌వరకు, కుమ్మరిపాలెం నుండి మోడల్ గెస్ట్‌హౌస్ వరకు వాహనాలకు అనుమతి లేదన్నారు. నగరం వెలుపల కూడా ట్రాఫిక్ మళ్లించామని వెల్లడించారు.

# 66 స్కిల్ హబ్‌లు

≫ ముమ్మరంగా సాగాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఈ విద్యాసంవత్సరం నుంచే యువతకు,విద్యార్థులకు ఉపాధి,ఉద్యోగవకాశాలు కల్పించే క్రమంలో భాగంగా నైపుణ్యాభివృద్ధి కళాశాలలను అందుబాటులోకి తీసుకుని రావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఇక జాప్యంలేకుండా స్కిల్‌డెవలప్‌మెంటు కళాశాల నిర్మాణం వేగవంతంగా కార్యచరణ అవసరమన్నారు.స్థలాల సేకరణ పూర్తయిన ప్రతిచోట స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటుకు రూపొందించిన ప్లాన్‌కుఅనుగుణంగా నిర్మాణాలను ప్రారంభించాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేస్తున్నారు. పాఠ్య ప్రణాళిక తయారీలో నాలుగు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం తీసుకున్నామని తెలిపారు.సింగపూర్ పాలిటెక్నిక్,జీఐజెడ్,వాన్ హల్ లారెన్‌స్టెన్ యూనివర్శిటీ ఆఫ్ అప్లైడ్ సెన్సెస్,డిపార్టుమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ భాగస్వామ్యాన్ని తీసుకున్నట్లు వివరించారు.మరో 23 ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యం వారితో ఎంఓయూలకు సంబంధించి పురోగతిపై సమగ్ర సమాచారం అవసరమన్నారు, ఎంఓయూలకు సిద్ధమైన వాటిలో డెల్, హెచ్‌పీ, టీసీఎస్, ఐబీఎం,బియోకాన్,టాటా తదితర కంపెనీలు ఉన్నాయన్నారు.వ్యవసాయంలో ఉపయోగించే యంత్రాల వినియోగం,వాటి మరమ్మత్తులపైన శిక్షణ ఇవ్వాలని సిఎం వైఎస్ జగన్ సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఆర్థికశాఖ అధికారులతో కూర్చుని నిర్మాణానికి ప్రణాళికను సిద్ధం చేసుకుని పనులు సత్వరం జరిపించాలన్నారు.హైఎండ్ స్కిల్స్‌తో పాటు ప్రతి కాలేజీలో కుడా ఏసీలు,ప్లంబింగ్,భవన నిర్మాణం తదితర పనులపైన యువతకు శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వం ప్రత్యేక హోదా కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు.తద్వారా భారీగా ఉద్యోగవకాశాలు వస్తున్నాయన్నారు.ఆ ప్రక్రియను కొనసాగిస్తునే యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలకు స్థానికులకే ఇచ్చేలా అసెంబ్లీ మొదటి సమావేశాల్లో చట్టం తీసుకుని వచ్చామన్నారు. వీటన్నింటి నడుమ డిగ్రీ,ఇంజినీరింగ్ కోర్సుల్లో వాటి నిర్దిష్ట కాలపరిధికి అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కల్పించడంలో భాగంగా అ ప్రెంటీస్ విధానాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.దీని వలన విద్యార్థులకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు.సృజనాత్మకరంగంలో రాష్ట్రీయ,జాతీయ.అంతర్జాతీయ రంగాల్లో రాణించడానికి అవకాశం పెరుగుతుందన్నారు.స్కిల్,కమ్యూనికేషన్ టెక్నిక్స్‌కు సంబంధించి చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చిన ప్రత్యేకంగా శిక్షణతీసుకునే పనిలేకుండా,డిగ్రీలో లక్ష్య పాఠ్యాంశాలకు అనుగుణంగా విద్యార్థి అవసరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి వీలు చిక్కుతుందన్నారు.ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటుందన్నారు.ఇందులో భాగంగానే ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సీ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి నిరుద్యోగ సమస్యను తీర్చడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారిత, గ్రామీణ యువతకు స్థానికంగా ఉద్యోగాలందించే మరింత చొరవ చూపడానికి తగ్గ కార్యాచరణలో ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సీ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి నిరుద్యోగసమస్యను తీర్చడంపై ప్రత్యేకశ్రద్ధ వహిస్తామన్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధితో పాటుగా,విస్తారంగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పారిశ్రామికాభివృద్ధి దృక్పథంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.నూతన పారి శ్రామిక విధానాన్ని ఉపాధి అవకాల కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత,పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించామన్నారు.ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు. మౌలిక సదుపాయాలు,నైపుణాభివృద్ధి రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు,మనకు ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకుందాం,రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో ముందుకు నడిపిద్దామని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.టెక్నికల్‌గా పలు ఇన్నోవేషన్స్ జరగాలన్నారు.ఆ దిశలో విద్యార్థుల ఆలోచనా సరళిలో మార్పుకు కళాశాల విద్యలో పాఠ్యప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు.ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయం ద్వారా అదే ఊరిలోని 10మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన విషయాన్ని ముఖ్యమంత్రి అధికారులతో ప్రస్తావించారు.

# అవార్డుల పంట

≫అందుకున్నారు. తిరుపతి నగరపాలక సంస్థకు సఫాయి మిత్ర ప్రథమ స్థాయి అవార్డు లభించాయి. పులివెందులకు బెస్ట్ ఇన్నోవేషన్, పుంగనూరు బస్ట్ సిటిజన్ ఫీడ్ బ్యాక్,విశాఖకు టాప్ ఇంపాక్ట్ క్రియేటర్‌గా అవార్డు లభించింది.గ్యారేజీ ఫ్రీ సీటీ( చెత్తరహిత నగరం) విజయవాడ,విశాఖ,తిరుపతి నగరాలకు ఫైవ్ స్టార్ అవార్డులు వచ్చాయి. దేశంలోనే ఆల్ ఇండియా టాప్ టెన్' నగరాల్లో విశాఖ,తిరుపతి,విజయవాడ నగరాలకు చోటు లభించింది.

తిరుపతి,కర్నూలు, నెల్లూరు,కడప, రాజమండ్రి, జీవీఎంసీ, ఎంవీఎంసీ ఉన్నాయని రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు.క్లీన్ ఏపీలో భాగంగా గడిచిన మూడేళ్ళలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల ఆధారంగా బెస్ట్ ప్రాక్టిసెస్ కింద కేంద్రం అవార్డు ఇచ్చింది. వాటంటీర్ల వ్యవస్థ ఎంతో ఉపయోగ కరంగా ఉందన్నారు,.పట్టణీకరణ ఒక ప్రాంతానికి పరిమిత చేయకూడదన్నారు,ఏపీలో అర్బన్ అథారటీస్ పెంచామన్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:01/10/22

DAY - SINGAM SERIES Dr No:154
1st Prize Rs.100000/- 845174
2nd Prize Rs.7000/- 28267
3rd Prize Rs.3500/-
01515 05787 13060 31674 32230
34331 48704 58110 86377 93343
4th Prize Rs.200/-
0479 3038 3068 3211 3230 4735 4829
5312 8313 8838
5th Prize Rs.100/-
0092 0116 0774 0964 1846 3953 4624
5121 7493 9829
6th Prize Rs.50/-
0009 0860 2065 3706 4748 6726 9232
0084 1027 2150 3754 4874 6935 9235
0166 1141 2243 3765 5323 7013 9262
0178 1272 2258 3772 5444 7236 9326
0268 1281 2353 3782 5586 7246 9435
0371 1336 2428 3830 5613 7271 9549
0392 1416 2499 3932 5669 7657 9692
0440 1699 2523 4105 5837 7709 9737
0451 1837 2536 4211 6072 7728 9883
0464 1848 2558 4220 6138 7922 9912
0513 1892 2724 4252 6227 8044
0524 1893 2920 4253 6374 8168
0567 1917 3382 4358 6594 8227
0682 1981 3507 4478 6694 8728
0752 2007 3663 4681 6721 8729

DAY - KUIL SERIES Dr No:154
1st Prize Rs.100000/- 957641
2nd Prize Rs.7000/- 41287
3rd Prize Rs.3500/-
04221 11633 13120 26524 63644
65072 65460 68105 84669 99712
4th Prize Rs.200/-
2710 2953 4384 5716 6789 7346 7749
7899 8082 8868
5th Prize Rs.100/-
0648 1000 2091 2643 2837 3359 3666
4181 6479 7000
6th Prize Rs.50/-
0067 1229 2887 5252 6059 8013 9015
0068 1242 2898 5314 6241 8129 9132
0121 1270 2986 5369 6372 8204 9227
0251 1386 3245 5457 6467 8273 9350
0316 1448 3274 5478 6573 8329 9482
0333 1893 3330 5533 6709 8377 9525
0356 2019 3526 5548 6865 8469 9533
0426 2036 3531 5589 6875 8511 9725
0576 2396 3727 5685 6878 8513 9966
0620 2411 3914 5736 7029 8572 9968
0769 2467 4009 5807 7268 8575
0810 2474 4243 5920 7492 8728
1043 2680 4612 5935 7740 8954
1185 2695 4727 5941 7750 8957
1200 2874 5008 5990 8009 8964

**ROSA DEER DIAMOND SATURDAY**
DrawDate on:01/10/22

DAY - ROSA SERIES Dr No:154
1st Prize Rs.100000/- 167485
2nd Prize Rs.7000/- 45898
3rd Prize Rs.3500/-
06460 36820 38962 44209 44469
66492 69589 71624 97532 97907
4th Prize Rs.200/-
0507 0559 2014 2210 2413 2831 4353
7549 9357 9691
5th Prize Rs.100/-
2603 3052 3154 3437 5205 5311 5393
5602 5876 6426
6th Prize Rs.50/-
0096 1143 2926 5208 6611 8101 9425
0175 1266 3084 5402 6691 8377 9573
0247 1421 3249 5437 6710 8462 9612
0432 1516 3378 5478 6813 8535 9617
0466 1518 3465 5558 7364 8744 9698
0499 1576 3789 5685 7383 8823 9715
0563 1593 3877 5719 7553 8832 9733
0576 1606 3938 5922 7557 9057 9857
0595 1926 4197 5995 7623 9101 9860
0651 1957 4276 6013 7627 9137 9956
0668 2064 4608 6155 7677 9146
0771 2398 4976 6192 7760 9288
1053 2554 5102 6197 7917 9323
1080 2563 5125 6400 7961 9411
1133 2844 5160 6414 7974 9423

DAY - DEER SERIES Dr No:154
1st Prize Rs.100000/- 388927
2nd Prize Rs.7000/- 55578
3rd Prize Rs.3500/-
15252 15453 25841 75981 79597
79834 79895 83446 85001 94856
4th Prize Rs.200/-
0574 1149 1298 2799 4161 6329 7140
7891 8598 9599
5th Prize Rs.100/-
0724 0728 1345 1704 2153 3100 4952
6103 6608 8045
6th Prize Rs.50/-
0039 1256 3030 5061 6556 7293 8615
0133 1358 3110 5216 6625 7307 8734
0183 1526 3157 5382 6674 7309 9164
0193 1664 3216 5467 6686 7310 9242
0289 1774 3297 5527 6718 7449 9619
0332 1927 3366 5680 6746 7463 9656
0493 1991 3402 5826 6750 7467 9710
0596 2011 3784 6072 6874 7546 9782
0606 2031 3918 6171 6931 7551 9804
0637 2168 4012 6330 6977 8044 9937
0796 2341 4483 6377 6998 8076
0879 2397 4594 6506 7083 8205
0958 2441 4794 6541 7091 8303
1055 2689 4820 6547 7159 8471
1216 2762 4937 6549 7171 8516

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:01/10/22

DAY - THANGAM SERIES Dr No:154
1st Prize Rs.100000/- 274563
2nd Prize Rs.7000/- 46607
3rd Prize Rs.3500/-
06084 06327 18800 45102 51138
52937 72603 83903 92107 99250
4th Prize Rs.200/-
0745 5820 5873 5990 5994 6562 7640
7762 8502 9668
5th Prize Rs.100/-
0332 0805 3939 4512 5212 5298 7484
7644 8567 9231
6th Prize Rs.50/-
0269 1257 3111 5072 6758 7933 9091
0285 1291 3192 5225 6779 8142 9195
0317 1397 3322 5426 6922 8220 9229
0322 1419 3386 5544 7202 8261 9234
0385 1439 3393 5787 7238 8269 9407
0410 1605 3483 5809 7310 8444 9755
0642 1808 3490 5936 7335 8616 9772
0675 2051 3496 5941 7425 8648 9815
0859 2089 3843 5947 7478 8728 9843
0892 2421 3902 5973 7497 8733 9888
0924 2454 3917 5995 7582 8891
0958 2638 3978 6024 7676 8914
1061 2800 4603 6395 7744 8937
1185 2837 4997 6451 7825 9056
1244 3064 5057 6757 7901 9060

DAY - VAIRAM SERIES Dr No:13
1st Prize Rs.50000/- 685392
2nd Prize Rs.7000/- 72250
3rd Prize Rs.3500/-
00312 10986 41009 50800 54652
63515 64621 65975 66708 99088
4th Prize Rs.200/-
0227 2379 2493 3292 3758 4984 6277
7574 8452 8728
5th Prize Rs.100/-
0087 1037 2477 2695 4220 5551 5636
6070 8494 8793
6th Prize Rs.50/-
0239 2295 2948 4346 6045 7042 8867
0406 2321 3323 4382 6054 7109 8913
0451 2453 3379 4455 6067 7268 9150
0481 2506 3462 4459 6098 7297 9170
0534 2559 3607 4528 6107 7318 9213
0717 2579 3646 4794 6342 7494 9589
0720 2600 3812 4859 6351 7593 9591
0755 2639 3830 4873 6355 7806 9680
1305 2670 3836 4901 6458 7866 9694
1353 2701 3918 5042 6646 7907 9749
1396 2721 3940 5083 6840 8047
1439 2834 3985 5111 6896 8166
1746 2859 4003 5313 6899 8218
1759 2872 4173 5680 6972 8270
2252 2915 4231 5947 7029 8384

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:01/10/22

DAY - NALLANERAM SERIES Dr No:154
1st Prize Rs.50000/- 533844
2nd Prize Rs.7000/- 80610
3rd Prize Rs.3500/-
08377 15393 20348 27698 45609
57550 59173 76340 79578 93406
4th Prize Rs.200/-
0486 1371 1589 2191 2209 4737 6117
7363 8358 8465
5th Prize Rs.100/-
0268 1537 3302 4564 5020 5066 6062
7062 7499 8403
6th Prize Rs.50/-
0119 1290 2533 3618 5496 7207 8516
0295 1365 2614 3719 5610 7211 8571
0417 1449 2751 3884 5648 7267 8911
0471 1455 2752 3905 5671 7379 9297
0577 1514 2818 4092 5693 7473 9347
0606 1581 2878 4382 5715 7595 9570
0675 1604 2908 4626 5854 7657 9783
0743 1638 3003 4639 5886 7738 9807
0745 1722 3033 4681 6160 7897 9854
0841 1788 3072 4710 6346 7913 9957
0938 1945 3077 4921 6413 7941
0986 1946 3111 5007 6424 8262
1086 1997 3194 5368 6443 8382
1090 2059 3198 5432 6891 8425
1246 2319 3391 5465 6958 8488

DAY - MANI SERIES Dr No:13
1st Prize Rs.50000/- 884523
2nd Prize Rs.7000/- 99968
3rd Prize Rs.3500/-
28090 30366 35027 35889 45748
46967 51107 52249 52471 91028
4th Prize Rs.200/-
0064 0784 1700 2388 4264 4816 6933
7288 7575 7977
5th Prize Rs.100/-
2278 4136 4352 4950 4990 5466 5837
7387 8621 9489
6th Prize Rs.50/-
0049 1552 2720 4202 5193 7228 9299
0103 1828 2772 4203 5364 7688 9339
0208 1885 2849 4246 5476 7696 9366
0280 2016 2881 4319 5538 7752 9410
0330 2077 3000 4356 5591 7817 9467
0392 2163 3095 4367 5644 7876 9546
0430 2227 3254 4474 5679 8012 9582
0461 2281 3274 4484 6067 8077 9642
0862 2336 3473 4498 6228 8206 9701
1202 2382 3491 4700 6340 8266 9785
1217 2511 3669 4808 6358 8366
1334 2515 3731 4914 6462 8741
1521 2623 3820 5009 6693 8897
1533 2676 4019 5031 6854 9022
1534 2696 4119 5181 7067 9127

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:01/10/22

DAY - KUMARAN SERIES Dr No:154
1st Prize Rs.50000/- 723440
2nd Prize Rs.7000/- 37248
3rd Prize Rs.3500/-
25254 33298 39629 51814 53238
61507 70177 74590 86789 94860
4th Prize Rs.200/-
2151 3251 3651 3790 5223 6999 8893
9065 9587 9972
5th Prize Rs.100/-
1730 1922 2009 2560 2709 3419 5674
7003 7277 8180
6th Prize Rs.50/-
0003 1116 2372 3915 5325 6644 8335
0004 1148 2440 4124 5342 6681 8340
0032 1350 2564 4141 5504 6703 8400
0058 1353 2737 4213 5521 6965 8416
0196 1419 2915 4320 5570 7186 8620
0240 1523 2984 4350 5587 7261 8641
0259 1599 3098 4695 5641 7387 8672
0276 1829 3134 4817 5757 7397 8789
0353 1885 3210 5058 5831 7408 9742
0508 2003 3211 5087 5995 7435 9775
0569 2130 3252 5110 6061 7495
0693 2228 3381 5180 6109 7520
0725 2231 3527 5202 6141 7637
0986 2291 3737 5277 6194 7822
1014 2368 3909 5304 6595 7829

DAY - VISHNU SERIES Dr No:154
1st Prize Rs.50000/- 237635
2nd Prize Rs.7000/- 76294
3rd Prize Rs.3500/-
03101 14862 22823 58890 63427
76172 88469 89619 91915 95758
4th Prize Rs.200/-
0666 1138 2145 2187 3489 6051 6829
7099 7387 8800
5th Prize Rs.100/-
1490 2767 2950 3308 3504 4658 7740
8156 8589 9992
6th Prize Rs.50/-
0173 1927 2696 3781 5418 7217 8909
0370 1930 2850 3798 5455 7329 8941
0386 1941 2903 3851 5481 7368 9064
0618 2063 2931 4156 5666 7454 9252
0770 2087 2989 4193 5778 7599 9340
1053 2210 3047 4320 5786 7806 9384
1072 2294 3132 4648 5848 7939 9427
1121 2330 3151 4681 6010 7963 9588
1335 2406 3179 4768 6039 7991 9930
1371 2431 3256 4812 6147 8069 9948
1518 2449 3269 4931 6229 8224
1612 2507 3459 4978 6354 8253
1766 2532 3466 5179 6438 8308
1834 2652 3590 5354 6783 8402
1908 2663 3713 5395 6985 8685

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:01/10/22

SWARNALAXMI SERIES Dr No:154
1st Prize Rs.50000/- 449615
2nd Prize Rs.7000/- 51647
3rd Prize Rs.3500/-
16787 27274 27843 38930 49119
51301 62729 73327 84548 95396
4th Prize Rs.200/-
0052 1924 2146 2184 3526 6759 7011
7074 7646 9671
5th Prize Rs.100/-
2631 2808 3524 3728 4903 5407 5754
7586 8941 9292
6th Prize Rs.50/-
0025 1359 2603 4149 5465 7092 9182
0055 1446 2755 4277 5778 7143 9255
0210 1510 2768 4380 5854 7618 9273
0236 1557 2994 4414 5874 7723 9361
0325 1578 3160 4503 5961 7763 9500
0362 1594 3308 4581 6075 8286 9511
0456 1633 3446 4694 6248 8341 9518
0501 1839 3483 4771 6540 8495 9722
0520 1995 3629 4820 6601 8526 9734
0526 2199 3772 4934 6727 8530 9959
0582 2291 3793 5115 6743 8536
0594 2365 3859 5265 6917 8734
0780 2512 3993 5326 7006 8782
0903 2536 4044 5430 7066 9029
1281 2582 4104 5464 7078 9071

DAY - LION SERIES Dr No:13
1st Prize Rs.50000/- 315958
2nd Prize Rs.7000/- 26838
3rd Prize Rs.3500/-
15152 26338 37685 48505 59908
61406 72434 83409 83968 94561
4th Prize Rs.200/-
0063 0264 1808 6505 6890 7019 8221
8367 9379 9795
5th Prize Rs.100/-
2031 2507 4754 5804 6358 7134 7382
8940 9075 9959
6th Prize Rs.50/-
0050 1310 3465 4962 6824 7966 9440
0051 1379 3551 5066 6909 7967 9472
0130 1785 3626 5309 6939 8206 9590
0318 1799 3829 5402 6953 8494 9660
0459 1800 3930 5655 7103 8618 9729
0565 1836 3978 5778 7161 8757 9751
0618 2024 4061 6010 7290 8777 9800
0693 2467 4063 6346 7309 8882 9826
0699 2634 4289 6397 7335 8906 9935
0810 2838 4355 6414 7514 9007 9954
0848 2845 4392 6455 7592 9119
0921 2953 4521 6563 7644 9147
1094 3276 4538 6665 7694 9185
1231 3339 4576 6780 7843 9199
1294 3378 4644 6809 7869 9235



శనివారం విజయవాడ కనకదుర్గమమ ఆలయ ఇఒకు ప్రసాదం అందజేస్తున్న చినజీయర్ స్వామి

# సిఎం పట్టు వస్త్రాలు

≫ కృతకృత్యులయ్యారు.

**నేడు సిఎం పట్టువస్త్రాలు:**

మూలా నక్షత్రం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దుర్గమ్మకు ఆదివారం పట్టువస్త్రాలను సమర్పిస్తారు. ఈ మేరకు అధికారులు భద్రతా చర్యలను కట్టు దిట్టం చేశారు. మూలా నక్షత్రం రోజున సిఎం మధ్యాహ్నం 3 గంటలకు రానున్నారు. ఆ మేరకు ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు. సిఎం పర్సనల్ సెక్యూరిటీ సిబ్బంది ట్రయల్ రన్‌ను శనివారం నిర్వహించారు. ఏర్పాట్లపై పలు సూచనలను అధికారులకు జారీ చేశారు. ఆమేరకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

**కనకమహాలక్ష్మి దేవి, చినజీయర్ స్వామి సారె సమర్పణ:**

శనివారం శ్రీ మహాలక్ష్మి దేవిగా కొలువైన బెజవాడ దుర్గమ్మకు విశాఖపట్న వాసుల ఇలవేలుపు కనక మహాలక్ష్మి అమ్మవారు పట్టుసారెను సమర్పించారు. అలాగే చినజీయర్ స్వామివారు కూడా దుర్గమ్మకు శనివారం పట్టువస్త్రాలనుసమర్పించారు. పట్టువస్త్రా లను తీసుకువచ్చిన విశాఖ కనకమహాలక్ష్మి దేవా లయ ఛైర్మన్, ఇఒలకు దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ డి భ్రమరాంబ స్వాగతం పలికి సారెను స్వీకరించి దుర్గమ్మకు సమర్పించారు. వాటిని వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కనకమహాలక్ష్మి దేవ స్థానం ఇఒ శిరీష, ఛైర్మన్ సింహాచలంలకు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రాలతో పాటు వేదాశీర్వచనాలు అందజేశారు. అలాగే తాడేపల్లిలోని విజయకీలాద్రి తరపున దుర్గమ్మకు సారె సమర్పించిన చినజీయర్ స్వామివారికి వేదపండితులతో కలిసి ఇఒ స్వాగ తించారు. అనంతరం స్వామివారికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాటుచేశారు. దర్శనానంతరం చిన్న జీయర్ స్వామివారు మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామివారికి తోబుట్టువైన దుర్గమ్మకు సారె సమ ర్పించడం విజయకీలాద్రి ఆచారంగా వస్తోంద న్నారు. దుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

**దుర్గమ్మ సేవలో విఐపిలు:**

దుర్గమ్మను రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి రాంబాబు, గృహనిర్మాణమంత్రి జోగి రమేష్, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సమీర్ శర్మలు శనివారం దర్శించుకున్నారు.

**భక్తులకు నిరంతర సేవలందిస్తున్న సేవకులు :**

దుర్గమ్మ దర్శనానికి వచ్చే దివ్యాంగులకు, వృద్ధు లకు బస్సు దిగిన ప్రదేశము నుండి వీల్‌ఛైర్‌లో ఎక్కించుకొని దర్శనము చేయించి, తిరిగి బస్సు ఎక్కిస్తున్న వాలంటీర్ల సేవలో పలు విభాగాలు సేవ లందిస్తున్నాయి. ఆలయ అధికారులు పలు శాఖ లను సమన్వయం చేసుకుంటూ నిర్విరామంగా భక్తులకు సేవలందిస్తున్నారు. భక్తులకు వాహన సౌకర్యం, కుంకుమ, పూలు, అలంకరణ వగైరా సేవలలో గుర్తింపు గురించి ఆలోచించకుండా దాతలు అధిక సంఖ్యలో పాలుపంచుకుంటున్నారు.

**5వరోజు ఆలయ ఆదాయం:**

దసరా నవరాత్రుల్లో అయిదవ రోజు శుక్రవారం అమ్మవారు లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారం రోజు వివిధ సేవల టికెట్‌లు కొనుగోలు, ప్రసాదాలు అమ్మకాల ద్వారారూ.43,86,090/-లు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇఒ దర్భముళ్ల భ్రమరాంబ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

**దుర్గమ్మ ఆలయానికి తాత్కాలికంగా ఇరిగేషన్ స్థలం:**

బెజవాడ దుర్గమ్మ ఆలయానికి తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం జలవనరుల శాఖకు చెందిన నాలుగున్న రెకరాల స్థలాన్ని తాత్కాలికంగా వినియోగించుకో డానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఇరిగేషన్ మంత్రి అంబటి రాంబాబు వీటికి అనుమతించడం ముదావహమన్నారు. ఈ స్థలంలో కేశఖండనశాల, తాత్కాలిక క్లోక్‌రూం,తదితర సౌకర్యాలకోసం వినియోగిస్తామన్నారు. భక్తులకు 45 నిముషాల్లోనే దుర్గమ్మ దర్శనం అవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారన్నారు.

## వారం - వర్జ్యం

**2-10-2022 ఆదివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం, కార్తి హస్త
సప్తమి సా.05-59; మూల రా.2-05
వర్జ్యం రా.12-35 ల 02-05
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** సంతానాభివృద్ధి సంతృప్తిని స్తుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. నూతన వాహన యోగం.

**మిథునం:** కుటుంబంలో మనస్పర్థలు. తాహతుకు మించిన రుణాలు చేస్తారు.

**కర్కాటకం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి.

**సింహం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు.ముఖ్యమైన పనులు వాయిదా.

**కన్య:** ఉత్సాహంగా గడుస్తుంది. చిరు వ్యాపా రులకు లాభదాయకం. ధన లాభం.

**తుల:** సాహిత్య సభలు, సమావేశాలకు హాజరవుతారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృశ్చికం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేర తారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది. ధన లాభం.

**మకరం:**శ్రమకు తగిన ప్రతిఫలం పొందు తారు. విద్యార్థులకు శుభ యోగం.

**కుంభం:** వివాదాలకు దూరంగా వుండండి. రుణాలు తీర్చడంలో ఇబ్బందులు.

**మీనం:** నూతన వాహనం కొనుగోలు. ఉద్యోగులకు పనివత్తిడి అధికమవుతుంది.

- **పాలకుర్తి సంతోష్ శర్మ**, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ‘గరుడ’సేవకు అసాధారణ రద్దీ!



గరుడసేవకు కొన్నిగంటల ముందే నిండిన మాఢవీధులు

## ఉదయం 11గంటలకే నిండిన గ్యాలరీలు

## సౌకర్యాలు సంతృప్తికరం అయినా తప్పని తిప్పలు

**తిరుమల, అక్టోబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** దసరా సెలవులు...ఆపై పెరటాసి మాసం శనివారం కావడంతోబాటు గోవిందుని సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు రాత్రి గరుడసేవ జరగడంతో ఉదయం 11గంటలకే తిరుమల మాఢవీధులు భక్తులతో నిండిపోయాయి. గరుడ సేవ రద్దీ ముందుగానే ఊహించిన టిటిడి అధికారులు ఆ దిశగా అన్ని చర్యలు, ఏర్పాట్లు చేపట్టారు. మాఢవీధుల్లోకి భక్తులు చేరుకునేలా ప్రవేశ మార్గాలగేట్లను సూచిస్తూ బోర్డులు ఏర్పాటుచేయడం, ప్రసారసాధనాల ద్వారా ప్రకటించడంజరిగినా అనూహ్యంగావచ్చిన భక్తుల సంఖ్యతో మాఢవీధులు పూర్తిగా నిండిపోయాయి. బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన గరుడవాహనసేవ వీక్షణకు ఆంధ్రప్రదేశ్ నుంచే గాక తెలంగాణా, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్రల నుంచి భారీగా భక్తులు రావడంతో తిరుమలకొండలు భక్తజనసందోహంగా మారింది. శనివారం మధ్యాహ్నం 12గంటలకు మాఢ వీధుల్లోని గ్యాలరీల్లో 2లక్షల మంది భక్తులు నిండిపోయారు. వెలుపల ఉన్న భక్తులు గ్యాలరీల్లోకి చేరుకోవడానికి పోలీసులతో రాంభగీచా విశ్రాంతి గృహాలు, లేపాక్షి కూడలి, వరాహ స్వామి గేట్, పడమరమాఢవీధి గేట్‌ల వద్ద వాగ్వాదానికి దిగారు. గ్యాలరీలు నిండిపోవడంతో ఎక్కడ భక్తులను అక్కడే నిలువరించారు. దాదాపు 70వేలమందివరకు భక్తులు తిరుమలలోనే పలు చోట్ల వెలుపల వేచివున్నారు. శనివారం మధ్యాహ్నం 3గంటల సమయంలో ఏకంగా గ్యాలరీలను టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి మాఢవీధుల్లో వేచివున్న భక్తులను పలకరించి సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. ఆనవాయితీ ప్రకారం శనివారం ఉదయమే గరుడసేవకు ముందు వరుణుడు పలకరించాడు. చిరుజల్లులు కురిసినా భక్తులు గ్యాలరీలను వీడలేదు.

గరుడసేవరోజు తిరుమలకు పూర్తిగా ద్విచక్రవాహనాలను నిషేధించిన టిటిడి ,పోలీసు అధికారులు మధ్యాహ్నం 1గంటకే నాలుగుచక్రాల వాహనాలను కూడా అలిపిరి వద్ద ఆపివేశారు. తిరుమలలో 38ప్రాంతాల్లో పార్కింగ్ సదుపాయం 12వేల వాహనాలకు మాత్రమే సరిపోయింది. ఆ తరువాతవచ్చే వాహనాలకు తిరుపతి జిల్లా పోలీసులు వాహనాల పార్కింగ్ పాసులు జారీచేసినా తిరుమలకు అనుమతించలేదు. దీంతో సుదూర ప్రాంతాల నుంచేగాక తిరుపతి పరిసరాల్లోని భక్తులుకూడా తమతమ వాహనాలను అలిపిరిలోనే ఆపివేసి ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించి తిరుమలకు చేరుకోవాల్సి వచ్చింది. కాగా శనివారం మధ్యాహ్నం 1గంటతరువాత భక్తులను మాఢవీధుల్లోని గ్యాలరీల్లోకి అనుమతించలేదు. గేట్లు మూసేయడంతో భక్తులు అసహనం, నిరసన తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటలవరకు తిరుమలలో ఆలయ తూర్పుమాఢవీధి, దక్షిణ మాఢ, ఉత్తరపడమర వీధుల్లో గ్యాలరీలు పూర్తిగా నిండిపోయాయి. గ్యాలరీల్లోని భక్తులకు 1600మంది శ్రీవారి సేవకులు అన్నప్రసాదాలు, తాగునీరు, టీ, మజ్జిగ పంపిణీచేశారు. తిరుమలలో పలుప్రాంతాల్లో భక్తులకు వీలుగా జర్మన్ షెడ్లు ఏర్పాటుచేసి ఎల్ఇడి స్క్రీన్ల ద్వారా గరుడసేవ వీక్షించేలా వసతులు కల్పించారు. ఈ ఏడాది అదనంగా మరో 50వేలమంది భక్తులకు ఆలయం ఎదురుగా వున్న గ్యాలరీల్లో, తూర్పు మాఢవీధి గ్యాలరీల్లోనికి భక్తులను రాత్రి 9గంటల తరువాత అనుమతించి వాహనసేవ వీక్షించేలా పోలీసులు చక్కగా సేవలందించారు.



## స్కందమాత అలంకారంలో జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు

**శ్రీకాళహస్తి,అక్టోబరు 1, ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండగలు సంబరాల్ని నింపుతున్నాయి. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో అమ్మవారు జ్ఞాన ప్రసూనాంబ దేవిగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. శనివారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో వెలసిన అమ్మవారికి జ్ఞాన ప్రసూనాంబ దేవిని స్కంధమాత అలంకారం నిర్వహించారు. ఈ అలంకారం భక్తుల్ని ఇట్టే ఆకట్టుకునేటట్లు తీర్చి దిద్దారు. ఇక్కడ వెలసిన దేవేరి శివయ్యకోసం తపస్సు చేసి జ్ఞానాన్ని పొందిందికాబట్టి జ్ఞాన ప్రసూనాంబగా వెలసి భక్తుల మనోరధాన్ని తీర్చుతున్నారు. ఆలయంలోనే కాకుండా అనుబంధంగా కూడా పలు ఆలయాలు వెలసి ఉన్నాయి. ఇక్కడ దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విశేష అలంకారాలు నిర్వహిస్తున్నారు.

పోటీలు పడి అలం కారాలు జరుపుతున్నారు. ఆలలయానికి అను బంధంగా ముత్యాలమ్మ ఆలయం ఏడు గంగమ్మల ఆలయం అలాగే కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయాలు ఉన్నాయి. పూర్వ కాలంనుంచి దసరా ఉత్సవాలంటే కనకాచలంపై వెలసి దుర్గమ్మ ఆలయమే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు గుర్తింపు. ఇక్కడ 9రోజులపాటు ఉత్సవాలను నిర్వహిం చటం ఆనవాయితి. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో నియమించిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి అనుబంధంగా ఉన్న ఆలయా లకు మహాకుంభాభిషేకం నిర్వహిస్తున్నారు. సాధారణంగా 12 సంవత్సరాలకొక మారు నిర్వహించాల్సిన మహాకుంభాభిషేకాలు శాస్త్ర ప్రకారం నిర్వహించటం లేదు. ఈ దుస్థితిని గుర్తించిన ప్రస్తుత శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రతి ఆలయానికి మహాకుంభాభిషేకం నిర్వహించాలని నిర్ణయించి కనకాచలంపై వెలసిన ఆలయానికి కుంబాభిషేకం నిర్వహించారు. ఇక్కడ నవరాత్రి ఉత్సవాలసందర్భంగా మహిళల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేసారు. ఉత్సవాలకు భారీ ఎత్తున మహిళలు హాజరై మొక్కులు తీర్చుకుంటున్నారు.

ఇక ముత్యాలమ్మగుడి వీధిలని ముత్యాలమ్మ ఆలయంలోనూ, ఏడుగంగమ్మలు వెలసిన ఆలయాల్లో విశేష పూజలు నిర్వహిస్తు న్నారు. కాగా దక్షిణ కాళిమాత ఆలయం, పానగల్ లోని పొన్నాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహా లకు విశేష అలంకారాలు నిర్వహిస్తున్నారు. శని వారం జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, ముత్యా లమ్మ ఆలయం, ఏడుగంగమ్మల ఆలయం అమ్మవారి విగ్రహాలకు కాత్యాయిని అలంకారం నిర్వహించారు.



## గోవిందుని సేవలో తమిళనాడు సిజె జస్టిస్ రాజు

**తిరుమల, అక్టోబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం తమిళనాడు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టి.రాజ దంపతులు దర్శించుకున్నారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభం మొక్కారు. శ్రీనివాసుడిని దర్శించుకుని, ఆశీస్సులందుకున్నారు. టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఓ ధర్మారెడ్డి శ్రీవారి ప్రసాదాలను, చిత్ర పటాన్ని అందించారు.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.10లక్షలు విరాళం




**తిరుమల,అక్టోబరు 1, ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమలకు చేరుకున్న భక్తులకు లేదనకుండా అక్షయపాత్రలా అన్నప్రసాదాలు అందిస్తున్న ట్రస్ట్‌కు దాతలు భారీగా విరాళాలందిస్తున్నారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం విజయవాడకు చెందిన నందినిఫార్మా అధినేత జక్కా సీతారామాంజనేయులు 10లక్షల రూపాయలు చెక్కును శనివారం ఉదయం ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో వైవి సుబ్బారెడ్డికి దాత అందజేశారు. దాత కుటుంబసభ్యులను ఛైర్మన్ సుబ్బారెడ్డి అభినందించారు.

## రాష్ట్రంలో పలువురు ఐఎఎస్‌లు బదలీ

**విజయవాడ,అక్టోబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలువురు ఐపిఎస్‌లను ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యత రీత్యా బదిలీ చేసింది.ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ ఉత్తర్వులు జారీ చేసారు.సెర్ప్ సీఈవోగా ఉన్న ఇంతియాజ్‌ను బదిలీ చేసింది.ఆయనను మరో కీలకమైన బాధ్యతను అప్పగించింది, రాష్ట్ర అదనపు సీసీఎల్‌ఏ కం సెక్రటరీగా నియమించింది. సెర్ప్ సీఈవోగా ఎం.గౌతమిని నియమించింది. ఈ రంగంలో కొన్ని సంస్కరణలను తీసుకుని వస్తున్న క్రమంలో గౌతమికి ప్రభుత్వం ఈ బాధ్యతను అప్పగించిందంటున్నారు.ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ ఎండీగా ఎ.బాబు బదిలీ అయ్యారు.

## ఐదేళ్ల పసిపిల్లను పోలీసులు బెదరిస్తారా?

### చింతకాయల విజయ్ ఇంట్లో పోలీసుల తీరుపై చంద్రబాబు మండిపాటు



**మంగళగిరి, అక్టోబరు 1, ప్రభాతవార్త :** మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడి తనయుడు,టిడిపి యువనేత చింతకాయల విజయ్ ఇంట్లోకి దోపిడీ దొంగల్లా పోలీసులు చొరబడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్న అని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయ్ ఇంట్లో చిన్నపిల్లలను,పనివాళ్లను భయభ్రాంతులను చేసేలా సిఐడి పోలీసులు వ్యవహరించిన తీరు దారణం అన్నారు. ఐదేళ్ల వయస్సున్న పసిపిల్లను పోలీసులతో భయపెట్టే నీచమైన స్థితికి జగన్ రెడ్డి దిగజారాడని విమర్శించారు.సిఐడి పోలీసులు నోటీసులు ఇచ్చేందుకువస్తే,డ్రైవర్‌పై దాడి చేయడం ఎందుకు అని ప్రశ్నించారు. కేసులు, విచారణల పేరుతో పోలీసులను రౌడీల్లా ప్రతిపక్ష నేతలపైకి జగన్‌రెడ్డి ఉసిగొల్పుతున్నాడని మండి పడ్డారు.బీసీ నేత అయ్యన్నపాత్రుడు కుటుంబంపై మొదటి నుంచీ కక్షపూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం గతంలో నర్సీపట్నంలో అయ్యన్న ఇంటిపై ఇలాగే దాడి చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో రోజుకో సిఐడి కేసు,వారానికో అరెస్టు తప్ప ఈ ప్రభుత్వం ప్రజలకు మరేమీ చేయడంలేదని ఎద్దేవ చేశారు.ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే ప్రతిపక్షానికి ప్రజాస్వామ్య పద్దతిలో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.సిఐడి లాంటి విభాగాన్ని అడ్డుపెట్టుకొని వేధింపులతో పాలన సాగించడం వైసీపీ ప్రభుత్వానికి సిగ్గుచేటు అని విమర్శించారు.

## ఎపికి 5జి సేవలు విస్తరింపచేయాలి

### ఐటీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

**విశాఖపట్నం, అక్టోబరు1 , ప్రభాతవార్త:** ఐటీ, ఎల క్ట్రానిక్ రంగంలో దినదినాభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌కు 5జి సేవలు విస్తరింపచేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, కేంద్ర ఐటీ శాఖ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌కోరారు. దేశంలో తొలిసారిగా 5జి సేవలను భారత ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన డిజిటల్ ఇండియా కాన్ఫరెన్స్‌కు ఆంధ్రప్రదేశ్ నుంచి మంత్రి అమర్‌నాథ్‌తో పాటు దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన ఐటీ శాఖ మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ ఐటి, ఎలక్ట్రానిక్ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్ర ప్రదేశ్‌కు 5జిసేవలు అందుబాటులోకివస్తే, ఈ రంగంలో మరింత బలోపేతం అవుతుందని కేంద్రమంత్రికి వివరించారు. దీనిపై కేంద్రమంత్రి సుముఖత వ్యక్తం చేశారని మంత్రి అమర్‌నాథ్ తెలియజేశారు.

## 43 పోలింగ్ కేంద్రాలను సందర్శించిన తహశీల్దార్ చాట్ల

**ఎ కొండూరు, అక్టోబరు 1, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు ఆదేశాల మేరకు తిరువూరు నియోజకవర్గం లోని ఎ కొండూరు మండలం ఉన్న 43 ఎన్నికల పోలింగ్ కేంద్రాలను మండల తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు శనివారం సందర్శించారు. 243 పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను ఇంకా ఇతర సదుపాయాలను తహశీల్దార్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. అసెంబ్లీకి ముందస్తు ఎన్నికల ఊహాగానాలమేరకు రెవిన్యూ అధికారులు పోలింగ్ సందర్శన, సదుపాయాల కల్పనకు కసరత్తు చేస్తున్నట్లు ఆయా పార్టీల నాయకులు భావిస్తున్నారు. తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు వెంట మాధవరం విఆర్వో గవ్వలపల్లి రవికుమారి పాల్గొన్నారు.

## మరో ఏడాది పాటు రాష్ట్రంలో మద్యం పాలసీ కొనసాగింపు

**విజయవాడ, అక్టోబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ప్రస్తుతం అమలులో ఉన్న మద్యం పాలసీని యథాతథంగా మరో ఏడాది పాటు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.వాస్తవానికి సెప్టెంబరు 30తో అమలులో ఉన్న మద్యం పాలసీ ముగిసిపోయింది.శనివారం నుంచి ఈ పాలసీ కొనసాగింపు చేస్తూ రాష్ట్ర అబ్కారీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ ఉత్తర్వులు జారీ చేసారు,2023 సెప్టెంబరు30 వరకు ఈ పాలసీ కొనసాగుతుంది.రాష్ట్రంలో మూడేళ్ల కితమే ప్రభుత్వం దశలవారి మద్యనిషేద కార్యక్రమంలో భాగంగా బెల్టు షాపులను తొలిగించింది.వీటిని తిరిగి తెరవకుండా అణచివేసింది.మద్యం దుకాణాలను ప్రైవేటు వ్యాపారులు నిర్వహించకుండా చర్యలు తీసుకుంది.

ప్రభుత్వమే స్వయంగా 2,934 మద్యం దుకాణాలను ప్రభుత్వమే నూతన మద్యం పాలసీని అనుసరించి నిర్వహిస్తోంది.మద్యం ధరలను పెంచి విక్రయిస్తోంది.దీని వలన మద్యం అమ్మకాలు గణనీయంగా తగ్గినట్లు ప్రభుత్వం ప్రకటించింది.ఈ ఏడాది కుడా గత ఏడాది మాదిరిగానే మద్యం పాలసీని కొనసాగిస్తోంది. ప్రభుత్వం మద్యం దుకాణాల సంఖ్యను తగ్గిస్తోందని కొందరు భావించినప్పటికిని అది జరుగలేదు.

## మూల నక్షత్రం సందర్భంగా బెజవాడలో ట్రాఫిక్ మళ్లింపులు

**విజయవాడ క్రైం,అక్టోబరు 1,ప్రభాతవార్త:** మూల నక్షత్రం సందర్భంగా 1వ తేదీ రాత్రి 11 గంటల నుండి ఆదివారం రాత్రి 11 గంటల వరకు ట్రాఫిక్‌ను మళ్లించనున్నట్లు విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు.

**ఇరువైపుల ట్రాఫిక్ మళ్ళింపులు:**

1. గద్దబొమ్మ,కెఆర్ మార్కెట్,కనకదుర్గా ఫ్లై ఓవర్ మీదుగా హైదరాబాద్ వైపువెళ్లే సిటీ, ఆర్టీసి బస్సులను పండిట్ నెహ్రూ బస్టాండు నుండి-పిసిఆర్- చల్లపల్లి బంగ్లా-ఏలూరు లాకులు-బిఆర్టీఎస్ రోడ్-బుడమేరు వంతెన- పైపుల రోడ్-వైవిరావు ఎస్టేట్-సివిఆర్ ఫ్లై ఓవర్-సితార-గొల్లపూడి వై జంక్షన్ మీదుగా ఇబ్రహీంపట్నం వైపుకు మళ్ళిసా_ మని పేర్కొన్నారు.పియన్‌బియస్ సిటీ బస్టాండు నుండి లోబ్రిడ్జి వైపుకు ఆర్టీసి బస్సులు అనుమ తించబడవని ఆయన స్పష్టం చేశారు.
2. ప్రకాశం బ్యారేజి మీదుగటా తాడేపల్లి, మంగళగిరి వైపు వెళ్లేవాహనాలు కనక దుర్గమ్మ వారధి వైపుగా వెళ్లాలని తెలిపారు.
3. భవానీపురం వైపు నుండి నగరంలోకి వచ్చే కార్లు,ఆటోలు,ద్విచక్ర వాహనాలు కుమ్మరి పాలెం- సితార-కబేళా-సివిఆర్ ఫ్లై ఓవర్-మిల్క్ ప్రాజెక్ట్‌త-చిట్టినగర్-విజిచౌక్-పంజా సెంటర్- పండిట్ నెహ్రూ రోడ్- లోబ్రిడ్జి ద్వారా నగరంలోకి అనుమతిస్తామని పేర్కొన్నారు.
4. పిసిఆర్ వైపు నుండి భవానీపురం వైపు వెళ్ళే కార్లు,ద్విచక్ర వాహనాలులోబ్రిడ్జి-కెఆర్ మార్కెట్- బిఆర్‌పి రోడ్-పంజా సెంటర్-విజి చౌక్ చిట్టినగర్- సొరంగం- సితార-గొల్లపూడి బైపాస్ మీదుగా వెళ్లాలని తెలిపారు.

1.10.2022 రాత్రి 11 గంటల నుండి 2.10.22 రాత్రి 11 గంటల వరకు తాడేపల్లి వైపు నుండి ప్రకాశం బ్యారేజి మీదకు,సీతమ్మ వారి పాదాల వైపు నుండి ప్రకాశం బ్యారేజి-పిఎస్‌ఆర్ విగ్రహం-ఘాట్ రోడ్-కుమ్మరిపాలెం వరకు,కనకదుర్గా ఫ్లై ఓవర్ మీదుగా ఎటువంటి వాహానాలను అనుమతించమని పేర్కొన్నారు.

హైదరాబాద్ నుండి విశాఖపట్నం,విశాఖ నుండి హైదరాబాద్ వైపుకు భారీ,మధ్యతరహా రవాణా వాహనాల రాకపోకల మళ్లింపులు:

- ఇబ్రహీంపట్నం వద్ద నుండి జి.కొండూరు-మైలవరం-నూజివీడు-హనుమాన్‌జంక్షన్ వైపుకు ఇరువైపులా మళ్ళించబడతాయి.

విశాఖపట్నం నుండి చెన్నై,చెన్నై నుండి విశాఖపట్నం వైపుకు భారీ,మధ్యతరహా రవాణా వాహనాల రాకపోకల మళ్ళింపులు:

- హనుమాన్‌జంక్షన్ బైపాస్ మీదుగా గుడివాడ-పామర్రు-అవనిగడ్డ-రేపల్లె-బాపట్ల-చీరాల-త్రోవగుంట-ఒంగోలు జిల్లా మీదుగా ఇరువైపులా మళ్ళించబడతాయి.

గుంటూరు నుండి విశాఖపట్నం,విశాఖపట్నం నుండి గుంటూరు వైపుకు భారీ,మధ్య తరహా రవాణా వాహనాల రాకపోకల మళ్ళింపులు:

- గుంటూరు నుండి విశాఖపట్నం వెళ్లే వాహనాలను బుడంపాడువద్ద తెనాలి, వేమూరు, కొల్లూరు,వెల్లటూరు జంక్షన్,పెనుమూడి బ్రిడ్జి మీదుగా అవనిగడ్డ, పామర్రు-గుడివాడ- హనుమాన్‌జంక్షన్ మీదుగా విశాఖపట్నం వైపుకు ఇరువైపులా మళ్ళించబడతాయని స్పష్టం చేశారు.
- చెన్నై నుండి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు మేదరమెట్ల, అద్దంకి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ, నార్కెట్ పల్లి మీదుగా ఇరువైపులా హైదరాబాద్ మళ్ళించ బడతాయన్నారు.

దర్శనానికి వచ్చే భక్తులు తమ వాహనాలను నిర్ధేశించబడిన పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే పార్క్ చేయాలని, వారి వాహనాలను ఇతర ప్రాంతాలలో పార్క్‌చేసి భక్తుల రాకపోకలకు అంతరాయం కల్గించవద్దని విజ్ఞప్తి చేశారు.

## ‘ప్రతి ఒక్కరిలో క్రీడా స్ఫూర్తి ఉండాలి’



క్రీడాకారులతో పరిచయం చేసుకుంటున్న ఎస్‌సివి నాయుడు

**శ్రీకాళహస్తి,అక్టోబరు 1 ప్రభాతవార్త:** గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క క్రీడాకారునిలో ‘క్రీడాస్ఫూర్తి’ ఉండాలని మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు అన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జరుగుతున్న ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీల నిర్వహణలో శనివారం పోటీలు ప్రారంభానికి ఆయన ముఖ్యఅతిదిగా విచ్చేసారు.ఈ సందర్భంగా 13జిల్లాల క్రీడాకారులతో ఆయన పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 13 సంవత్సరాలతరువాత శ్రీకాళహస్తికి ఇంటర్‌డిస్ట్రిక్ట్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించటం గర్వకారణమన్నారు. కళాకారులు,క్రీడాకారులకు నిలయమైన శ్రీకాళహస్తిలో జాతీయ, అంతర్జాతీయస్థాయిలో టెన్నిస్‌పోటీలు నిర్వహించిన ఘనత ఉందన్నారు. అంతేకాక బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాకారులను తయారుచేయటంలో జిల్లాలో శ్రీకాళహస్తి ముందంజలో ఉందన్నారు. మూడు రోజుల పాటు ఇక్కడ జరుగుతున్న బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు 500మందిక్రీడాకారులు హాజరు కావటం శ్రీకాళహస్తికే గర్వకారణమన్నారు. ఇలాంటి పోటీలనుప్రోత్సహించి క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీయటానికి కృషి చేయటం అభినందనీయం అన్నారు. ఇందుకు బాల్‌బ్యాడ్మింటన్ జిల్లా అసోసియేషన్‌ను అభినందించారు. ఇక ఇక్కడకు వచ్చిన క్రీడాకారులకు సదుపాయాలు కల్పించటంలో చొరవ చూపటం పోటీల నిర్వహణకు ప్రజాప్రతినిధి సహకరించటం వచ్చిన వారికి చక్కటి ఏర్పాట్లు చేయటంను స్థానిక నిర్వాహకుల్ని అభినందించారు. గతంలో కూడా ఇక్కడ పోటీలు నిర్వహించారని అయితే అప్పటికి ఇప్పటికి పోటీల్లో ఎంతో మార్పువచ్చిందని యువ క్రీడాకారులు పోటీతత్వం పెరిగిందన్నారు.

**4 మ్యాచ్‌లు గెలిచిన చిత్తూరుజిల్లా:**

రాష్ట్ర స్థాయిలోని 13జిల్లాల క్రీడాకారులతో జరుగుతున్న ఇంటర్‌డిస్ట్రిక్ట్ పోటీలకు సంబంధించి శనివారం మధ్యాహ్నం ఓ వైపు వర్షం కురుస్తున్నా క్రీడాకారులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. సాయంత్రం వరకు జరిగిన పోటీల్లో చిత్తూరు జిల్లా మెన్‌ముందంజలో ఉన్నారు. వారు ఆడిన 5 మ్యాచ్‌లతో 4 మ్యాచ్‌లు గెలిచి చిత్తూరుజిల్లా క్రీడాకారులు ముందంజలో ఉన్నారు. ఇక ఇతర పోటీల వివరాల్ని పరిశీలిస్తే తూర్పు గోదావరిజిల్లా క్రీడాకారుడు కృష్ణ,పశ్చిమ గోదావరి, అనంతపురం,కర్నూలు జిల్లాలపై గెలుపొందినట్లు ప్రకటించారు. కాగా పశ్చిమ గోదావరి జిల్లా క్రీడాకారుడు చిత్తూరు,కర్నూలు జిల్లాలపై గెలుపొందారు. ఇక అనంతపురం జిల్లాకుచెందిన క్రీడాకారుడు పశ్చిమ గోదావరి, చిత్తూరుజిల్లాలపై గెలుపొందారు. చిత్తూరుజిల్లా కర్నూలు జిల్లాపై గెలుపొందారు.

## షార్ కాలనీలలో పసుపుపచ్చ తోరణాలు



**శ్రీహరికోట (తడ), అక్టోబరు 1 ప్రభాతవార్త:** శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలో పనిచేసే ఉద్యోగుల కాలనీలు ఈ దసరాకు పచ్చటి తోరణాలతో కనువిందు చేస్తున్నాయి. పసుపుపచ్చ పూలతో అలంకరించిన బతుకమ్మలు సందడి చేస్తున్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలతో దసరా వేడుకలను ఈ సారి నిర్వహిస్తున్నారు. రెండేళ్లుగా కొవిడ్ బాధ పీడించిన తర్వాత ఈ సారి దసరా సంబరాలు షార్ కాలనీలలో అంబరాన్ని తాకుతున్నాయి. పులికాట్ నగర్, స్వర్ణముఖి నగర్, పినాకిని నగర్ పేర్లతో వెలసిన ఈ కాలనీలలో సహజంగానే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే తెలంగాణకు చెందిన ఉద్యోగుల కుటుంబాలు ఈసారి ఇక్కడ బతుకమ్మను ఆడుతున్నారు. 9 రోజుల పాటు నవరాత్రుల సందర్భంగా మహిళలు ఉత్సాహంగా కమిటీలుగా ఏర్పడి పండుగ జరుపుకుంటున్నారు. ప్రతి సాయంత్రం పిల్లలు వీరితో జత కలుస్తున్నారు. ఈ ఆటపాటలకు కేవలం తెలంగాణ వారే కాకుండా ఇతర రాష్ట్రాల ఉద్యోగుల కుటుంబాలు కూడా ఆసక్తి చూపుతున్నారు. ఈ కాలనీలలో వీరి ఆటపాటలను స్థానికులు కూడా ఆసక్తిగా భక్తిగా తిలకిస్తున్నారు. రోజుకొకవిధంగా ముందుగానే పండగ పేర్లు పెట్టుకొని తంగేడు పూలు, బంతిపూలతో బతుకమ్మలను అలంకరించి కోలాటాలు, నృత్యాలతో ఆడిపాడటం విశేషంగా ఆకట్టుకుంటోంది. అంతరిక్ష ప్రయోగాల విజయాలతో పాటు సాంస్కృతిక సంబరాలలోనూ తామేమీ తీసిపోమంటూ ఇక్కడి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు దసరా పండుగను ఈ విధంగా జరుపుకొని ఉత్సాహంతోముందుకు సాగుతున్నారు.

# ఆశ, నిరాశల మధ్య నైరుతి నిష్క్రమణం

దేశంలో నైరుతి రుతుపవనాల కాలంముగిసి, ఈశాన్య రుతుపవనాల సీజన్ ప్రారంభమవుతోంది. జూన్ నుండి సెప్టెంబర్ నెలాఖరు వరకూ ఈశాన్య రుతుపవనాలు, అక్టోబర్ 1 నుండి డిసెంబరు నెలాఖరు వరకూ ఈశాన్య రుతుపవనాల సీజనుగా లెక్కకడతారు. జూన్ నెలలో ప్రవేశించిన నైరుతి రుతుపవనాలుకొన్ని రాష్ట్రాల్లో అత్యధిక వర్షపాతాన్ని నమోదు చేయగా, మరికొన్ని రాష్ట్రాల్లో దాని ప్రభావంకనిపించలేదు. ప్రస్తుతం నైరుతి రుతుపవనాల సీజన్ ముగిసి, ఈశాన్య రుతుపవనాల ఆగమన నేపథ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు, ఒడిశా, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నాయి. ఈశాన్య రుతుపవనాల సమయంలో కురిసే భారీ వర్షాల కారణంగా ఏర్పడే వరద ముప్పు సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తమిళనాడు తదితర రాష్ట్రాలు సిద్ధమయ్యాయి. నైరుతి రుతుపవనాల కారణంగా తెలుగురాష్ట్రాల్లో సంతృప్తికరమైన వర్షాలుకురిసి రిజర్వాయర్లు, చెరువులు నీటి కళను సంతరించుకున్నాయి. ఈ సీజన్‌లో దేశంలోని ఉత్తర, ఈశాన్య రాష్ట్రాలు కుంభవృష్టి వర్షాలతో ఉధృతమైన వరదలతో కకావికలం కాగా, లక్షలాది మంది వరదల కారణంగా నిరాశ్రయులయ్యారు. ప్రస్తుత నైరుతి రుతుపవనాల సీజనులో కొన్నిచోట్ల ఎక్కువ, మరికొన్నిచోట్ల తక్కువగాను వర్షాలు కురుస్తూ వాతావరణంలో అనూహ్యమైన మార్పులు సంభవించాయి. తెలుగు రాష్ట్రాల్లో ఈ నైరుతి రుతుపవనాల సీజన్ మొత్తంలో గతంలో ఎన్నడూలేని విధంగా అధికవర్షాలు కురిశాయి. ఈ రెండు రాష్ట్రాల్లో వర్షాలు వ్యవసాయానికి ఊపిరిపోశాయి. అయితే కొన్నిచోట్ల అతిభారీ, కుండపోత వర్షాలతో అన్నదాతల ఆశలపై నీళ్లుచల్లాయి. వరదలు కారణంగా వివిధ ప్రాంతాల్లో పంటలు దెబ్బతిని రైతులు భారీగానష్టాలను చవిచూడాల్సి వచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో సాధారణంకంటే మించిన వర్షపాతం నమోదు కావడం విశేషం. వీటిలో ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో మాత్రం సాధారణ వర్షపాతం నమోదు కాగా, మిగిలిన 31 జిల్లాల్లో అత్యధిక వర్షపాతం రిక్డాయింది.

**సిహెచ్ వి వి రఘుబాబు**

ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సీజన్ ఆశ, నిరాశాజనకంగా ముగిసింది. ఈ రుతుపవనాల సమయంలో అంటే జూన్ 1వ తేదీ నుండి సెప్టెంబర్ నెలాఖరు వరకూ దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో సాధారణం కంటే మించి వర్షాలు కురియగా, మరికొన్ని రాష్ట్రాల్లో లోటు ఏర్పడింది. ప్రధానంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాల్లో వ్యవసాయం, దానిపై ప్రత్యక్ష, పరోక్షంగా ఆధారపడిన పారిశ్రామిక, వ్యాపార, వాణిజ్య, సేవా రంగాలకు నైరుతి రుతుపవనాలు మంచి ఊపునిచ్చాయి. దేశంలో నైరుతి రుతుపవనాల తిరోగమనం ప్రక్రియ ప్రారంభం కావడంతో ప్రస్తుతం తెలంగాణతోపాటు, దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో గాలి దిశ మారి ఈశాన్య రుతుపవనాల రాక ప్రారంభమైంది. నైరుతి రుతుపవనాల సమయంలో దేశంలో సగటు వర్షపాతం కంటే 7శాతం ఎక్కువగా నమోదైంది. అయితే ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, త్రిపుర, మిజోరం, మణిపూర్ రాష్ట్రాల్లో తక్కువ వర్షపాతం నమోదైంది. వివిధ రాష్ట్రాలతోపాటు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో సాధారణం కంటే మించి అత్యధిక వర్షపాతం నమోదైంది. నైరుతి రుతుపవనాల సమయంలో దేశవ్యాప్తంగా సగటు సాధారణ వర్షపాతం 865 మిల్లీ మీటర్లు కాగా, 7శాతం అధికంగా 921.7 మిల్లీ మీటర్లు నమోదైంది. తెలంగాణలో సాధారణ వర్షపాతం 721.2 మిల్లీకు గాను 52 శాతం అధికంగా 1098 మిల్లీ మీటర్లు, ఆంధ్రప్రదేశ్‌లో 515 మిల్లీ మీటర్లకు 9 శాతం ఎక్కువగా 563.8 మిల్లీ మీటర్లు రికార్డు అయింది. మరోపక్క మణిపూర్ రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 1033 మిల్లీ మీటర్లుకు గాను 47 శాతం లోటుతో 543.2 మిల్లీ మీటర్లు, మిజోరంలో 1617.3 మిల్లీమీటర్లకు 22 శాతం లోటుతో 1264.1 మిల్లీ మీటర్లు, త్రిపురలో 1384.8 మిల్లీ మీటర్లుకు 24 శాతం లోటుతో 1056.7 మిల్లీ మీటర్లు, జార్ఖండ్‌లో 1018.3 మిల్లీ మీటర్లకు 21 శాతం లోటుగా 803.9 మిల్లీ మీటర్లు, బీహార్‌లో 987.9 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి గాను, 31 శాతంలోటు ఏర్పడి 879 మిల్లీ మీటర్ల మేర నమోదైంది. ఈ రుతుపవనాలు సకాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోకి ప్రవేశించడం, అన్ని ప్రాంతాల్లోనూ సమృద్ధిగా వర్షాలు కురియడంతో ఖరీఫ్ పంటల సాగు జోరుగా సాగుతోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు ఆర్థిక రంగానికి పెద్ద చోదక శక్తిగా నిలిచాయి. జూన్ నుండి సెప్టెంబర్ నెల వరకూ నాలుగు నెలల పాటు నైరుతి రుతుపవనాలు తెలుగు రాష్ట్రాల్లో సమృద్ధిగా వర్షాలు కురిపించాయి. రుతుపవనాలకు



అల్పపీడనాలు, ఉపరితల ఆవర్తనాలు జతకలవడంతో ఈ కాలంలో రెండు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు పడ్డాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తుండగా, ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయి. ఎండ కాస్తున్న సమయంలో అప్పటికప్పుడు కారుమేఘాలు ఏర్పడి కుంభవృష్టిగా వర్షాలు కురిశాయి. తెలంగాణలో నైరుతి రుతుపవనాల కాలంలో 33 జిల్లాలకు కేవలం 2 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాగా, మిగిలిన 31 జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదైంది. రాష్ట్ర సగటు సాధారణ వర్షపాతం 721.2 మిల్లీ మీటర్లు కాగా, 52 శాతం అధికంగా 1098 మిల్లీ మీటర్లు రికార్డయింది. జూన్ నెలలో 129.3 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి 150.6 మిల్లీ మీటర్లు, జూలైలో 244.4 మిల్లీ మీటర్లకు 539.9 మిల్లీ మీటర్లు, ఆగస్టులో 219.6 మిల్లీ మీటర్లకు 186.2 మిల్లీ మీటర్లు, సెప్టెంబర్ నెలలో 127 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి 180 మిల్లీ మీటర్ల నమోదైంది. రాష్ట్రంలోని నారాయన్‌పేట్, ములుగు, సిద్దిపేట్, సిరిసిల్లా, కరీంనగర్, భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, నిజామాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాల్లో అత్యధిక వర్షపాతం రికార్డయింది. నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో సాధారణ వర్షపాతం, మిగిలిన జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదైంది. ఈ నైరుతి రుతుపవనాల సీజన్‌లో తెలంగాణలో రికార్డు స్థాయిలో కుంభవృష్టిగా వర్షాలు కురిశాయి. గత 10 ఏళ్లలో సెప్టెంబర్ నెలలో ఎన్నడూ లేనంత అత్యధిక వర్షపాతం నమోదైంది. ఆ నెల 10వ తేదీన ఉదయం 8.30 గంటల నుండి 11వ తేదీ ఉదయం 8.30 గంటల వ్యవధిలో కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లిలో అత్యధికంగా 351 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. ఇంతకు ముందు అత్యధికంగా 2019 సెప్టెంబర్ 18వ తేదీన నల్లగొండలో 218 మిల్లీ మీటర్లు కురిసింది. తెలంగాణలో 1908 సంవత్సరం నుండి ఇప్పటి వరకూ 24 గంటల వ్యవధిలో అత్యధిక వర్షం ఖమ్మం జిల్లా కోహెడ్‌లో 1996 జూన్ 17వ తేదీన 675 మిల్లీ మీటర్లు, రెండో అత్యధిక రికార్డు 1983 అక్టోబర్ 6న నిజామాబాద్‌లో 355 మిల్లీ మీటర్ల వర్షం నమోదైంది. ఈ నైరుతి రుతుపవనాల కాలంలో భాగ్యనగరం హైదరాబాద్ భారీ వర్షాతో పలుమార్లు జలమయం అయింది. చాలా ప్రాంతాలు కేవలం గంటల వ్యవధిలోనే నీట మునుగుతున్నాయి.

చిన్నపాటి వర్షం వచ్చినా మహానగరంలోని చాలా ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించిపోతుంది. మళ్లీ క్లియర్ అవ్వడానికి గంటల సమయం పడుతోంది. దీంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అరగంట వర్షానికే హైదరాబాద్ మహానగరం అల్లాడుతోంది. రోడ్లపైకి వరద, ఇళ్లలోకి బురద చేరడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో జోరు వానలు కురవడంతో రహదారులపైకి వరద నీరు రావడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ఇళ్లలోకి చేరడంతో నగరవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, రహదారుల పైకి, ఇళ్లల్లోకి వరద నీరుచేరడంతో నగర ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా అయ్యాయి. ఇక ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే నైరుతి రుతుపవనాల సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా సాధారణ వర్షపాతం 515మిల్లీ మీటర్లకు గాను 9 శాతం ఎక్కువగా 563.8 మిల్లీ మీటర్లు రికార్డు అయింది. ముఖ్యంగా వైఎస్సార్ జిల్లా, కర్నూలు, విశాఖపట్నం, ప్రకాశం, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో సాధారణం కంటే స్వల్ప లోటు ఏర్పడింది. కాగా నైరుతి రుతుపవనాలు తిరోగమనానికి తోడు బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం అలాగే కోస్తా నుండి బంగాళాఖాతం మీదుగా ఉత్తర అండమాన్ సముద్రం వరకూ ద్రోణి విస్తరించింది. కారణంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ప్రస్తుతం వీటి ప్రభావంతో తెలంగాణలోని మహబూబ్‌నగర్, సూర్యాపేట్, హైదరాబాద్ వివిధ జిల్లాల్లో భారీగా వర్షాలు పడుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం విచిత్రమైన వాతావరణం నెలకొంది. నైరుతి రుతుపవనాల తిరోగమన సమయంలో కొన్ని చోట్ల వేసవిలా ఎండలు మండిపోతే, కొన్ని ప్రాంతాల్లో పిడుగులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. మొత్తంగా ఈ నైరుతి రుతుపవనాల కాలంలో తెలుగు రాష్ట్రాల్లో ఆశానకంగా వర్షాలు కురిశాయి. ●

# .. కప్పులో తుఫాను

రాజస్థాన్

**ఎ.వి.వి ప్రసాద్**

కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎన్నిక పార్టీని కొత్త సంక్షోభంలోకి నెట్టివేయడం చూస్తే, తెలివితేటలున్నవారు ఎక్కువగా ఉన్నా ఎటువంటి సమస్యలు వస్తాయో తేలికగా అర్థమవుతుంది. లేక, లేక ఇంతకాలానికి కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నిక ప్రకటించడమేమిటి? అది కొందరి రాజకీయ భవిష్యత్తుకు చివరి వాక్యం కావడమేమిటి? అనిపిస్తుంది. రాజస్థాన్ ముఖ్యమంత్రిగా అశోక్ గెహ్లాట్ తన పనితాను చేసుకువెడుతున్నారు. ఎవరి విషయంలోను అనవసరంగా జోక్యం చేసుకోరనీ, పెద్దమనిషి తరహాలో వ్యవహారిస్తారనీ ఆయనకు మంచిపేరే ఉంది. అంతేగాక గతంలో రాజీవ్ గాంధీకి, ఇప్పుడు సోనియా, రాహుల్ గాంధీలకు కూడా ఆయన అత్యంత 'విశ్వాస పాత్రు'డైన నాయకుడే. అందుకే, అధ్యక్ష ఎన్నిక షెడ్యూలు ప్రకటించగానే, అశోక్ గెహ్లాట్‌కే తొలుత పార్టీ అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. సరిగ్గా సమస్య కూడా అక్కడే మొదలయింది. గత రెండు వారాలుగా అది రాజుకొని రాజుకొని రకరకాల మలుపులు తిరిగి అశోక్ నోటివెంట 'నేను పోటీ చేయను' అని చెప్పించింది. పార్టీ అధ్యక్ష పదవికి నేనే తగిన వాడినని ప్రకటించిన అశోక్ తాను పోటీ చేయడంలేదని ప్రకటించడానికి మధ్య దాదాపు వారం రోజులపాటు పెద్ద తుఫానే పార్టీని కుదిపివేసింది. కాంగ్రెస్ అధిష్టానం పిలిచి పార్టీఅధ్యక్ష పదవి ఇస్తానంటే, దానితోపాటు ముఖ్యమంత్రి పదవి కూడా వదలనంటూ గెహ్లాట్ మొరాయించడం ఆయన అతితెలివికి పరాకాష్ట. మూడుసార్లు ముఖ్యమంత్రిగా, నాలుగు దశాబ్దాలుపైగా రాజకీయ జీవితంలో ఎన్నో కీలకపదవులు అధిష్టించిన నేతగా సాధించిన పేరును పణంగా పెట్టి ముఖ్యమంత్రి పదవి కోసమే ఆయన పట్టుపట్టడం ఆశ్చర్యకరమే. యువకుడు, పార్టీలో పట్టు పెంచుకొన్న నేతగా పైకి వస్తున్న సచిన్ పైలట్‌కు ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానం భావించడాన్ని గెహ్లాట్ వ్యతిరేకించడమేగాక తన అనుచరులందరితో కలిసి బాహాటంగానే ప్రదర్శనకు దిగారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన విజయం వెనుక సచిన్ పైలట్ కృషి చాలాఉంది. అధిష్టానం ఆయన్నిఅప్పట్లో ఎంతగానో ప్రశంసించింది కూడా. ఆ ఎన్నికలతర్వాత సిఎం ఆయనే అని అంతా అనుకున్నారు. కానీ చివరలో జరిగిన మార్పుల్లో, మళ్లీ గెహ్లాట్‌కే సిఎం పదవి కట్టబెట్టారు. సోనియా, రాహుల్‌ల ఆశీస్సులున్నాయనే ధైర్యంతో సిఎం పదవి కోసం నిరీక్షిస్తూనే ఉన్నారు సచిన్. గెహ్లాట్ పార్టీ అధ్యక్షుడైతే సిఎం పదవి తనకే లభించవచ్చనే ఆశఉన్న ఆయన అధిష్టానం వద్దమరో ప్రయత్నం చేసి తనవర్గం ఎమ్మెల్యేలనుకూడగట్టారు.



అశోక్ గెహ్లాట్


అయితే ఆయనకు సిఎం పదవి దక్కకుండా పావులు కదిపిన గెహ్లాట్ తనకు జోడు పదవులు ఇవ్వకపోతే, కనీసం తన వర్గీయునికే ఇవ్వాలనే ప్రతి పాదన తెచ్చారు. ఆ రెండింటికి అంగీకరించని అధిష్టానం గెహ్లాట్‌ను బుజ్జగించే ప్రయత్నం చేసింది. అక్కడితో వివాదానికి ఫుల్‌స్టాప్ పడిఉంటే తాడు తెగేదికాదు. 108 మంది ఎమ్మెల్యేలలో 92మంది పార్టీ లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని బహిష్కరించి, తాము విడిగా ఒక సమావేశం జరపడంతో వివాదం కొత్తమలుపు తిరిగి గాలివానగా మారింది. ఆ ఎమ్మెల్యేల వైఖరితో తనకు ఎలాంటిసంబంధం లేదనీ, తన జోక్యం లేదనీ తర్వాత గెహ్లాట్ ప్రకటించినా, దానిని అధిష్టానమేకాదు, సామాన్య కార్యకర్త కూడా నమ్మలేదనే అనిపించింది. ఈలోగా దిగ్విజయ్ సింగ్‌ని, మల్లికార్జున్ ఖార్గేని కూడా అధిష్టానం తెరపైకి తెచ్చింది. చివరికి పోటీలో అధిష్టానం అభ్యర్థిగా ఖార్గే మిగిలారు. పార్టీలో ప్రభావం చూపగల నేతగా దిగ్విజయ్‌కి పేరు ప్రతిష్టలుండడంతో గెహ్లాట్ కంటె దిగ్విజయ్ మేలనే అభిప్రాయం కూడా చాలా మంది నుంచి వినిపించింది. ఈ దశలో గెహ్లాట్‌ను సిఎం పదవి నుంచి కూడా తప్పించవచ్చనే ప్రచారం మొదలయింది. దానితో 'ఉన్నదీపోయె..'అన్నట్టుగా అవుతుందేమోనని భావించిన గెహ్లాట్ సోనియా వద్దకు నేరుగా వెళ్లి క్షమాపణ చెప్పారనే వార్తలు వచ్చాయి. గత గురువారం (22, సెప్టెంబరు) ఆయన సోనియాను కలిసి క్షమాపణ చెప్పారనీ, సిఎం పదవినైనా కొనసాగించమని కోరారనీ వార్తలు వినిపించాయి. అధ్యక్ష పదవికి నామినేషన్ వేయనక్కరలేదని అధిష్టానం చెప్పడంతో తాను విరమించుకొన్నట్లుగా ఆయన పైకి ప్రకటించినా, గట్టిగానే మందలింపులకు గురయ్యారని విశ్వసనీయవర్గాలు చెబుతున్నాయి. చెప్పినట్లు వినకపోతే క్రమశిక్షణ ఉల్లంఘన చర్యలు కూడా తీసుకోవలసివస్తుందని అధిష్టానం ఆయనను హెచ్చరించిందని కూడా తెలుస్తోంది. ఆ తర్వాతే ఆయన తాను విరమిస్తున్నట్లు ప్రకటించారనీ, సిఎం పదవినైనా నిలుపుకొనడానికి ప్రయత్నిస్తున్నారనీ తెలుస్తోంది. అయితే గెహ్లాట్ వ్యవహారంతో విసిగిపోయిన అధిష్టానం ఆయనను మార్చడానికే నిర్ణయించినట్లు చెబుతున్నారు. ఇదంతా నిజానికి అవసరంలేని సంక్షోభం, గెహ్లాట్ వంటి విధేయుని నుంచి రావలసిన వ్యతిరేకత కాదు. అయితే తాజాసంక్షోభంలో ఆయనపై 'జి-23' గ్రూపు నేతల ప్రభావం పనిచేసి ఉండొచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. గెహ్లాట్‌ను తమ గ్రూపులోకి రప్పిస్తే కాంగ్రెస్ అధిష్టానం మరింత బలహీన పడుతుందనే అభిప్రాయం వారిలో ఉండిఉండవచ్చు. కానీ చివరికి గెహ్లాట్‌కే ఎదురుదెబ్బ తగిలేట్లు చేసింది. అనవసరంగా అధ్యక్షపదవినిపోగొట్టుకున్నారు. ఉన్న సిఎంపదవికి కూడా ముప్పువచ్చేపరిస్థితి ఏర్పడింది. తన అత్యాశ తనకే నష్టం కలిగించిందని ఆయన తెలుసుకున్నారో లేదోగాని ఊహించని విధంగా అది కొందరికి ప్రయోజనం కలిగించింది. అనవసరంగా చెలరేగిన తుఫాను గెహ్లాట్‌కు లాభంచేకూర్చకపోగా, సమీకరణాలను మార్చివేసింది. కాంగ్రెస్ అధిష్టానంఇలాంటి తుఫాన్‌లను ఎన్నోఎదుర్కొన్నా, మళ్లీమళ్లీచెలరేగకుండా చూసుకోవడం ఇప్పటి పరిస్థితిలో చాలా అవసరం. ●

# పుతిన్‌కు చేటుతెస్తున్న సైనిక సమీకరణ!

రష్యా

**గన్ని మోహన్**

రష్యా అధ్యక్షుడు పుతిన్ పేరు ఇపుడు ప్రపంచ దేశాల్లో మారుమోగుతోంది. ఓ పక్క ఉక్రెయిన్‌పై దండయాత్రను కొనసాగించేందుకు రష్యా ప్రజల నుంచే సుమారు మిలిటరీలోకి కుటుంబానికి కనీసం ఇద్దరుచొప్పున రావాలన్న ఆదేశాలు జారీచేయడంతో ఇపుడు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ప్రజలంతా ఇతర దేశాలకు వలసలు వెళ్లిపోకుండా 18 నుంచి 50 సంవత్సరాలలోపు వారికి పాస్‌పోర్టులు జారీ, వీసాలు జారీ చేయకూడదని, అలాగే విమాన టికెట్లను సైతం ఇవ్వవద్దంటూ పుతిన్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో ఇపుడు దేశంలోనే ఉన్న యువత మొత్తం భయాందోళనలకు గురవుతోంది. రష్యా మిలిటరీ ట్రూపులను 1.37 లక్షలకు పెంచడం ద్వారా ప్రజల నుంచే నేరుగా సుమారు 15 లక్షల మందిని ఇపుడు కొత్తగా సైన్యంలోకి తీసుకుని ఉక్రెయిన్‌పై దండయాత్రకు మరింతగా బలగాలను ప్రయోగించాలని చూస్తున్నారు. ఇప్పటికే ఉక్రెయిన్ పరిధిలోని నాలుగు నగరాలను స్వాధీనం చేసుకున్నామని, రష్యాలో విలీనం చేసుకున్నట్లు ప్రకటించిన పుతిన్ ఇకపై ఉక్రెయిన్‌పై ముప్పేటదాడికి సిద్ధం అవుతున్నారు. అందుకు ప్రస్తుతం ఉన్న మిలిటరీ బలగాలు సరిపోవనుకున్నారో ఏమోకానీ రష్యా ప్రజలనుంచే సైనికులు రావాలని పిలుపునివ్వడంతో యువత తమ భవిష్యత్తుపై ఎక్కడలేని ఆందోళనలు వెళ్లగక్కుతున్నారు. సైనిక వలంటీర్లతోపాటు శాశ్వత ప్రాతిపదికన నియామకాలు కూడా చేపట్టాలని క్రెమ్లిన్ వర్గాలు ఆదేశాలు జారీ చేయడంతో ఇపుడు దేశంలోని యువత టూరిస్టు వీసాలు చేజిక్కించుకుని ఇతర దేశాలకు వలసలు పోతున్నారు. మరికొందరయితే వికలాంగులుగా మారితే సైన్యంలో చేరిక నుంచి తప్పించుకోవచ్చని కాళ్లుచేతులు విరగ్గొట్టుకునేందుకు కూడా సిద్ధపడుతున్నారు. ఇంకొందరయితే కావాలనే అనారోగ్యం బారినపడుతూ సైన్యంలో చేరికల నుంచి తప్పించుకుంటున్నారు. తమ దేశ అధ్యక్షుడు ఆధునిక నియంతగా వ్యవహరిస్తున్నాడని, పాలన యంత్రాంగం మెరుగుపరిచి ప్రజలకు సంక్షేమాన్ని మరింత పెంచాల్సిందిపోయి ప్రజలను పీడిస్తూ ఏకపక్ష దండయాత్రలతో ప్రజలను సైన్యంలోకి రమ్మనడం ఎంతవరకూ సబబు అని వారు ప్రశ్నిస్తున్నారు. దేశ పరిరక్షణ కోసం ఆయుధాలు చేపట్టడం మంచి సాంప్రదాయమని, పొరుగుదేశంపై దండెత్తేందుకు సైన్యంలోకి రావాలంటూ పిలుపు నివ్వడం వంటివి రష్యా పాలకుల నియంత పోకడలను స్పష్టం చేస్తున్నాయని చెపుతున్నారు. ఈ చేరికలతో రష్యా మిలిటరీ సిబ్బంది మొత్తం




పుతిన్

20,39,758 మందికి పెరుగుతారు. 11,50,628 ట్రూపులు ఉంటాయి. అంతకు ముందు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం చూస్తే 19,02,758 మందివరకూ ఉన్నట్లు తేలింది. 2018 ప్రారంభంలో 10,13,628 ట్రూపులున్నట్లు అంచనా. ఉక్రెయిన్‌పై నిర్వహిస్తున్న ప్రత్యేక సైనికచర్యకు ప్రజల నుంచే వలంటీర్ సైనికులు కావాలని ముందే పిలుపు నిచ్చారు. అంతకు ముందు మిత్రదేశాలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వస్తే ఆయుధాలిస్తామని పుతిన్ ప్రకటించారు. అందుకు అనుగుణంగానే చెచెన్యా నుంచి వలంటరీ సైనికులు కొందరు సైన్యంలో చేరారు. చైనా, పాకిస్థాన్ వంటి దేశాలు అలాంటి సహకారం అందించకపోయినా పరోక్ష మద్దతును ప్రకటిస్తున్నాయి. 18 నుంచి 27 ఏళ్ల వయసున్న యువత మిలిటరీలోకి రావాలని ఆరోగ్య కారణాలపైకానీ, లేదా యూనివర్సిటీలు ఇచ్చే సర్టిఫికెట్లతో వచ్చినవారిని మినహాయించి అందరినీ తీసుకోవాలని ఆదేశాలు జారీచేసింది. రష్యా మిలిటరీకి ఇప్పటికే నాలుగు లక్షల కాంట్రాక్టు సైనికులు ఉన్నారు. వారిలో 1.47 లక్షలమంది క్షేత్రస్థాయి సైనికులున్నారు. ఇక ఆఫీసర్లు, నాన్‌కమిషన్ అధికారులు వంటి వారితో కలిపితే కాంట్రాక్టు విభాగంలోనే 2.70 లక్షల మందికిపైగా ఉన్నట్లు అంచనా. ఇపుడు పుతిన్ జారీ చేసిన తాజా ఆదేశాలు వెలువడిన వెంటనే లక్షమందికిపైగా నూనూగు మీసాల యువత దేశం విడిచివెళ్లిపోయారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఉక్రెయిన్‌పై దండయాత్ర కొనసాగుతున్నా ఉక్రెయిన్‌కు నాటో దేశాల మద్దతు బలంగా ఉండటంతో ఎక్కడా ఆదేశం వెనక్కి తగ్గడంలేదు. రష్యాకు ధీటుగా ఎదుర్కొంటున్నది. అయినా పుతిన్ యుద్ధం కొనసాగిం పునకే ప్రాధాన్యతనిచ్చారు. ఇందుకోసం ప్రజల ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా బలవంతంగా మిలిటరీ లోకి చేర్చుకోవాలన్న ఆదేశాలు ఆదేశ ప్రజలకు పుతిన్‌పై ఏవగింపును పెంచుతున్నాయి. ఈ సైనిక సమీకరణపై ఆందోళనలకు దిగినవారిని అక్కడికక్కడే అరెస్టులు చేసి నిర్బంధంలో ఉంచుతున్నారు. రైతులను కూడా సైన్యంలోకి తీసుకోవడంవల్ల ఆహార సంక్షోభం ఏర్పడుతుందని నిపుణుల అంచనా. రైతుల కుటుంబాల నుంచి సైతం సైన్యంలోకి రావాల్సిందేనని వారికి నోటీసులు పంపిస్తున్నారు. పుతిన్ నాజీ నిర్ణయాల వల్ల దేశం నుంచి ఇప్పటివరకూ లక్షమందికిపైగా యువత ఇతర దేశాలకు వెళ్లిపోయారు. అత్యధిక మంది యువత అయితే కాళ్లూ, చేతులు విరగ్గొట్టుకుని మరీ కొందరు కావాలని దివ్యాంగులుగా మారి సైన్యంలో చేరడం నుంచి తప్పించుకుంటున్నారు. ఏదిఏమైనా పుతిన్ బలవంతపు సైనిక సమీకరణ ఆదేశాలు ఇపుడు ఆ దేశ ప్రజల్లోనే పుతిన్‌పట్ల తీవ్ర వ్యతిరేకతను పెంచుతున్నాయి. అయినా కూడా పుతిన్ తన వైఖరిని మార్చుకోవడం లేదు. ఉక్రెయిన్‌ను మొత్తం రష్యాలో విలీనం చేసుకోవడం ద్వారా పాత సోవియట్ రష్యా కూటమిని పునరుద్ధరించాలన్న దృఢసంకల్పం స్పష్టం అవుతున్నదని పరిశీలకులు చేస్తున్న విశ్లేషణల్లో వాస్తవం లేకపోలేదు. ఇపుడు పుతిన్ వైఖరిపై నాటో దేశాలు ఏవిధంగా స్పందిస్తాయన్నదే అంతుబట్టకుండా ఉంది. ●

# సత్యం, అహింసలే సమసమాజ సూత్రాలు

**పీలి కృష్ణ**

సినీ గీత రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి అన్నట్లు కొంత మంది ఇంటిపేరో, ఊరికొక్క వీధిపేరో కాదు గాంధీ, కరెన్సీ నోట్లమీద, నడిరోడ్డు మీద మనం చూస్తున్న బొమ్మ అంతకన్నా కాదు. భరతమాత తలరాతను మార్చిన విధాత గాంధీ. తరతరాల యమయాతన తీర్చిన వరదాత గాంధీ అన్నట్లుగా తను బతికిన తీరు చూస్తే 'కర్మయోగమే జన్మంతా.. ధర్మక్షేత్రమే బతుకంత అనే విషయం అర్థమవుతుంది. సూర్యుడు అస్తమించని రాజ్యానికి పడమర దారిని చూపిన క్రాంతి! తూర్పు తెల్లారని నడిరాత్రికి స్వేచ్ఛాబాణుడి ప్రభాతకాంతి గాంధీ. పదవులు కోరని పావని మూర్తి. హృదయాలేలిన చక్రవర్తి. ఇలా గాంధీ గురించి ఎంత చెప్పినా తక్కువే. యావత్ భారతాన్ని ఏకధాటిపైకి తెచ్చి స్వాతంత్ర్యం సిద్ధించడంలో గాంధీ కీలకపాత్ర పోషించి దేశంపై చెరగని ముద్ర వేశారు. ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన బాపూజీ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం పట్టుదలగా నిలబడి, ఆచరించి భారత దేశంలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే తనదైన ముద్ర వేశారు. మహోన్నత వ్యక్తిగా అవతరించారు. మహాత్ముడి జన్మదినమైన అక్టోబర్ 2వ తేదీని ఐక్యరాజ్యసమితి 'అంతర్జాతీయ అహింసా దినోత్సవం'గా ప్రకటించింది. అంటే ఆ మహాత్ముడు చేసిన సేవలు, త్యాగాలు ఎంత గొప్పవో మనకు అర్థమవుతుంది. ఇది మనదేశ ప్రజలకు చాలా గర్వకారణం. 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన నాయకుల్లో మొదటి వరుసలో నిలిచే మహానుభావుడు. ఈ ప్రపంచానికి సత్యాగ్రహం, అహింస అనే పదునైన ఆయుధాలను పరిచయం చేసిన మహానుభావుడు. భారత స్వాతంత్ర్య పోరాటాన్ని గాంధీ జీవితాన్ని విడదీసి చూడలేం. తెలంగాణ సాయుధ పోరాటాన్ని చూసినా, షేక్ అబ్దుల్లా నాయకత్వంలో కశ్మీర్ ప్రజల పోరాటాన్ని చూసినా ఆనాటి దేశంలో తలెత్తిన అనేక జమీందారీ వ్యతిరేక పోరాటాలు చూసినా, మొత్తంగా బ్రిటిష్ వ్యతిరేక పోరాటాలను చూసినా హింసనే కనిపిస్తుంది. కానీ శాంతియుతంగా పోరాడటంతోనే ఉద్యమం సామాన్య జనంలో విస్తరిస్తుంది. అనంతరం పదులు, వందలు, వేలు, లక్షల్లో మందిపాల్గొంటారు అనేది గాంధీ బలంగా నమ్మి అహింస మార్గంలో ప్రాణనష్టం జరగదు. ఇది అద్భుతమైన ఆయుధం అని చెప్పిన మహనీయుడు. గుజరాత్‌లోని పోరుబందర్‌లో 1869 అక్టోబరు 2న జన్మించాడు. తండ్రి కరంచంద్ గాంధీ, తల్లి పుత్లీబాయి. ఆచార వ్యవహారాలు పాటించే సంప్రదాయ కుటుంబంలో పుట్టారు గాంధీ. చిన్నతనం నుంచి అబద్ధాలు చెప్పడానికి ఇష్టపడేవాడు కాదు. పెళ్లి అంటే ఏంటో పెద్దగా తెలియని వయసులోనే గాంధీకి కస్తూర్బాయితో వివాహమైంది. చదువులో గాంధీ సాదాసీదా విద్యార్థి. మొదటగా పోరబందర్‌లోను, తర్వాత రాజ్‌కోట్‌లో ఆయన విద్యాభ్యాసం సాగింది. 19ఏళ్ల వయసులో గాంధీకి న్యాయశాస్త్ర విద్య అభ్యసించాలనే పట్టుదల కలిగింది. వెంటనే ఇండియా నుంచి ఇంగ్లాండ్‌కు వెళ్లి తన విద్యను కొనసాగించాడు. బ్రిటన్ వెళ్లేటప్పుడు తల్లికి ఓ మాట ఇచ్చారు గాంధీ. ఎట్టి పరిస్థితుల్లోను తాను మందు తాగనని, మాంసం ముట్టనని, అమ్మాయిలకు దూరంగా ఉంటానన్నదే ఆ ప్రతీన. 1891లో న్యాయవాద విద్యలో పట్టభద్రుడై గాంధీ తిరిగి భారత్‌కు వచ్చాడు. ముంబై రాజ్‌కోట్‌లో న్యాయవాద వృత్తి కొన్నేళ్లు చేసి అది ఇష్టంలేక 1893లో దక్షిణాఫ్రికాలోని నాటల్‌లోని ఓ కంపెనీలో పనిచేసేందుకు ఆయన అక్కడకు వెళ్లాడు. ఏడాది కాంట్రాక్టు మీద వెళ్లిన ఆయన ఏకంగా 21ఏళ్లపాటు అక్కడే గడిపాడు. తెల్లవాడు కానందువల్ల గాంధీ అక్కడ అనేక అవమానాలు ఎదుర్కొన్నారు. రైలుబండి మొదటి తరగతి నుంచి బయటకు గెంటారు తెల్లవారు. హోటళ్లకు రానివ్వలేదు. జాతి వివక్షను ఎదిరించి పోరాడటానికి మార్గం చూపింది. అస్పృశ్యత, కులవివక్ష, మత విద్వేషాలకు ఆయన ఎదురు నిలిచిపోరాడాడు. అనంతరం 1919 ఏప్రిల్ 13న అమృత్‌సర్‌లో జరిగిన జలియన్ వాలాబాగ్ సంఘటన గాంధీని బాగా కలచి వేసింది. ఈ దారుణ మారణకాండలో జనరల్ డయ్యర్ 400 మంది పౌరులను పొట్టన పెట్టుకున్నారు. సత్యాగ్రహం, అహింసా అనే మార్గాలు వద్దంటూ అనేక మంది గాంధీ విధానాలకు ఎదురుతిరిగింది అప్పుడే. అయినా వెనక్కు తగ్గలేదు. తాను ఆచరించిన మార్గాల ద్వారానే స్వరాజ్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మి పిలుపునిచ్చేవాడు. 1921లో జాతీయ కాంగ్రెస్‌కు తిరుగులేని నాయకుడిగా గాంధీ ఎన్నికయ్యారు. 1934లో గాంధీపై మూడుసార్లు హత్య ప్రయత్నాలు జరిగాయి. అహింసా పద్ధతిని పాటిస్తూ దేశానికి స్వాతంత్ర్యం రాకుండా గాంధీ అడ్డుకుంటున్నారనేది అతివాదుల మాట. వారికి విప్లవ కారుల సాయంఅందింది. అయినా అహింసా పద్ధతిని వీడలేదు మహాత్ముడు. 1933 మే 8 నుంచి 21 రోజుల పాటు నిరాహారదీక్ష చేశారు గాంధీజీ. 1983లో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన సుభాష్ చంద్రబోస్‌తో గాంధీకి తీవ్రమైన విభేదాలు ఏర్పడ్డాయి. బోస్‌కు అహింసా పద్ధతి నచ్చలేదని గాంధీ భావన. మరోసారి బోస్ కంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నకవడాన్ని గాంధీ జీర్ణించుకోలేకపోయారనే వాదనుంది. తర్వాత వచ్చిన పరిణామాలతో బోస్ కాంగ్రెస్‌కు దూరమయ్యారు. విదేశీ వస్తువుల బహిష్కరణ, నూలు వాడడం, ఖద్దరు ధరించడం, బ్రిటిష్ విద్య, వారి సత్కారాలను తిరస్కరించడం, ప్రజలెవరు పన్నులు కట్ట వద్దనీ గాంధీ పిలుపునిచ్చారు. ఈ ఫలితంగా ఉద్యమంలో క్రమ శిక్షణ పెరిగింది. మహిళాలోకం కొంగు బిగించింది. వాడవాడలా ఉవ్వెత్తున నినదించింది. మరోవైపు సహాయ నిరాకరణ ఉద్యమం పతాకస్థాయికి చేరుకుంది. 1942లో వచ్చిన క్విట్ ఇండియా ఉద్యమం ఆంగ్లేయుల గుండెల్లో రైళ్ల పరిగెత్తించింది. దేశవ్యాప్తంగా ఊరేగింపులు, అరెస్టులు, ఆందోళనలు తీవ్రమయ్యాయి. ఫలితంగా 1942ఆగస్టు9న గాంధీతోపాటు కాంగ్రెస్‌కార్యవర్గం అరెస్టు అయ్యారు. గాంధీ రెండేళ్ల పాటు పూణె జైలులో గడిపారు. గాంధీ ఆరోగ్యం బాగా దెబ్బతిన్నంది. అనారోగ్య కారణంగా మహాత్మను 1944లో విడుదల చేశారు. ఆయనతోపాటు లక్షకు పైగా ఉద్యమకారులు బయటకువచ్చారు. భారత్‌కు స్వాతంత్ర్యం వస్తుందని బలంగా భావించారు ప్రజలు. 1946లో వచ్చిన బ్రిటిష్ కేబినెట్ మిషన్ ఏ ప్రాతిపదికన దేశం ఇవ్వాలని అడిగింది. మత ప్రాతిపదికన దేశాన్ని విభజించడాన్ని గాంధీ ఒప్పుకోలేదు. ముస్లిం నాయకుడైన మహమ్మద్ ఆలీ జిన్నాను ప్రధానమంత్రిగా చేసైనా దేశ విభజనను ఆపాలని గాంధీ భావించారు. ఇది హిందూ, ముస్లింల మధ్య మరింత చిచ్చు రాజేసింది. నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్‌లు గాంధీ విధానాన్ని వ్యతిరేకించారు. దేశ విభజనో, అంతర్గత యుద్ధమో తేల్చుకోండని జిన్నా పిలుపునివ్వడం గాంధీని ఇరకాటంలో పడేసింది. గత్యంతరం లేక దేశ విభజనకు గాంధీ ఒప్పుకున్నారు. భారత్ ముక్కలవడం గాంధీని కుంగదీసింది. 1947 ఆగస్టు 15న దేశమంతా సంబరాలు జరుపుకుంటుంటే గాంధీ మాత్రం కలకత్తాలోని ఒక హరిజన వాడను శుభ్రంచేస్తూ గడిపినాడు. ఇక గాంధీ హత్యకు దారితీసింది హిందు, ముస్లింల మధ్య నెలకొన్న కలహాలే అనే వాదనుంది. విభజన ఒప్పందం ప్రకారం పాకిస్థాన్‌కు ఇవ్వా ల్సిన 55 కోట్ల రూపాయలను ఆ దేశానికి ఇచ్చేందుకు భారత ప్రభుత్వం నిరాకరించింది. దీన్నివ్యతిరేకించారు గాంధీ. అంతటితో ఊరుకోలేదు. మతహింస ఆపాలని, పాకిస్థాన్‌కు డబ్బు ఇవ్వడానికి దిగారాయన. ఎవరెన్ని చెప్పినా మానలేదు. చివరకు ప్రభుత్వం దిగొచ్చి పాకిస్థాన్‌కు డబ్బు ఇవ్వడానికి అంగీకరించింది. ఈ మొత్తం వ్యవహారంలో గాంధీపట్ల కొందరికి ద్వేషం పెరిగింది. గాంధీ పాకిస్థాన్‌కు ముఖ్యంగా ముస్లింలకు వత్తాసు పలుకుతున్నారని భావించారు. ఇదే పరిస్థితి ఇకముందు కొనసాగితే భారత దేశానికే ప్రమాదమనేంతగా ప్రచారం జరిగింది. ఈ ప్రచారమే గాంధీ హత్యకుకారణం అయింది. 1949జనవరి 30న అత్యంత దారుణంగా హత్యకు గురయ్యారు. ఆ రోజు సాయంత్రం ఢిల్లీలోబిర్లానివాసం వద్దప్రార్థనా మందిరానికి వెళ్తుండగా ఆయన్ని నాథూరామ్ గాడ్సే కాల్చి చంపాడు. జగత్తును ప్రభావితం చేసిన ఓ మహాప్రాణం 'హే రామ్' అంటూ అలా అనంత వాయువుల్లో కలిసిపోయింది. గాంధీజీ సిద్ధాంతాలు నేటి పాలకులు, ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకం. మహాత్మాగాంధీ ఆశయాలు, ఆయన సిద్ధాంతాలు ఇప్పుడుప్రపంచవ్యాప్తం అయ్యాయి. వివిధ దేశాలలోఆయన విగ్రహాలు ఉన్నాయి. గాంధీజీ పాటించిన అహింసా, సత్యాగ్రహ సిద్ధాంతాలు తమకు ఆచరణీయమని అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా చెప్పారంటే ఎంతగాప్రాధాన్యత ఉందోఇట్టే అర్థమవుతోంది. ఇప్పటి యువతగాంధీ సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరంఉంది. గాంధీ నమ్మిన అహింస, సత్యం, ధర్మం ఆచరించినప్పుడే ఆయన ఆశయాలకు ఒక అర్థం, పరమార్థం. ●



నేడు మహాత్మాగాంధీ జయంతి

*గాంధీజీ సిద్ధాంతాలు నేటి పాలకులు, ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకం. మహాత్మాగాంధీ ఆశయాలు, ఆయన సిద్ధాంతాలు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తం అయ్యాయి. వివిధ దేశాలలో ఆయన విగ్రహాలు ఉన్నాయి. గాంధీజీ పాటించిన అహింసా, సత్యాగ్రహ సిద్ధాంతాలు తమకు ఆచరణీయమని అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా చెప్పారంటే ఎంతగా ప్రాధాన్యత ఉందో ఇట్టే అర్థమవుతోంది. ఇప్పటి యువతగాంధీ సిద్ధాం తాలను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. గాంధీ నమ్మిన అహింస, సత్యం, ధర్మం ఆచరించినప్పుడే ఆయన ఆశయాలకు ఒక అర్థం, పరమార్థం.*



## రాజ్యసభలో విపక్షనేత పదవి ఎవరికి?
## డిగ్గీరాజా లేదా చిదంబరంల మధ్యే ఉత్కంఠ

**న్యూఢిల్లీ,అక్టోబరు 1:** ఎఐసిసి అద్యక్షపదవిరేసులో ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కేంద్ర మాజీ మంత్రి మల్లిఖార్జున్‌ఖర్గే రాజ్యసభలో ప్రతిపక్ష నేత హోదాకు రాజీనామాచేసారు. తన నామినేషన్ పత్రాలను దాఖలుచేసిన మర్నాడే ఖర్గే ప్రతిపక్ష నేత పదవికి కూడా రాజీనామాచేసారు. 80 ఏళ్ల నాయకుడు తన రాజీనామా లేఖను కాంగ్రెస్ పార్టీ అద్యక్షురాలు సోనియా గాంధీకి అందచేసారు. ఒక వ్యక్తికి ఒకే పదవి అన్న ప్రమాణాలను అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఉదయ్‌పూర్ లో జరిగిన మేధోమధన సదస్సులో చేసిన తీర్మానాలను ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిందేనని ఆయన పేర్కొంటూ తన రాజీనామా లేఖను ఎఐసిసి సోనియాకు పంపించారు. ఇపుడు ఖర్గే స్థానంలో సీనియర్ నాయకులు పి.చిదంబరం, దిగ్విజయ్‌సింగ్‌లలో ఎవరో ఒకరు రాజ్యసభలో ప్రతిపక్షనేతగాకొనసాగుతారని అంచనా. ఎఐసిసి పదవికి జరుగుతున్న ఎన్నికలో ఇపుడు పోటీ ఖర్గే, శశిథరూర్‌లమధ్యనే ఉంటుంది.

మూడో వ్యక్తిగా నామినేషన్ దాఖలుచేసిన జార్ఖండ్‌మంత్రి కెఎన్‌త్రిపాఠి నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. ఖర్గే నామినేషన్ సమయంలోమొత్తం కాంగ్రెస్‌పార్టీకి చెందిన సీనియర్లు అందరూ ఆయన వెంట వచ్చారు. మొత్తం 14 సెట్ల నామినేషన్‌పత్రాలను దాఖలుచేసారు. అశోక్‌గెహ్లోత్, దిగ్విజయ్‌సింగ్, ఎకె ఆంటోని, అంబికాసోని, ముకుల్‌వాస్నిక్‌వంటిసీనియర్లు, జి23 గ్రూపు నేతలు ఆనంద్‌శర్మ, భూపేందర్ హుడా, పృథ్వీరాజ్ చౌహాన్, మనిష్ తివారి తదితరులున్నారు.

# భద్రతామండలిలో రష్యా మళ్లీ వీటో ప్రయోగం
## అక్రమ రిఫరెండమ్‌కు పది దేశాల మద్దతు



**ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 1:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శనివారం ప్రతిపాదించిన రష్యా అక్రమ ఆక్రమణలపై తీర్మానం ఓటింగ్‌కు భారత్ మరోసారి గైర్హాజరు అయింది. అమెరికా, అల్బేనియా దేశాలు రెండూ కూడా ఉక్రెయిన్‌లో నిర్వహించిన అక్రమ రిఫరెండమ్ చెల్లనేరదని వనయతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ క్రెమ్లిన్‌లో నిర్వహించిన భారీ సభలో ఉక్రెయిన్‌లోని నాలుగు ప్రాంతాలను రష్యాలో విలీనంచేసుకుంటున్నట్లు ప్రకటించిన వెంటనే సమితి భద్రతా మండలిలో ఈ తీర్మానం ప్రవేశపెట్టారు. భద్రతా మండలిలోశాశ్వత సభ్యదేశంగా ఉన్న రష్యా వీటోప్రయోగించడంతో ఈ తీర్మానం ఆమోదం పొందలేకపోయింది. అయితేభద్రతా మండలిలోని 15 సభ్యదేశాల్లో 10 దేశాలు ఈ తీర్మానానికి మద్దతుపలికాయి. చైనా, గాబోన్, భారత్, బ్రెజిల్ దేశాలు మాత్రం హాజరుకాలేదు. వోటింగ్‌ముగిసిన తర్వాత మండలి శాశ్వత సభ్యురాలురుచిరా కాంబోజ్ మాట్లాడుతూ ఉక్రెయిన్‌లో ఇటీవలికాలంలో చోటుచేసుకున్న పరిణామాలపై భారత్ ఎంతో ఆందోళనతో ఉందని, ప్రాణహానితో ఎలాంటిపరిష్కారం ఎప్పటికీ లభించబోదని ఆమె చెప్పారు. వెంటనే హింసను వీడాలని, యుద్ధం విరమించి చర్చలతోనే పరిష్కారాన్ని అన్వేషించాలని భారత్ ఎప్పటికీ నమ్ముతుందని అన్నారు. ఎలాంటి వివాదాలు, అభిప్రాయబేధాలను చర్చలతోనే సాధించుకోగలమని ఆమె అన్నారు. శాంతిస్థాపనకు అవసరమైనఅన్ని దౌత్యమార్గాలను భారత్ తెరిచేందుకు సిద్ధమేనని అన్నారు. ఐక్యరాజ్యసమితి మౌలికసూత్రాలకు అనుగుణంగా ఉక్రెయిన్, రష్యా వివాదాన్ని పరిష్కరించాల్సిన తక్షణ బాధ్యత ప్రపంచదేశాలపై ఉందన్నారు. ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారి లిండా థామస్ గ్రీన్‌ఫీల్‌నడ మాట్లాడుతూ ఓటింగ్‌కు ముందే రష్యా చట్టవ్యతిరేకమైన రిఫరెండమ్‌ను నిర్వహించిందని విమర్శించారు. మాస్కో ముందస్తు కుట్రతోనే ఈ రిఫరెండమ్ సాయుధ మద్దతుతో నిర్వహించిందన్నారు. రష్యా తుపాకుల సాయంతోనే రిఫరెండమ్ పూర్తిచేసారన్నారు. రానున్న కాలంలో ఉక్రెయిన్‌ప్రజలు తమ దేశంకోసం ప్రజాస్వామ్యం కోసం అలుపెరగని పోరాటంచేస్తారని, అందుకు అమెరికా నిరంతరం మద్దతిస్తుందని అన్నారు. అంతర్జాతీయ చట్టాలనుసైతం పుతిన్ ఉల్లంఘించారని రెడ్‌స్క్వేర్‌లో సంబరాలు జరుపుకున్నారని, అక్రమ రిఫరెండమ్‌తో విజయం సాధించిన సబంరాలుచేసుకున్నారని లిండా ఆరోపించారు. రష్యా తన బాధ్యతలనుంచి తప్పుకుంటున్నదని ఈ తీరు స్పష్టంచేస్తోందని అమెరికా విమర్శించింది. రష్యా శాశ్వతప్రతినిధి వాస్సిలీ నెబెన్‌జియా మాట్లాడుతూ రిఫరెండమ్‌తోనే ప్రజలు రష్యాలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తేలిందని, వారు ఉక్రెయిన్‌కు తిరిగి వెళ్లేందుకు సిద్ధంగా లేరని వెల్లడించారు.

# రష్యా దళాల దాడుల్లో 20మంది ఉక్రెయిన్ పౌరులు మృతి

**క్యీవ్, అక్టోబరు 1:** ఈశాన్య ఉక్రెయిన్‌ప్రాంతంలో పౌరులను తరలిస్తున్న కాన్వాయ్‌పై రష్యా దళాలు దాడులుజరిపాయి. ఖర్కీవ్ ప్రాంత గవర్నర్ ఓలె సైనీహుబోవ్ శనివారం జరిపిన ఈ దాడి అమానుషమని ఈ క్రూరత్వాన్ని సభ్యసమాజం ఎన్నటికీ సహించబోదని పేర్కొన్నారు. కుపినాస్కీ జిల్లాలో ఈ పౌరుల తరలింపు కాన్వాయ్ నిలిచిపోయినట్లు ఆయన చెప్పారు. ఖర్కీవ్ ప్రాంతంలో రష్యాదళాలు మరింతగా ముందుకు సాగుతున్నాయి. గతనెలలో ఉక్రెయిన్‌దళాలు రష్యాదళాలకు తీవ్రస్థాయిలోప్రతిఘటన ఇవ్వడం తో నిలిచిన దాడులు ఇపుడు రష్యాదళాలు మళ్లీ ప్రారంభించాయి. ఈ వారంలోనే బాంబుదాడులు విపరీతంగాపెరిగాయి. నాలుగు ఉక్రెయిన్‌ప్రాంతాలను విలీనంచేసుకున్నట్లు ప్రకటించిన పుతిన్ ఇతర ప్రాంతాలపై ఫోకస్‌పెట్టారు. తూర్పు, దక్షిణప్రాంతాలు ఇప్పటికే కొన్ని పూర్తిగాను, మరికొన్ని పాక్షికంగాను రష్యా అధీనంలోకి వెళ్లాయి. అంతకుముందు ఉక్రెయిన్ అణువిద్యుత్‌సంస్థను రష్యాదళాలు ఏకపక్షంగా స్వాధీనంచేసుకున్నాయి. యూరోప్‌లోనే అతిపెద్ద అణువిద్యుత్‌ప్లాంట్‌గా ఉన్న జపోరిఝజియా ప్లాంట్‌ను మాస్కో అక్రమంగా తన పరం చేసుకుందని యూరోపియన్ దేశాలు కూడా ఆరోపించాయి. ఉక్రెయిన్‌వైపునుంచి వస్తున్న తీవ్ర ప్రతిఘటనను పరిగణనలోనికి తీసుకున్న పుతిన్ అవసరమైతే అణు దాడులకుసైతం పాల్పడతామన్న హెచ్చరికలుచేసారు.



ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ ఆయన మిలిటరీలు ఇప్పటికీ దండ యాత్రలో రష్యా పరం అయిన ప్రాంతాలను తమవైపునకు లాక్కునేందుకు శతవిధాలా ప్రయత్నాలుచేస్తున్నారు. రష్యా ఆక్రమిత ప్రాంతాలను కూడా తిరిగి తమవైపునకు తీసునే యత్నంలో ఉన్నారు. శనివారం ఉక్రెయిన్‌దళాలు వేలాదిగా రష్యా సైనికులను ముట్టడించినట్లు వెల్లడించాయి. లైమాన్ నగరంలో ఈ ముట్టడిజరిగిందని తెలిపారు. ఇదే సందర్భంగా జెలెన్‌స్కీ నాటోలోచేరేందుకు మళ్లీ దరఖాస్తును కూడా అందచేసారు. ఇదిలా ఉంటే న్యూక్లియర్‌ప్లాంట్‌లో ఉన్న డైరెక్టర్‌ను కూడా రష్యా దళాలు అదుపులోకి తీసుకున్నాయన్న వార్తలు వెలువడ్డాయి. అయితే ఇప్పటికే ప్లాంట్‌లో అంతర్జాతీయ అణుకూటమికి చెందిన ప్రతినిధులు ఉన్నందున నిర్బంధం మాట వాస్తవం కాదని కూడా వార్తలు వచ్చాయి. అయితే ఉక్రెయిన్ దళాలు లైమాన్‌లో ఐదువేలమంది రష్యా సైనికులను చుట్టుముట్టాయని, లుహాన్స్క్ గవర్నర్ సెర్హీహైదాయి వెల్లడించారు. రష్యాదళాలకు అందించే నిత్యావసరసరఫరాలను మొత్తం స్తంభింపచేసినట్లు లుహాన్స్క్ గవర్నర్ తెలిపారు. అయితే అంతర్జాతీయ సంస్థలుమాత్రం లైమాన్‌ను మళ్లీ ఉక్రెయిన్ తన అధీనంలోకి తీసుకుంటుందని తెలిపారు. ఖర్కీవ్‌కు 160 కిలోమీటర్ల దూరంలో ఉన్న లైమాన్ ఉక్రెయిన్‌లో రెండో అతిపెద్ద నగరంగా ఉంది.

రష్యా అధీనంలోకి వెళ్లిందని చెపుతున్న ఈ నగరం సరిహద్దులకు ఉక్రెయిన్ సేనలువెళ్లడంతో రష్యాదళాలు వెనుకంజ వేసినట్లు ప్రత్యక్షప్రసారాలు వెల్లువెత్తాయి.

## ఒక్క రోజులో కరోనా కేసులు 3792, మృతులు 13
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,45,91,112

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్1** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 3792 కేసులు నమోదయ్యాయి.13 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,45,91,112కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,24,164 మంది కోలుకోగా 39,293 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,655కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.73 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,21,413కి చేరగా, 79,69,878మంది వరకు కోలుకున్నారు. 1,48,343మంది ప్రాణాలు కోల్పోయారు.

## 21దేశాల్లో 30 చైనా అక్రమ పోలీస్‌స్టేషన్లు
## అవి నైపుణ్యశిక్షణ కేంద్రాలని కొట్టివేస్తున్న చైనా

**బీజింగ్, అక్టోబరు 1:** అగ్రరాజ్యంగా నిలిచేందుకు చైనా చేయని ప్రయత్నం అంటూ ఏదీలేదు. సరిహద్దులు ఆక్రమించుకోడానికిసైతం వెనుకాడకుండా కసరత్తులుచేస్తోంది. ఇపుడు తాజాగా ప్రపంచ వ్యాప్తంగా అక్రమంగా తన పోలీస్ స్టేషన్లను ఏర్పాటుచేస్తోంది. ఇప్పటికే 21 దేశాల్లో చైనా పోలీస్‌స్టేషన్లు వెలిసినట్లు తేలింది. ఆదేశాల్లోని శాంతిభద్రతల వ్యవహారాల్లో జోక్యంకూడాచేసుకుంటున్నట్లు తేలింది. తనపరిధిలో తాను లేకుండాచైనా బరితెగింపుపై ఆయా దేశాలనుంచి తీవ్ర నిరసన వ్యక్తం అవుతోంది. 21దేశాల్లో చైనా ఇలాంటి 30 అక్రమ పోలీస్‌స్టేసన్లను నిర్మించినట్లు ఒక నివేదిక బయటకు వచ్చింది. చైనా తన ప్రత్యర్థులను ఎదిరించేందుకు అనధికారిక పోలీస్ స్టేషన్లను ఏర్పాటుచేసినట్లు ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం నివేదిక బయటకు వచ్చింది. కెనడా దేశంలో పబ్లిక్‌సెక్యూరిటీ బ్యూరోలకు అనధికారిక పోలీస్ సర్వీస్‌స్టేషన్లు అనుబంధంగా ఉన్నాయని, వీటిలోకనీసం మూడు స్టేషన్లు గ్రేటర్ టొరంటోప్రాంతంలో ఉన్నట్లు ఐఐకె నివేదికలో పొందుపరిచారు. ఈ పోలీస్‌స్టేషన్లతోచైనా కొన్ని దేశాల్లో ఎన్నికలను కూడాప్రభావితంచేస్తోంది. కెనడా మొదలు యుకె, జర్మనీ, స్పెయిన్, ఉక్రెయిన్, ఫ్రాన్స్ వంటి దేశాలుచైనా పోలీస్‌స్టేషన్లవ్యవస్థలతో ఉన్నట్లు నివేదికలో తేలింది. అయితే చైనా మాత్రం ఇవిపోలీస్‌స్టేషన్లు కాదని తీవ్రవాదం ఎదిరించేందుకు జీవనోపాధిని మెరుగుపరిచేందుకు అవసరమైన వృత్తినైపుణ్యాల శిక్షణాకేంద్రాలని బుకాయిస్తోంది. సొంతదేశంలోనే చైనా ప్రభుత్వం విమర్శలపాలవుతోంది. పలుసంఘాలు, పార్టీ లనాయకులు దేశంలో క్షీణిస్తున్న మానవహక్కుల రికార్డును బహిరంగ వేదికలపైనే ప్రశ్నిస్తున్నారు. మానవహక్కుల ఉల్లంఘన, కుటుంబాలను బలవంతంగా వేరుచేయడం, బలవంతంగా కుని ఆపరేషన్లు, భద్రత పేరుతో చైనా అధికార కమ్యూనిస్టుపార్టీ దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి. కమ్యూనిస్టుల అధికారంలో ఉన్న చైనాలో స్వేఛ్ఛలేదని, ప్రభుత్వం చెప్పింది మరోమాటలేకుండా అమలుచేయాలనే నిబంధన ఉందని ప్రజాస్వామ్యవాదులు ఆరోపిస్తున్నారు.

## ప్రపంచంలో 62.30 కోట్లకు చేరిన వైరస్ బాధితులు
## 65.49 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా,అక్టోబరు 1:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 840 మందికిపైగా ప్రతిరోజూ చనిపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 62.30 కోట్లమందికిపైగాకరోనా సోకినవారుంటే వారిలో 65.49 లక్షలమందిచనిపోయారు. మరో 39,684 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.37 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.75 కోట్లకు కేసులు పెరిగాయి 19.21 లక్షల మరణాలునమోదుకాగా రికవరీలు 22.08 కోట్లవరకూల ఉన్నాయి. మరో 47.23 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.64 కోట్ల మందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 8174 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.12కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.27 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.99 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.80 లక్షలమంది చనిపోయారు. మరో 10,790 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 18.40 కోట్లవరకూ ఉన్నాయి. మరో 44.09 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.41 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.29 లక్షలమంది చనిపోయారు. మరో 10,265 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.98 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 22.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ ఉన్నాయి. మరో 4,01,756 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉన్నట్లు తేలింది. ఇక 19 ద్వీపకల్పదేశాల పరంగా చూస్తే 1.24 కోట్లమందివరకూ కరోనా బాధితులుంటే వారిలో 20,973 మందిచనిపోయారు. రికవరీలు 1.22 కోట్లకు పైగానమోదుకాగా మరో 1,35,422 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తేలింది.



## డిపిపికి అధ్యక్షుడుగా గులామ్‌నబీ ఆజాద్ ఎన్నిక

**జమ్ము, అక్టోబరు 1:** జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి గులామ్‌నబీ ఆజాద్ స్థాపించిన కొత్తపార్టీ డెమొక్రాటిక్ ఆజాద్‌పార్టీకి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. పార్టీ వ్యవస్థాపక సభ్యుల సమావేశంలో ఈమేరకు తీర్మానం ఆమోదించినట్లు పార్టీ ప్రకటించింది. జమ్ము,శ్రీనగర్ రెండుచోట్లా కూడా సమావేశం నిర్వహించినట్లు పార్టీ నిర్ణయం ఏకగ్రీవంగా ఆజాద్‌ను ఛైర్మన్‌గా ఎంపికచేసినట్లు పార్టీ ప్రకటించింది. 73 ఏళ్ల ఆజాద్ కాంగ్రెస్ పార్టీనుంచి వేరుపడి జమ్ములో కొత్త పార్టీని స్థాపించారు. డిపిపిని జమ్ములో గతనెల 26వ తేదీ ప్రారంభించారు. ఇందుకోసం ఆయనకు సుమారు 12మందికిపైగా మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రముఖ నేతలు కూడా ఆయన వెంట నడిచారు. వీరంతా పార్టీకి రాజీనామాచేసినవారే. గతనెల 27నుంచి ఆజాద్ కాశ్మీర్‌లోనే మకాం వేసి ఇపుడు జమ్ముకు తన మకాంను మార్చారు.

# తిరుమల బ్రహ్మోత్సవాలు



## మోహినీ రూపంలో భక్తులను అలరించిన శ్రీనివాసుడు

**తిరుమల,అక్టోబర్ 01 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం వేంకటాద్రిపర్వతంపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి శనివారం ఉదయం మోహినీఅలంకారంలో ముగ్ధమనోహరంగా భక్తులను కటాక్షించాడు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు ఉదయం నిత్యకైంకర్యాలు ముగించుకుని ఆలయంలోపల నుంచి వెలుపలకు పల్లకీపై వచ్చిన శ్రీనివాసుడు శృంగారరసాధిదేవతగా మోహినీరూపంలో భక్తులకు మోక్షంకలిగించాడు.ఆపదమొక్కులవాడు శ్రీమలయప్పస్వామి దంతపుపల్లకిపై చేతిలో బంగారపుచిలుకను ధరించి మరోరూపంలో పక్కనే శ్రీకృష్ణుడు అలంకృతుడై కన్నులపండువగా ఆలయంముందుకు విచ్చేశాడు. కమనీయమైన శ్రీకాంతునిరూపం జగత్సమ్మోహకంగా కనువిందుచేసింది. "పుంసాంమోహనరూపాయ"అన్నట్లు శ్రీమహావిష్ణువు ఏరూపం ఎత్తినా,పురుషులకు కూడా సమ్మోహకుడవుతాడు. ఇక మోహినీ రూపంలో చెప్పవలసిన అవసరం లేదు. తనకు ప్రసన్నులైనవారు మాయనుసులభంగా దాటగలరని ఈ మోహినీ రూపంలో ప్రకటించాడు. ఈ జగత్తునుంచి బయటపడటానికి మోహినీరూపంలో తిరుమల మాఢవీధులలో ఊరేగిన మలయప్ప దర్శనమిచ్చారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్‌మిశ్ర, తమిళనాడు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టి.రాజ, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు పోకలఅశోక్‌కుమార్,వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మూరంశెట్టి రాములు,కృష్ణమూర్తి వైద్యనాథన్, మధుసూదన్‌యాదవ్, మారుతీప్రసాద్, జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

## అశేష భక్తజనం మధ్య గరుడునిపై మలయప్ప


**తిరుమల,అక్టోబర్ 1 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరుడు తన కిష్టమైన గరుడుని వాహనంగా చేసుకుని దివ్యమైన మంగళ రూపంలో చల్లటి వాతావరణంలో... శనివారం రాత్రి భక్తులను కటాక్షించాడు. సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజురాత్రి జగన్నాటకసూత్రధారి శ్రీమలయప్పస్వామి తనకిష్టమైన గరుడునిపై విహరించారు. రాత్రి 7గంటలకు వాహనమండపంవద్ద గరుడవాహనాన్ని అధిరోహింపజేసిన



అర్చకులు వేదఘోష్టితో కర్పూరహారతులిచ్చారు. చల్లటివాతావరణంలో వింజామరలు చల్లగా విసురుతుండగా భక్తుల గోవిందనామ్మరణల మధ్య భక్తకోటిని కరుణించడానికి ఆలయమాఢవీధుల్లో ఊరేగారు. .గరుడవాహనంద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి దాసుడని స్వామి తెలియజేశారు. జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగవదధిష్టుతుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజేశాడు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి,సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయు లలిత్ దంపతులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌మిశ్ర,టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు పాల్గొన్నారు.

## బళ్లారి వెళ్లేందుకు గాలి జనార్ధన్‌రెడ్డికి అనుమతిపై సుప్రీంకోర్టు తీర్పు ఈ నెల 10కి వాయిదా

**న్యూఢిల్లీ, అక్టోబరు1:** బళ్లారికి వెళ్లేందుకు వీలుగా తన బెయిల్ షరతులను సడలించాలని గాలి జనార్ధన్‌రెడ్డి పెట్టుకున్న పిటిషన్‌పై తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది. ఈ నెల 10న నిర్ణయాన్ని వెల్లడించనున్నట్లు తెలిపింది. గాలి జనార్ధన్‌రెడ్డి పిటిషన్‌పై జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ కృష్ణ మురారీల



ధర్మాసనం వరుసగా రెండురోజులపాటు విచారించింది. గాలి జనార్ధన్‌రెడ్డి తరఫున సుప్రీంకోర్టులో న్యాయవాది మీనాక్షి అరోడా తన వాదన వినిపించారు. తీర్పును రిజర్వ్ చేయడానికి ముందు ధర్మాసనం అంతకుముందు ప్రత్యేక కోర్టుకు ఇచ్చిన ఆదేశాలను గుర్తు చేసింది. మైనింగ్ స్కాంలో ఆరోపణలున్న జనార్ధన్‌రెడ్డిపై విచారణను రోజువారీగా చేపట్టాలని ప్రత్యేక కోర్టును సుప్రీంకోర్టు ఇప్పటికే ఆదేశించింది. గాలి జనార్ధన్‌రెడ్డి కుమార్తె బ్రాహ్మణి ఓ ఆడబిడ్డకు జన్మనిచ్చారని, ఆ సందర్భంగా సిజేరియన్ ఆపరేషన్ జరిగిందని అరోడా కోర్టు దృష్టికి తెచ్చారు. బ్రాహ్మణి సెప్టెంబర్ 27న బెంగళూర్‌లో తన బిడ్డకు జన్మనిచ్చారని, బళ్లారిలో కాదంటూ కోర్టు ముందు సిబిఐ నివేదిక ఉంచింది. దాంతో, సిబిఐ వాదన పట్ల అరోడా ఆవేశంగా స్పందించారు. బళ్లారిలో బెంగళూర్‌లో ఉన్నట్లుగా తగిన ఆస్పత్రులు లేనందున అక్కడే ప్రసవించింది వాస్తవమే. కానీ, ఆ తర్వాత ఆమె బళ్లారి చేరుకున్నారని అరోడా వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా షా జోక్యం చేసుకుంటూ ఈ విషయంలో మాకు పూర్తి సానుభూతి ఉంది. బిడ్డ బళ్లారిలో జన్మించలేదని మీరు కోర్టులో చెప్పలేదు. కోర్టులో వాదనల తర్వాతే ఆమె బళ్లారికి వెళ్లారని సిబిఐ చెబుతోందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మీరెందుకు స్వరం పెంచారంటూ జస్టిస్ షా అరోడాను మందలించారు. మైనింగ్ స్కాం విషయంలో జనార్ధన్‌రెడ్డికి 2009లో షరతులతో కూడిన బెయిల్‌ను సుప్రీంకోర్టు మంజూరు చేసింది. కర్నాటకలోని బళ్లారి, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, కడప జిల్లాలకు జనార్ధన్‌రెడ్డి వెళ్లొద్దని కోర్టు షరతులు విధించింది. ఇప్పుడు తన కూతురిని చూడటానికి బెయిల్ షరతులను సడలించాలని జనార్ధన్‌రెడ్డి మరోసారి కోర్టును ఆశ్రయించారు.

## ఇరాన్‌లో సాయుధ వేర్పాటు వాదుల దాడి,19 మంది మృతి



**దుబాయి, అక్టోబరు 1:** సాయుధ వేర్పాటువాదులు ఒక పోలీస్‌స్టేషన్‌పై జరిపిన దాడిలో 19 మంది చనిపోయారు. వీరిలోముగ్గురు ఇరాన్‌కు చెందిన ఎలైట్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డులు కూడా ఉన్నట్లు ఇరాన్‌ప్రభుత్వం వార్తా ఏజెన్సీ వెల్లడించింది. హంతకులు శుక్రవారం జరిగిపన దాడిలో మసీదు సమీపంలో ప్రార్థనలు చేసుకుంటున్నవారిని కూడా లక్ష్యంగాచేసుకున్నట్లు పోలీసులువ ఎల్లడించారు. జహేదాన్ నగరంలో జరిగిన ఈ దాడి పోలీస్ స్టేషన్ సమీపంలోనే జరిగింది. ప్రాదేశిక ప్రాంత గవర్నర్ హోస్సేన్ మోదరేసి మాట్లాడుతూ సుమారు 19 మంది చనిపోయారని, 32 మంది గార్డుసభ్యులున్నారని, వలంటీర్ బసిజి కూడా వారిలో ఉన్నట్లు తెలిపారు. ఈ ఘర్షణల్లో 19 మందిచనిపోగా మిగిలినవారికిసైతం గాయాలు అయినట్లు తేలింది. బెలూచీ వేర్పాటువాదుల నేతృత్వంలో సిస్తాన్, బెలూచిస్తాన్ ప్రాదేశిక సరిహద్దుల నుంచే ఈ దాడులుచేస్తున్నట్లు తేలింది. శని వారం జరిపిన ఈ దాడిలో వేర్పాటువాద గ్రూపుల ఆధ్వర్యంలోనే ఈ దాడులుజరిగినట్లు తేలింది. దేశ వ్యాప్తంగా ఇరాన్ మిలిటరీ గార్డులంతా కూడా పోలీస్ స్టేషన్ బేస్‌లుగా పనిచేస్తున్నారు. వేలాదిగా ఇరానియన్లు గడచిన రెండువారాలుగా మ్సా అమిని అనే యువతి మరణంపై నిరసన వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే. రాజధాని టెహ్రాన్‌లో పోలీస్ నైతికవిబాగం ఆమెను హింసించడంపై ఆమె చనిపోయింది. తలకు చుట్టుకున్న స్కార్ఫ్‌ను వుదులుగా వేసుకుందన్న అభియోగంపై ఆమెను తీవ్రంగా కొట్టారు. ఈనెల 17నుంచి జరుగుతున్న నిరసనల్లో 41 మందినిరసనకారులు పోలీసులు కూడా చనిపోయినట్లు తేలింది.

## మైనర్‌పై లైంగిక దాడి కేసులో నిందితుడికి 142 ఏళ్ల జైలు, రూ.5 లక్షల జరిమానా

**తిరువనంతపురం, అక్టోబరు 1:** కేరళలోని పతనంతిట్టలోని పోక్సో కోర్టు మైనర్‌బాలికను లైంగికంగా వేధించినందుకుగాను 142 సంవత్సరాల కఠిన కారాగారశిక్షను విధించింది. అంతేకాకుండా ఐదు లక్షల రూపాయలు జరిమానా చెల్లించాలని తీర్పు చెప్పింది. పదేళ్ల మైనర్‌బాలికను రెండేళ్లక్రితం నిందితుడు అత్యాచారంచేసాడు. పోక్సోచట్టంకింద కేసునమోదుచేసిన పోలీసులు నిందితుడిని కోర్టుకు హాజరుపరిచారు. ఈ కేసులో నిందితుడు జరిమానా చెల్లించనిపక్షంలో మరో మూడేళ్లు కఠినకారాగారశిక్షను అనుభవించాలని, గరిష్ట శిక్షకాలం మొట్టమొదటిసారి ఒక పోక్సోకేసులో పతనంతిట్టలోనే పడిందని న్యాయనిపుణులు చెపుతున్నారు. ఆనందన్ పిఆర్ అలియాస్ బాబు అనే ఈ నిందితుడు ఇపుడు 60 ఏళ్లపాటుజైలులోనే ఉండాల్సి వస్తోంది. 2021నుంచి తిరువాళ్లపోలీస్ ఈతనిపై కేసునమోదుచేసి పదేళ్ల బాలికను 2019నుంచి 2021వరకూ లైంగికంగా వేధించాడని, అత్యంత క్రూరంగా అనేకపర్యాయాలు ఆమెపై అత్యాచారంచేసినట్లు అభియోగాలునమోదయ్యాయి.

## అత్యంత స్వచ్ఛనగరంగా ఇండోర్
## సూరత్, నవీముంబయిలకు తర్వాతస్థానాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** దేశంలో అత్యంత స్వచ్ఛనగరాల్లో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరం వరుసగా ఆరోసారి కూడా ప్రథమ స్థానంలో నిలిచింది. ఆ తర్వాత గుజరాత్ లోని సూరత్, మహారాష్ట్రలోని నవీ ముంబయి ప్రాంతాలు మొదటి మూడు స్థానాలు సాధించాయి. కేంద్ర ప్రభుత్వ వార్షిక స్వచ్ఛత, పరిశుభ్రత సర్వేలో ఈమూడునగరాలు అత్యంత పరిశుభ్రంగా ఉన్నట్లు తేలింది. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులవరంగాచూస్తేమధ్యప్రదేశ్ మొదటిస్థానంలో నిలిచింది. 2022 సంవత్సరంలో మధ్యప్రదేశ్ మొదటి స్థానంలో రాగా రెండోస్థానంలో చత్తీస్‌ఘర్, మహారాష్ట్ర మూడోస్థానంలో నిలిచాయి. ఇండోర్, సూరత్‌నగరాలు ఉన్నతస్థాయిలో నిలిచాయి. పెద్దనగరాల కేటగిరీలో ఈ రెండే ముందుస్థానంలో ఉన్నాయి. నవీ ముంబయి మూడోస్థానంలో నిలిస్తే ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ తర్వాత స్థానంలోకి వెళ్లింది. సుమారు వంద పట్టణప్రాంత స్థానిక సంస్థలపరంగా త్రిపుర టాప్ ర్యాంకులో ఉంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం ఈ అవార్డులను విజేతలకు ప్రధానం చేసారు. ఈకార్యక్రమంలో పట్టణ గృహనిర్మాణశాఖ మంత్రి హార్‌దీప్ సింగ్‌పూరి ఇతరులు హాజరయ్యారు. లక్ష లోపు జనాభా కలిగిన పట్టణాల్లో మహారాష్ట్రకు చెందిన పంచగని మొదటిస్థానంలో ఉంటే ఛత్తీస్‌ఘర్‌లోని పఠాన్(ఎన్‌పి) రెండోస్థానంలో నిలిచింది. మహారాష్ట్రలోని కర్హద్ మూడోస్థానంలో ఉంది. లక్షకుపైబడి జనాభా ఉన్న పట్టణాల్లో హారిద్వార్ అత్యంత గంగా జల స్వచ్ఛమైన నగరంగా మారింది. ఆ తర్వాత వారణాసి, రిషికేష్ నగరాలున్నాయి. అలాగే లక్షకుపైబడిన జనాభా ఉన్న నగరాల్లో బున్ బిజ్‌నోర్ కూడా ఉంది.

ఆ తర్వాత యుపిలోని కన్నౌజ్, ఘర్‌ముక్తేశ్వర్ నగరాలున్నాయి. ఇక మహారాష్ట్రలోని దేవ్‌లాలి పట్టణం దేశంలోని అత్యంత స్వచ్ఛమైన కంటోన్మెంట్ ప్రాంతంగా నిలిచింది. స్వఛ్‌భారత్ మిషన్ అర్బన్ ప్రాంత సర్వేనిర్వహించి ఏడో విడత స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డులు బహూకరించారు. 2016లో 73 నగరాలను అధ్యయనంచేసినసర్వే ఈ ఏడాది 4354 నగరాలను పట్టణాలను సర్వేచేసింది.

# రెండు కుటుంబ పార్టీ ప్రభుత్వాల వల్లే పోలవరం నిర్వాసితులకు తీవ్ర అన్యాయం

## బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు

**కూనవరం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** గత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ల నిర్వాకం వల్లనే పోలవరం నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, న్యాయం జరగక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ ప్రభుత్వానికి చేతకాకపోతే ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతల నుంచి తప్పుకుంటే బాగుంటుందని బిజెపి రాష్ట్ర



అధ్యక్షులు సోము వీర్రాజు ఆరోపించారు. మోడీ ప్రభుత్వమే పూర్తి చేసి నిరా ్వసితులకు న్యాయం చేస్తామని సోము వీర్రాజు పేర్కొన్నారు. విలీన నలుగు మండలాల ప్రజాపోరు యాత్ర సభ కూనవరంలో శనివారం జరిగింది. ఈ సభలో ఆయన ప్రసంగించారు. గత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 20వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని, సీఎం జగన్ ఆనాడు విమర్శించినట్లుగా గుర్తుచేశారు. ఆతర్వాత అధికారంలోకి పిదప పాత కాంట్రాక్టర్లను మార్చి దోచుకోవడానికి చూసు ్తన్నారని విమర్శించారు. పోలవరం విషయంలో గత ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి కూడా ఒకే రీతిన వ్యవహరిసు ్తన్నారని తీవ్రంగా విమర్శలు చేశారు. పోలవరం ముంపు పేరుతో కాంటూరు లెక్కలన్నీ తప్పులేనని వీటిని సరిచేసి నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. కేంద్రం నుండి మోడీ ప్రభుత్వం అన్ని పథకాలకు నగదు చెల్లిసు ్తంటే రాష్ట్ర ప్రభుత్వం ఇసు ్తన్నట్లుగా ప్రజలను మోసగిసు ్తన్నారని ఆయన అన్నారు. విలీన మండలాల్లో వైద్యం అందక ప్రజలు తీ వ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఏజన్సీలో వైద్యుల కొరత తీవ్రం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఈ సభలో అరకు మాజీ ఎంపిపి కొత్తపల్లి గీత, మాజీ ఎమ్మెల్యే సత్య నారాయణరెడ్డి , రాష్ట్ర నాయకులు భారతి, నోముల రామారావు, పాయం వెంకయ్య, కారం దొరయ్య, చిట్టిబాబు, వెంకటస్వామి, తమ్మయ్య, దొరయ్య తదితరులు పాల్గొన్నారు.



# అద్భుతంగా పనిచేస్తున్న సచివాలయ వలంటీర్ వ్యవస్థలు: ట్రైనీ ఐఎఎస్ అధికారులు

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అమలవుతున్న సచివాలయ వ్యవస్థ-వాలంటీర్ వ్యవస్థ విప్లవాత్మకమని..ఈ రెండు వ్యవస్థలు అద్భుతంగా పనిచేస్తున్నాయని ట్రైనీ ఐఏఎస్ అధికారులు పేర్కొన్నారు. శిక్షణలో వున్న ఏడుమంది ఐఏఎస్ అధికారులు శిక్షణలో భాగంగా అనూష్‌ప్రియ నేతృత్వంలో నాలుగు రోజులపాటు శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వింజమూరు మండలం ఊటుకూరులో బసచేసి వివిధ అంశాలపై అధ్యయనం చేసిన విషయం విదితమే. తమ శిక్షణలో చివరిరోజైన శనివారం కలెక్టరేట్‌కు వచ్చిన యువ ఐఏఎస్ అధికారులు కలెక్టరేట్‌లోని ఎస్‌ఆర్‌శంకరన్‌హాల్‌లో జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్‌లతోపాటు జిల్లా అధికారులకు తాము అధ్యయనం చేసిన వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊటుకూరు గ్రామంలో నాలుగు రోజులపాటు పంచాయితీరాజ్ కార్యకలాపాలు..గ్రామీణ ఆరోగ్యం..విద్యావిధానం..వ్యవసాయం..తాగునీటి సౌకర్యం..గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు అనే అంశాలపై అధ్యయనం చేశామన్నారు. గ్రామంలో అమలవుతున్న గ్రామ సచివాలయ వ్యవస్థ-వాలంటీర్ వ్యవస్థలు అద్భుతంగా పనిచేస్తున్నాయన్న వారు ఈ రెండు వ్యవస్థలు విప్లవాత్మకమార్పుకు శ్రీకారం చుట్టాయన్నారు. ఈ రెండు వ్యవస్థల ద్వారా గ్రామంలోని వివిధ కుటుంబాలకు ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు సులువుగా అందుతున్నాయన్నారు. ఇక 108, 104, 102 సేవలు బాగున్నాయన్న ట్రైనీ ఐఏఎస్‌లు అలాగే ఏఎన్‌ఎం, ఆశావర్కర్ల పనితీరు బాగుందన్నారు. ఇక ఊటుకూరులో ఒక కోవిడ్ మరణాన్ని గుర్తించామన్న వారు ప్రజలందరూ కోవిడ్ వ్యాక్సిన్ రెండు డోస్‌లు తీసుకున్నారన్నారు. అదేవిధంగా గ్రామంలో పాముకాటుకు ఎక్కువమంది గురైనట్లు గుర్తించామన్న వారు ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే ప్రభుత్వ పాఠశాలల్లో ఫర్నిచర్, తాగునీటివసతి, మరుగుదొడ్లు తదితర మౌళిక వసతులు చక్కగా వున్నాయన్నారు. గ్రామంలో బాలికలకు పదవ తరగతి పూర్తవగానే చదువు మాన్పించి పెళ్ళిళ్ళు చేస్తున్నట్టు గుర్తించామన్న ట్రైనీ ఐఏఎస్‌లు దూర ప్రాంత పాఠశాలలకు గ్రామం నుండి రవాణా సౌకర్యం కల్పించాల్సిన అవసరం వుందన్నారు.

శిక్షణలో వున్న ఐఏఎస్ అధికారులు అర్పిత్‌గుప్తా, హర్‌కీరత్‌సింగ్, పంకజ్‌యాదవ్, సమీక్షరత్నేష్‌చంద్‌జైన్, సోనంటాబ్గే, సౌమ్యరంజన్‌ప్రధాన్‌లు ఊటుకూరులో తమ అనుభవాలను ఈ సందర్భంగా జిల్లా అధికారులకు తెలియజేశారు. కాగా ఈ కార్యక్రమంలో డిఆర్వో వెంకటనారాయణమ్మ, డిఆర్‌డిఏ పీడీ కేవీసాంబశివారెడ్డి, డిఎంహెచ్‌ఓ డాక్టర్ పెంచలయ్య, డిపిఓ ధనలక్ష్మి, ట్రాన్స్‌కో ఎస్‌ఈ విజయ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయశాఖ జేడీ సుధాకర్‌రాజు, సమగ్రశిక్ష ఏపీడీ ఉషారాణి, డిఈఓ రమేష్, దివ్యాంగుల సంక్షేమశాఖ ఏడి నాగరాజకుమారి, ఐసీడీఎస్ పీడీ ఉమామహేశ్వరిలు పాల్గొన్నారు.

# బకాయిలు చెల్లించండి.. ధృవపత్రాలు పొందండి

## ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు

**సచివాలయం, అక్టోబర్01, ప్రభాతవార్త:** బకాయిలు చెల్లించడండి.. ధ్రువపత్రాలు సొంతం చేసుకోండి అంటూ ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యంతో ఇంజనీరింగ్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాలుగేళ్ల పూర్తి చేసి ఉత్తీర్ణులైనప్పటికీ కోర్సుకు సంబంధించి పూర్తి బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోవడంతో సర్టిఫికేట్లు సొంతం చేసుకోలేకపోతున్నారు. ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు పొందినప్పటికి ఉన్నత చదువులకు వెళ్లాలనుకునే వారికి దీంతో తీవ్రమైన తలనొప్పిగా మారింది. మూడో ఏడాది 2020-21కు సంబంధించి ఒక విడత, 2022-23కు సంబంధించి మరో విడత బకాయిలు ఉండడంతో యాజమాన్యాలు ధృవపత్రాలను ఇవ్వలేమంటున్నారు. ఉద్యోగాల్లో చేరినప్పటికి ధ్రువపత్రాలు సత్వరమే అందించాలని ఆయా కార్పోరేట్ ఉద్యోగ సంస్థలు విద్యార్థులను ఒత్తిడి చేస్తున్నాయి. మరో కొందరు ఉన్నత చదువులకు వెళ్లేందుకు అర్హతలు సాధించి సర్టిఫికెట్లు లేక తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. కొన్ని ఉద్యోగ సంస్థలు సర్టిఫికెట్లు అందించలేకపోతే ఉద్యోగాలు వదిలేసుకోవాలంటూ హుకుం జారీ చేస్తున్నట్లు విద్యార్థులు వాపోతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు అంత బకాయిలు చెల్లించాలంటే ఎలా సాధ్యమంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాల్సిన బకాయిలు చెల్లించి విద్యార్థుల జీవితాలను వెలుగు నింపాలని కోరుతున్నారు.

# గొంతుకోసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన వీఆర్ఎ

**నెక్కొండ, అక్టోబర్ 01, ప్రభాతవార్త:** వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలంటూ గత 69 రోజులుగా రిలే దీక్షలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్ నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో మనస్థాపానికి గురైన మండలంలోని దీక్షకుంట్ల గ్రామ వీఆర్ఏల మహమ్మద్ ఖాసీం శనివారం రిలే దీక్ష శిభిరం వద్ద బ్లేడ్‌తో గొంతుకోసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడినాడు. వెంటనే స్పందించిన వీఆర్ ఏలు ఖాసీం చర్యలను అడ్డు కొని చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరళించారు. 69 రోజుల నుండి రిలే దీక్షలు చేస్తున్న వీఆర్ఏల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం



నుండి ఏ మాత్రం స్పందన లేదని, రిలే దీక్షల కారణంగా వీఆర్ఏలను కుటుంబాల పోషణ కష్టంగా మారిందని తన ఆత్మహత్యతోటైన ముఖ్యమంత్రి స్పందిస్తాడనే ఉద్దేశంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఖాసీం చెప్పారు. ఇటీవలనే కరోనా జబ్బుల నుండి బయటపడిన తనకు కరోనా కారణంగా చికిత్సకు రెండు లక్షల రూపాయలు అప్పు కాగా చాలి చాలని జీతాల కారణంగా అప్పులు మరింత పెరగడం, అప్పులు ఇచ్చిన వారి నుండి తీర్చమంటూ వత్తిళ్ల పెరిగాయంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఏల పేస్కల్ చేయని కారణంగా వీఆర్ఏల ఆర్థిక పరిస్థితి దారుణంగా తయారైందన్నారు. తాను ఆత్మహత్య చేసుకొనుటకు క్రిమీసంహారక మందు కొనుటకు డబులు లేకపోగా అప్పుకూడా పుట్టకపోవడంతో బ్లేడ్‌తో గొంతు కోసుకున్నట్లు ఖాసీం విలపిస్తూ చెప్పారు.

తన చావుతోటైనా వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం పరిష ్కరిస్తుందన్న ఉద్దేశంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. వీఆర్ఏ ఆరోగ్య పరిస్థితిని ఎస్ఐ సీమాపర్వీన్ ఆసుపత్రిక డాక్టర్ ప్రార్థను అడిగి తెలుసుకోగా ప్రమాదం ఏమి లేదని చెప్పారు. వీఆర్ఏ ఖాసీంకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

# రబీ నుండి నూతన పద్ధతులతో ధాన్యం సేకరణ

## పౌరసరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీరపాండ్యన్

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో జరుగనున్న ధాన్యం సేకరణకు సంబంధించి నూతన పద్దతులు అవలంబించేందుకు అవసరమైన విధివిధానాలు రూపొందిస్తున్నట్టు రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ వైస్‌చైర్మన్-మేనేజింగ్ డైరక్టర్ వీరప్యాండన్ పేర్కొన్నారు. 2022-23 ఖరీఫ్ సీజన్‌లో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో చేయాల్సిన ధాన్యం సేకరణపై ఆయన రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ కమీషనర్ అరుణ్‌కుమార్‌తో కలిసి శనివారం నెల్లూరు కలెక్టరేట్ ఆవరణంలోని తిక్కన ప్రాంగణంలో ఆయాశాఖల అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా అరుణ్‌ప్యాండన్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ నుండి నూతన పద్దతులతో ధాన్యం సేకరణ జరుపనున్నామన్నారు. ఇందుకు అవసరమైన విధివిధానాలను రూపొందిస్తున్నట్లు పేర్కొన్న ఆయన రైతుభరోసాకేంద్రాలకు అనుసంధానంగా రైతులకు మేలు జరిగేలా ధాన్యం సేకరణలో టెక్నికల్ అసిస్టెంట్, రూట్ అసిస్టెంట్‌లను నియమిస్తున్నామన్నారు. ధాన్యం సేకరణకు అవసరమైతే సచివాలయ సిబ్బంది సేవలను కూడా వినియోగించుకుంటామన్న ఆయన ధాన్యం నాణ్యత పరిశీలన జరిపి తూకం వేసి సంబంధిత కాపీని సంబంధిత రైతులకు కూడా అందజేస్తామన్నారు.

**రబీలో ఉత్పన్నమైన సమస్యలు రాకుండా చర్యలు : అరుణ్‌కుమార్ :** సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ కమీషనర్ అరుణ్‌కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం సేకరణకు సంబంధించి రబీలో ఉత్పన్నమైన సమస్యలు పునరావృతం కాకుండా ఖరీఫ్ సీజన్‌లో పటిష్టమైన ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి అనేక చర్యలు తీసుకుంటున్నారన్న ఆయన వాటిని క్షేత్రస్థాయిలో అమలుచేయాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. కాగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణకు సమయం తక్కువ వున్నందున రబీ సీజన్‌లో ఎదుర్కొన్న సమస్యలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, జిల్లా పౌరసరఫరాలసంస్థ మేనేజర్ పద్మ, మార్కెటింగ్ ఏడి అనితకుమారి, జిల్లా వ్యవ సాయశాఖ జేడీ సుధాకర్‌రాజు, నెల్లూరు ఆర్‌డిఓ మలోల, ఆత్మకూరు ఆర్‌డిఓ కరుణకుమారి, సహాయ పౌరపరాలశాఖాధికారులైన రవి, పుల్లయ్యలతోపాటు అందరు సివిల్‌సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

# పెళ్లి కానుకపై ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలు, ప్రకటనలు

## తెలుగు డ్వాక్రా, అంగన్‌వాడీ సాధికార కమిటి రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత

**జగ్గయ్యపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి 40 నెలలుగా పెళ్ళి కానుకల పథకాన్ని నిర్వీర్యంచేసి నేడు పథకాన్ని వైఎస్ఆర్ పెండ్లి కానుకగా మారుస్తూ అర్థంలేని నిబంధనలతో పిచ్చి ప్రకటనలు చేస్తూ కట్టుకథలతో గోబెల్స్ ప్రచారం తల బెట్టారని రాష్ట్ర టిడిపి అంగన్‌వాడి విభాగ అధ్యక్షురాలు ఆచంట



సునీత మండిపడ్డారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల్లో దాదాపు 2 లక్షల వరకు పెండ్లి కానుక పథకానికి దరఖాస్తులు వస్తే ఒక్కరికి కూడా ఒక్క రూపాయి అందించలేదన్నారు. ఈవిషయాన్ని వారి అధికారిక వెబ్‌సైట్లలోనే స్పష్టంచేశారన్నారు. ఇప్పుడు ఏదో చేసేశాం, ఎంతో ఇచ్చేశాం అంటూ ప్రచారం చేసుకోవటం సిగ్గుచేటన్నారు. వైఎస్ఆర్ పెళ్ళి కానుకగా 2019లోనే సెప్టెంబర్ 19వ తేదీన జీవో నెం.105 జారీచేశారన్నారు. 2020 నవంబర్ 11వ తేదీన విజయవాడలో నిర్వహించిన అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమంలో పెండింగ్‌లోవున్న దరఖాస్తుల్ని కూడా పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారన్నారు. 2021 జనవరిలో అర ్హతలను నిర్ధారించారని, పెళ్ళి కానుక అమలుచేయాలంటూ మైనార్టీ హక్కుల పరిరక్షణ కమిటి నేత షిబ్లీ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేస్తే ప్రభుత్వం తమ వద్ద నిధుల్లేవని అందువల్ల నిలిపివేసినట్లు న్యాయవాది ద్వారా కోర్టుకు వివరించారన్నారు. అలాంటి జగన్మోహనరెడ్డి నేడు కళ్యాణమస్తు, షాదీ తోఫా పేరుతో భారీ ప్రకటన ఇవ్వటం ప్రచారం హోరెత్తించటం చూస్తే ఎలా నవ్వాలో అర్థంకాని పరిస్థితి నెలకుందని ఎద్దేవాచేశారు.

# తక్షణం బిపి మండల్ విగ్రహ ప్రతిష్ఠాపన చేపట్టాలి

## రైల్వే ఒబిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ డిమాండ్



**విజయవాడ, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** గుంటూరులో తక్షణం బిపి మండల్ విగ్రహ ప్రతిష్టాపనను చేపట్టాలని రైల్వే ఎంప్లాయిస్ ఓబిసి అసోసియేషన్ డిమాండ్ చేసింది. శనివారం విజయవాడలో జరిగిన మీడియా సమావేశంలో రైల్వే ఎంప్లాయిస్ ఓబిసి అసోసియేషన్ సౌత్‌సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి బివిఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ గుంటూరు నగరంలో బిసిలకు ఆరాధ్య దైవమైన బిపి మండల్ విగ్రహ ప్రతిష్టాపనకోసం నిర్మించిన స్థూపాన్ని పునర్నిర్మించి అదే చోట మండల్ విగ్రహాన్ని ప్రతిష్టాపించాలని డిమాండ్ చేశారు. ఈ దాడి బిసిలపై ఇది దాడిచేసినట్లేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజధానిలో ముఖ్య కూడలిలో మండల్ స్మృతి వనం నిర్మించాలని, ప్రతి జిల్లా కేంద్రంలోనూ బిపి మండల్ విగ్రహాన్ని నిర్మించాలని, బిపి మండల్‌కు భారతరత్న సిఫార్సు చేస్తూ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేయాలని తమ సమావేశంలో తీర్మానాలను తెలిపారు. ఇకపై బిసిలపై ఇటువంటి దాడులు జరగకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సూచించారు. కార్యక్రమంలో వర్క్‌షాప్ డివిజనల్ ప్రెసిడెంట్ ఎల్ఎస్ఆర్‌కె ప్రసాద్ పాల్గొని సమన్వయం చేయగా, జోనల్ వైస్ ప్రెసిడెంట్ కెఎంకెవి ప్రసాద్, జోనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ డివి గురునాథ్, విజయవాడ డివిజనల్ సెక్రటరి ఎస్ అర్జునరావు, పలు బ్రాంచిలకు చెందిన నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# వివాహేతర సంబంధానికి అడ్డుఅని భర్తనే హతమార్చిన భార్య!

## - హత్యకు ఐదు లక్షల సుపారీబేరం..

## - భార్య.. ప్రియుడు సహా ఆరుమంది అరెస్ట్

**కుప్పం, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** అక్రమ సంబంధంకు తన భర్త అడ్డుగా ఉన్నాడని భావించిన భార్య ప్రియుడితో కలసి కుట్ర పన్ని భర్తను హత్య చేయించింది. ఈ కేసులో మృతుడి భార్య, ప్రియుడు, మరో నలుగురు యువకులను అరెస్ట్ చేసినట్లు పలమనేరు డిఎస్పీ గంగయ్య, అర్బన్ సిఐ శ్రీధర్ తెలిపారు. శనివారం కుప్పం పిఎస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కుప్పం మండలం గరిగచీనేపల్లికి చెందిన హరీష్‌కుమార్ (30), స్నేహ (24) భార్యభర్తలు.హరీష్‌కుమార్ హైదరాబాదులో గ్రానైట్ పనికి వెళ్లి ఇంటికి వస్తుండేవాడు. కాగా గతనెల 25వతేది నుంచి తన భర్త హరీష్‌కుమార్ కన్పించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేసిందన్నారు. ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా 28వతేది మండలంలోని కృష్ణాపురం అటవీ ప్రాంతంలో ఓ మృతదేహం పడి ఉండగా అది హరీష్ కుమార్‌దేనని నిర్ధారించారు. దీంతో అర్బన్ సిఐ శ్రీధర్ కేసు కూపీ లాగారు. 24 గంటల్లోనే హత్యకేసును ఛేదించినట్లు తెలిపారు.

# రూ.1.20 కోట్లు విలువ చేసే ఎర్ర చందనం దుంగలు స్వాధీనం

## రూ.30 లక్షల వాహనాలు సీజ్, 8 మంది ఎర్రస్మగ్లర్లు అరెస్టు: ఎస్పీ రిశాంత్‌రెడ్డి

**చిత్తూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** చిత్తూరు ఈస్ట్ సర్కిల్ పోలీసులు సోమవారం తెల్లవారుజాము 1.20 కోట్ల రూపాయల విలువైన 122 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకొని 8 మంది ఎర్రస్మగ్లర్లను అరెస్టు చేసి వారి నుండి 30 లక్షల రూపాయల విలువైన ఒక ఈచర్ లారీ, రెండు కార్లు, ఒక ద్విచక్రవాహనంను స్వాధీనం చేసుకొన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్పీ రిశాంత్‌రెడ్డి శనివారం చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో విలేకరులకు వివరించారు. చిత్తూరు ఈస్ట్ సర్కిల్ పోలీసులకు ఎర్రచందనం అక్రమ రవాణాపై చిత్తూరు నగర డిఎస్పీ సుధాకర్‌రెడ్డికి పక్కా సమాచారం అందడంతో చిత్తూరు ఈస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మద్దయ్యచ్చారి, చిత్తూరు తాలుకా ఎస్ఐ రామకృష్ణ, ఎన్ఆర్‌పేట ఎస్ఐ యు.ప్రతాప్‌రెడ్డిలు సిబ్బందితో కలిసి శనివారం ఉదయం 6 గంటలకు మురకంబట్టు-చెర్లోపల్లి రోడ్డులో హయాత్ జ్యూస్ ఫ్యాక్టరీ ఎదురుగా వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో మురకంబట్టు వైపు నుండి వస్తున్న ఒక ఈచర్ వాహనంను పోలీసులు తనిఖీ చేయగా అందులో పోలీసులకు భారీగా అక్రమంగా రవాణా చేస్తున్న ఎర్రచందనం దుంగలు కన్పించాయి. ఈ మేరకు పోలీసులు డ్రైవర్ గజేంద్రను అదుపులోకి తీసుకోవడంతో పాటు ఈ వాహనంకు పైలెట్ వాహనాలుగా వస్తున్న రెండు కార్లు, ఒక ద్విచక్రవాహనంను స్వాధీనం చేసుకొని అందులోని వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో డ్రైవర్‌గా పట్టుబడిన గజేంద్ర గంగాధరనెల్లూరు మండలం ఠాణా చెక్‌పోస్టు ఎన్టీఆర్ కాలనీకి చెందిన వాడు. ఇతనిపై ఇది వరకు నాలుగు అక్రమ ఎర్రచందనం రవాణా కేసులు వుండి ఇతను జైలుకు కూడా వెళ్ళి వచ్చాడు. అలాగే ఈ కేసులో యాదమరి మండలం కాశిరాళ్ళ గ్రామంకు చెందిన కెవి కిషోర్‌కుమార్(37), యాదమరి మండలం కమ్మరాయనిమిట్ట గ్రామంకు చెదిన ఎం.శివరామ్(36), చిత్తూరు కట్టమంచి వినాయకగుడి వీధికి చెందిన



బి.నాగరాజు(39), తవణంపల్లి మండలం అరగొండకు చెందిన ఎస్.హరీష్ అలియాస్ అజిత్(22), యాదమరి మండలం కాశిరాళ్ళ మంగళపల్లికి చెందిన టి.జనార్ధన్(20), చిత్తూరు తోటపాళ్యం నీవానది వీధికి చెందిన ఎం.లోకేష్(35), చిత్తూరు తోటపాళ్యం గాంధీరోడ్డు ఎక్స్‌టెన్షన్‌కు చెందిన ఎ.అరవింద్(33)లను పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్పీ రిశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కేసులో మరొక ప్రధాన నిందితుడు తమిళనాడు వేలూరు జిల్లా తన్నియంబాడికి చెందిన తంజి పరారీలో వున్నాడని ఇతనిపై చిత్తూరు ఉమ్మడి జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో 24 ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులు వున్నాయని ఇతను పం ారీలో వున్నాడని ఎస్పీ పేర్కొన్నారు.

పోలీసుల విచారణలో వీరు తిరుమల, తిరుపతి శేషాచలం అడవుల నుండి అక్రమంగా ఎర్రచందనం చెట్లను నరికి తమిళనాడుకు అక్రమ రవాణా చేసి భారీగా డబ్బులు ఆర్జించేవారన్నారు.

# వైఎస్ జగన్ బిసిల ద్రోహి :టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్


**జగ్గయ్యపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త** ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనో ్మహనరెడ్డి నియంతృత్వ పరిపాలన పరాకాష్టకు చేరుకుందని, బిసిల ద్రోహిగా తనను తాను నిరూపించుకున్నారని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మండిపడ్డారు. బిసి కమిషనర్ రెండవ ఛైర్మన్, ప్రముఖ బిసి జాతీయ నేత బిపి మండల్ విగ్రహాన్ని గుంటూరులో ఏర్పాటుచేసేందుకు అన్ని పార్టీలు, వైసిపి తరపున ప్రజాప్రతినిధులు కూడా పాల్గొని శంకుస్థాపన చేసిన దిమ్మె నిర్మాణాన్ని గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రాత్రికి రాత్రి ధ్వంసం చేయటంబట్టి ఈప్రభుత్వ తీరుతెన్నులను రాష్ట్ర ప్రజలు, బిసిలు గ్రహించారన్నారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని, తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈసందర్భంగా నలుపురంగు రిబ్బన్లతో జరిగిన సంఘటనను ఖండిస్తూ శనివారం జగ్గయ్యపేటలోని మహాత్మా జ్యోతీరావు, సావిత్రిపూలే దంపతుల విగ్రహానికి పూలమాలలు అలంకరించి బిసి నాయకులతో కలిసి నిరసన వ్యక్తంచేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలను హైవేలపై, ప్రభుత్వ స్థలాల్లో వైసిపి నాయకులు ప్రతిష్టించినా తప్పులేదని, బిసిల ఆరాధ్యదైవమైన బిపి మండల విగ్రహ ప్రతిష్టకు సహకరిస్తున్నట్లు నమ్మబలికి తుదకు శంకుస్థాపన దిమ్మెను కూల్చివేయటం అనైతికమన్నారు. బిసిలకు అండగా ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ మాత్రమే నిలుస్తుందన్నారు. ఎన్‌టిఆర్, చంద్రబాబునాయుడు బిసిల అభ్యున్నతికి చేసిన కృషి మరెవ్వరూ చెయ్యలేదన్నారు. నియోజకవర్గ బిసి మహిళా విభాగం అధ్యక్షురాలు కన్నెబోయిన రామలక్షి ్మ బిసిలను అలక్ష ్యంచేసే పార్టీలు అంతరించిపోవటం తథ్యమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకోవాలని హితవు పలికారు.



కార్యక్రమంలో టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, యలమంచిలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి రమేష్, ధూళిపాళ్ళ లక్ష ్మణరావు, కానూరి కిషోర్, రావూరి శ్రీనివాసరావు, గద్దం హుస్సేన్, ఆవుల రామారావు, పితాని శ్రీనాథ్, ఎం కోటేశ్వరరావు, కౌన్సిలర్లు పేరం సోదేశ్వరరరావు, గొట్టి నాగరాజు, ఇర్రి నరసింహారావు, నాయకులు కొర్రకూటి సైదులు, దేవరకొండ ఆనంద్, గెల్లా వైకుంఠేశ్వరరావు, కేళీ నాగేశ్వరరావు, పెనుమచ్చ వర్మ, షేక్ ఇంతియాజ్, ఆవుల నాని, ఈగ వెంకటేశ్వరరావు, మొగిలి హరి, ఝధూపాటి నరసింహారావు, తమ్మిసెట్టి నరసింహారావు తదితరులుపాల్గొన్నారు. కాగా అన్న క్యాంటీన్‌లో 79వ రోజు శనివారం శ్రీరాం రాజగోపాల్ వితరణతో పేదలకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

# శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

## హైకోర్టు సిజె జస్టిస్ మిశ్ర



**తిరుమల,అక్టోబర్ 01 ప్రభాతవార్తప్రతినిధి:** పెరటాసి మాసం శనివారం ఉదయం కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌మిశ్ర దర్శించుకున్నారు. శనివారం వేకువజామున విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌మిశ్ర ఆలయం వద్దకు చేరుకోగానే టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికారు. ఆలయంలో ధ్వజస్తంభం మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని, ఆశీస్సులందుకున్నారు. వేంకటేశ్వరస్వామి కరుణా కటాక్షాలతో ప్రజలు సుఖసంతోషాలతో వుండాలని ప్రార్థిం చినట్లు తెలిపారు. అనంతరం రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదా శీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఓ ధర్మారెడ్డి శ్రీవారి ప్రసాదాలను,చిత్ర పటాన్ని అందించారు.

# ఈ నెల 4 నుంచి నాలుగు రాష్ట్రాల్లో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు

## - ప్రతిచోటా అంతరిక్ష ప్రయోగాల ఉపయోగాల ప్రదర్శన
## - చిన్నారులకు పోటీలు - షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 1 ప్రభాతవార్త:** ఆరేళ్ల తర్వాత మళ్లీ ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పేర్కొన్నారు. ఈ నెల 4 నుంచి 10 వరకు నాలుగు రాష్ట్రాలలో ఈ వారోత్సవాలను జరుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. శనివారం అంతరిక్ష వారోత్సవాల గురించి ఇస్రో విజయాలను ప్రచారం చేస్తూ రూపొందిస్తున్న కార్యక్రమాలను విడుదల చేశారు. 1957 అక్టోబర్ 4న మొదటి ఉపగ్రహం స్పుత్నిక్-1ను ప్రయోగించడం... ఆ తర్వాత పదేళ్లకు 1967 అక్టోబర్ 10న ఐక్యరాజ్యసమితిలో అంతరిక్ష ప్రయోగాలను కేవలం శాంతి, అభివృద్ధి ప్రయోజనాలకే ఉపయోగించాలని తీర్మానించడం... ఈ రెండు ముఖ్య ఘటనలను కలుపుకొని అక్టోబర్ 4-10 తేదీల మధ్య ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా అంతరిక్ష వారోత్సవాలు జరుపుతున్నారు. గత రెండేళ్లుగా కొవిడ్ కారణంగా ఒకసారి ఆన్‌లైన్‌లోనూ, మరోసారి కేవలం షార్ కేంద్రానికే పరిమితం చేస్తూ ఈ వారోత్సవాలు జరిపారు. ఈ సారి అంతరిక్షం స్థిరత్వం అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్‌తో పాటు తమిళనాడు, పుదుచ్చేరి, ఒడిసా రాష్ట్రాలలో ఈ వారోత్సవాలు జరుపుతున్నారు. షార్ కేంద్రంలోని శాస్త్రవేత్తలు, అధికారుల ఆధ్వర్యంలో అన్నిచోట్లా వారోత్సవాలు జరపడానికి ఏర్పాట్లు సిద్ధమవుతున్నాయి. ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడానికి ఇప్పటికే రాకెట్ నమూనాలు, ఉపగ్రహాల పోస్టర్లు, వ్యోమగాముల నమూనాలతో ఏర్పాట్లు పూర్తి చేశారు. వీటన్నింటినీ ఆయాచోట్లకు తరలిస్తున్నారు.



వారోత్సవ కార్యక్రమాల వివరాలు ఇవే ఈ నెల 4న శ్రీహరికోటలోని ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంలో ఈ అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభిస్తున్నారు. దక్షిణాదికి చెందిన ఒక గవర్నర్ ఈ ఉత్సవాలకు వస్తారని తెలుస్తోంది. 4 నుంచి 10వ తేదీ వరకు తిరుపతి జిల్లాలోని శ్రీహరి కోట, సూళ్లూరు పేట, తిరుచానూరు, రంగంపేట, శ్రీసిటీ లలో వారోత్సవాలను నిర్వహించి అంతరిక్ష ప్రయోగాల గురించి వివరిస్తారు. ఏపీలోని విజయనగరం, సత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఎస్‌ఐటీఏఎంఎస్ కళాశాలలోనూ, గుంటూరులోని చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ సీఐఈటీ కళాశాలలోనూ, పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ ఐహెచ్‌ఎల్ కళాశాలలోనూ ఈ సారి అంతరిక్ష వారోత్సవాలు జరుపుతున్నారు. తమిళనాడుకు చెందిన వేలూరులోని వేలూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్), చెన్నైలోని హిందూస్తాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (హిట్స్), పుదుచ్చేరి కరైకల్‌లోని కరైకల్ స్పోర్ట్స్ స్టేడియంలోనూ, ఒరిస్సాకు చెందిన కటక్‌లోని రావెన్‌షా యూనివర్శిటీలోనూ అంతరిక్ష వారోత్సవాలు జరుపుతున్నట్లు వివరించారు. ఆయాచోట్ల విద్యార్థులకు క్విజ్, డ్రాయింగ్ వంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపిక చేసిన ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన పలువురిలో అంతరిక్ష పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి ఈ పోటీలు జరుపుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా అంతరిక్ష విజయాలను సామాన్యుల చెంతకు తీసుకెళ్లే లక్ష్యంతోనే భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు షార్ డైరెక్టర్ రాజరాజన్ వివరించారు. వాతావరణం అనుకూలిస్తే ఈ నెల 10న షార్ కేంద్రానికి వచ్చే వీక్షకుల కోసం సౌండింగ్ రాకెట్ ప్రయోగాన్ని కూడా జరపడానికి ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు.



# విజయవాడ నగరానికి జాతీయ స్థాయిలో క్లీన్ స్టేట్ క్యాపిటల్ క్యాటగిరిలో 5వ ర్యాంకు

## స్టేట్ క్యాపిటల్ క్యాటగిరిలో మొదటి ర్యాంకు - కేంద్ర మంత్రి చేతుల మీదుగా అవార్డును అందుకున్న మంత్రి ఆదిమూలపు, మేయర్ భాగ్యలక్ష్మి, కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లు

**విజయవాడ,అక్టోబరు 1,ప్రభాతవార్త** స్వచ్ఛ సర్వేక్షణ్ 2022 క్రింద 'పరిశుభ్రత నగరాల' క్యాటగిరిలో దేశం లోని అన్ని నగరాల్లో విజయవాడ నగరం 5వ స్థానాన్ని కైవసం చేసుకుంది. స్టేట్ క్యాపిటల్ క్యాటగిరిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అదనపు కమీషనర్(ప్రాజెక్ట్స్)కెవి సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. రత్నావళిలతో కలిసి గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. అంతేకాక విజయవాడ నగరం డోర్ టు డోర్ కలెక్షన్, రోడ్ల పరిశుభ్రత, పబ్లిక్ టాయిలెట్స్, మార్కెట్ ఏరియాస్, రెసిడెన్షియల్ ఏరియాస్, డ్రైన్ల నిర్వహణ, చెత్త రహిత నగరంగా ఉండటం, పబ్లిక్ గ్రీవియన్స్ అండ్ రిడ్రెసల్స్ (ఫిర్యాదుకు సత్వర పరిష్కారాలు), సిటీ బ్యూటిఫికేషన్, నగరాల పారిశుద్ధ్య స్థితి తదితర క్యాటగిరిలలో విజయవాడ నగరం ఈ అవార్డును సాధించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విజయం సాధించడంలో తమ సహాయాన్ని అందించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ వర్కర్లు, వార్డు శానిటేషన్ సెక్రటరీలు, శానిటరీ ఇనస్పెక్టర్లు, సూపర్‌వైజర్లు, హెల్త్ ఆఫీసర్లు ఇతర అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియచేస్తూ, ఈ గొప్ప కార్యంలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందని, విజయవాడ నగరానికి గర్వకారణమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. నగరపాలక సంస్థ టీమ్ వర్క్ ఫలితమే ఈ అవార్డులను సాధించడం అనే విషయంలో ఎటువంటి సందేహం లేదని, నగర పౌరులు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వినయపూర్వకమైన సహకారాన్ని అందించి ప్రజల భాగస్వామ్యంతో ఈ అవార్డులను సాధించడం వారి మద్దతు లేకుండా సాధ్యం కాదని పేర్కొన్నారు.

# క్రీడల్లో రాణించే యువతకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది

## - ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

## జాతీయస్థాయి ఈతల పోటీల్లో 44 పతకాలతో రికార్డు సృష్టించిన స్విమ్మర్లకు అభినందన

**జగ్గయ్యపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** క్రీడల్లో విశేష ప్రతిభ ప్రదర్శించి రాష్ట్రానికి, దేశానికి ఖ్యాతి సమపార్జింపజేసే యువతకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, జాతీయ స్థాయి ఈతల పోటీల్లో మరోసారి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ క్రీడాకారులు కొత్త రికార్డు సృష్టిస్తూ 44 పతకాలు సాధించటం ప్రశంసనీయమని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని మున్సిపల్ ఉక్కు కళావేదికలో శుక్రవారం రాత్రి పొద్దుపోయేవరకు జరిగిన విజేతల అభినందన సభకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన ప్రభుత్వవిప్ ఉదయభాను, మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో సెప్టెంబర్ 17, 18, 19 తేదీల్లో జరిగిన సంయుక్త భారతి కేల్ ఫౌండేషన్ జాతీయ ఈతల పోటీల విజేతలను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ ఖ్యాతిని ఇనుమడింపజేస్తూ 13 మంది స్విమ్మర్లు ఈతతోపాటు అథెల్‌టిక్స్‌లో కూడా పాల్గొని 30 స్వర్ణం, 13 రజితం, 1 కాంశ్య పతకాలు సాధించటం అద్వితీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ప్రాధాన్యతనిస్తుదన్నారు. క్రీడలవలన ఆరోగ్యంతో యువతకు మంచి ఉద్యోగాలు వచ్చే అవకాశాలున్నాయన్నారు. నవంబర్ 15 నుండి జరిగే అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనగోరే క్రీడాకారులకు తన వంతు పూర్తి సహాయ, సహకారాలను అందిస్తానన్నారు. ఈసందర్భంగా స్విమ్మింగ్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మీ లను ప్రత్యేకంగా అభినందించారు. విజేతలు పొట్టాబత్తిన లక్ష్మి, ఏనుగుల సీతరావమ్మ, పరిణం రమాదేవి, కలాలి నాగఅరుణకుమారి, జి మోహన్‌బాబు, పి పాండురంగారావు, చిట్యాల మోహనరావు, కె నరేష్, పి సందీప్, యంద్రాతి రామారావు, టి తిరుపతిరావు, ఎన్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, బాలుడు కె నాగ జ్వలిత్‌లను సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు డాక్టర్ బొజ్జా సౌమ్య, ఆకుల



శ్రీకాంత్ (బాజి), ఆవాల భవానీప్రసాదు, ఆల్ ఇండియా స్విమ్మింగ్ ఫెడరేషన్ సెక్రటరీ లక్ష్మీనారాయణరెడ్డి, డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, స్విమ్మర్స్ కో-కన్వినర్, సీనియర్ జర్నలిస్ట్ యలదండి శ్రీనివాసరావు, కార్యదర్శి కలాలి నరేష్, డ్రీమర్స్ స్విమ్మర్స్ ఇండోర్ టోర్ని ఆర్గనైజర్ ఏ కళ్యాణ్, కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాసరావు, మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి, కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రామయ్య, మాజీ కౌన్సిలర్ షేక్ జాన్‌పాషా, పొట్టాబత్తిన కృష్ణమూర్తి, సత్యనారాయణ తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు. సభలో విప్ ఉదయభానుతోపాటు అతిధులను స్విమ్మర్లు గౌరవిస్తూ సత్కరించారు.

# మహాత్ముడి జీవితం అన్ని కాలాలకూ ఆదర్శనీయం

## జయంతి సందర్భంగా సిఎం కెసిఆర్ ఘననివాళి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 1:** హక్కుల సాధన కోసం ముందు ప్రార్థించడం, అభ్యర్థించడం, ఆ తర్వాత నిరసన ప్రకటించి ఉద్యమించడం అనే ప్రజాస్వామిక పంథా ద్వారా, దేశ ప్రజలను దేశ స్వాతంత్ర్యోద్యమంలో లక్ష్య సాధన దిశగా కార్యోన్ముఖులను చేసిన జాతిపిత మహాత్మాగాంధీ జీవితం అందరికీ అన్ని కాలాలకూ ఆదర్శనీయమైనదని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. మహాత్మాగాంధీ జయంతి (అక్టోబర్ 2) సందర్భంగా సిఎం కెసిఆర్ ఆయ నకు ఘన నివాళులర్పించారు. గాంధీజి జాతికి అందించిన స్ఫూర్తిని సిఎం కెసిఆర్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా అహింసా, సత్యాగ్రహమనే సిద్ధాంతాలను ఆచరించి విజయం సాధించి చూపటం ద్వారా ప్రపంచానికి సరికొత్త పోరుబాటను మహాత్మాగాంధీ పరిచయం చేశారని సిఎం అన్నారు. గాంధీ ఆచరించిన బాటలో పయనించిన ఎన్నో దేశాలు బానిసత్వం నుంచి విముక్తి పొందాయని తెలిపారు. భారత దేశాన్ని గాంధీ పుట్టిన దేశంగా చెప్పుకునే స్థాయి కలిగిన మహాపురుషుడు మహాత్మాగాంధీ అని సిఎం పేర్కొన్నారు. గాంధీజీ స్ఫూర్తితో శాంతియుత మార్గంలో ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా సిఎం కెసి ఆర్ గుర్తు చేసుకున్నారు. సత్యమేవ జయతే... సూక్తిని అనుసరిస్తూ అంతిమ విజయం సత్యానిదే అని చాటి చెప్పిన మహాత్మాగాంధీ జీవితం నేటి తరానికి స్ఫూర్తి దాయకమని సిఎం అన్నారు. 'గుంపులో ఒకరిగా ఉండటం తేలికే కానీ ఒంటరిగా నిలబడడానికి ధైర్యం కావాలి' అన్న మహాత్మాగాంధీ మాటలే ప్రేరణగా తెలంగాణ రాష్ట్రం హక్కుల సాధన కోసం ముందడుగు వేస్తున్నదని సిఎం కెసిఆర్ అన్నారు.

# విదేశాల్లోనూ తెలంగాణ బతుకమ్మ

## ఏడుపాయల అభ్యున్నతికి సహకారం.. అక్కడ బోనమెత్తిన ఎమ్మెల్సీ కవిత

**పాపన్నపేట, అక్టోబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణ సాంప్రదాయానికి చిహ్నంగా కొనసాగుతున్న బతుకమ్మ సంబరాలను ప్రపంచ దేశాలు చేసుకుంటున్నాయని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్., మాజీ మంత్రి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయంలో కొన సాగుతున్న దేవిశరన్నవరాత్రి ఉత్స వాల్లో పాల్గొనేందుకు వచ్చిన ప్రముఖులను ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ప్రధాన ఆల యంలో అర్చకులు వేద మంత్రాలు పఠిస్తుండగా కవిత, సునీతా లక్ష్మారెడ్డి, పద్మాదేవేందర్‌రెడ్డిల ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రముఖు లకు ఆశీర్వచనాలు అందచేసి తీర్థప్రసాదాలు అందచేశారు. ఉత్సవాలను పురష్కరించుకుని ఆలయ ఆవరణలోని గోకల్ షెడ్ నుంచి సాంస్కృతిక కళాకారలు ఆటలు ఆడుతూ పాటడు పాడుతూ ముందుకు సాగగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు బోనమెత్తుకుని అమ్మవారి సనినదికి చేరుకుని దుర్గమ్మకు సమర్పించారు. ఈ సందర్భంగా కవిత, సునితా లక్ష్మారెడ్డి, పద్మా దేవేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాకే ప్రజలు పండగలను ఆనందోత్సవాలతో, సాంప్రదాయ బద్ధంగా జరుపుకుంటున్నారని గుర్తు చేశారు.



ఏడుపాయల ప్రధాన ఆలయంలో ఎమ్మెల్యే, చైర్మన్‌లతో కలిసి పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ కవిత

# రాహుల్‌గాంధీ పాదయాత్రకు అనుమతి, బందోబస్తు కల్పించండి

## డిజిపి మహేందర్‌రెడ్డిని కోరిన పిసిసి చీఫ్ రేవంత్, సిఎల్పీ నేత భట్టి

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రారంభించి యాత్ర అక్టోబరు 24న తెలంగాణాకు రానుంది. ఈనేపథ్యంలో తెలంగాణలో రాహుల్‌గాంధీ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని టిపిసిసిస అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నేత భట్టి విక్రమార్కలు డిజిపి మహేందర్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు శనివారం డిజిపిని కలిసి రాహుల్‌గాంధీ యాత్రకు సంబంధించిన వివరాలను అందించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రాహుల్‌గాంధీ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని డిజిపిని కోరినట్లు తెలిపారు. రాహుల్‌గాంధీ పాదయాత్రకు సంబంధించిన రూట్‌మ్యాప్‌ను డిజిపికి అందించినట్లు తెలిపారు. అదేవిధంగా రాహుల్‌గాంధీ పాదయాత్రకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని డిజిపి కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. రాయచూర్ నుంచి తెలంగాణాకు రాహుల్‌గాంధీ పాదయాత్ర ఉంటుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన కుటుంబం నుంచి వ్యక్తికి భద్రత కల్పించాలని డిజిపిని కోరామన్నారు. జిల్లా అధికారులకు చెప్పి భద్రత కల్పిస్తామని డిజిపి హామి ఇచ్చారన్నారు. కన్యకుమారిని నుంచి కశ్మీర్ వరకు రాహుల్‌గాంధీ పాదయాత్ర చేపట్టారన్నారు. భారత్ జోడో పాద యాత్రలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, దేశాన్ని కాపాడటానికి ఈ యాత్ర ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. ప్రజా సంఘాలు, సోషలిస్టు పార్టీ నేతలు కూడా పాదయాత్రలో భాగస్వామ్యం కావాలన్నారు. సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాహుల్‌గాంధీ భారత్ జోడో పాదయాత్రకు అనుమతి కోసం డిజిపి కలిసామమన్నారు. మహబూబ్‌నగర్ నుంచి నిజామాబాద్ వరకు రాహుల్‌గాంధీ యాత్ర ఉంటుందన్నారు. ప్రజాస్వామ్య వాదులు, ప్రజా సంఘాలు అందరు పాల్గొనాలని కోరుతున్నానన్నారు.

# కరోనాతో మరణించిన కాంట్రాక్టు కార్మికులకు రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తూ కరోనాతో మరణించిన కాంట్రాక్ట్ కార్మికులకు 15 లక్షల రూపాయల మేర ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి శనివారం సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు విడుదల చేసింది. దీని ప్రకారం 2020 సంవత్సరం మార్చి నెల తర్వాత కరోనా వైరస్ కారణంగా మరణించిన కాంట్రాక్టు కార్మికులకు రెగ్యులర్ కార్మికులకు చెల్లిస్తున్న మాదిరిగా ఎక్స్‌గ్రేషియో చెల్లించనుంది. వర్షాల కారణంగా మూడు నెలలుగా బొగ్గు ఉత్పత్తి కుంటుబడిన నేపథ్యంలో సింగరేణి అన్ని గనుల్లో ఈ నెలలో రోజుకు 2.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాన్ని అధిగమించాలని సంస్థ డైరక్టర్లు ఎస్ చంద్రశేఖర్, ఎన్ బలరామ్, డి సత్యన్నారాయణరావు ఆదేశించారు. ఈ మేరకు హైదరా బాద్‌లోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో శనివారం జిఎంలతో సమీ క్షించారు.

# కరెన్సీలనే కాదు.. క్యాలరీలను లెక్కించుకోవాలి



ఐఎస్‌బి లీడర్‌షిప్ సదస్సులో పాల్గొన్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

## ● గవర్నర్ తమిళిసై సౌందరరాజన్
## ● ఐఎస్‌బి లీడర్‌షిప్ సదస్సులో పాల్గొన్న గవర్నర్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 1, ప్రభాతవార్త:** ఉరుకులు, పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరు కరెన్సీల లెక్కింపుకే కాకుండా క్యాలరీలను లెక్కించుకోవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బి)లో నిర్వహించిన పిజిపి మ్యాక్స్ లీడర్‌షిప్ సమ్మిట్ 2022కు శనివారం గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ వ్యాపారాల్లో రాణించే వారు చిన్న విషయాలను సైతం నిశితంగా పరిశీలించాలని సూచించారు. ముఖ్యంగా తోటి ఉద్యోగులు, కింద పనిచేసే ఉద్యోగులతో స్నేహభావంతో వ్యవహరిం చాలని అన్నారు. దీంతో పాటు వ్యాపారంలో ఒక్కరి మీదే బరువు ఉంచకుండా, పనిని పంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం మీద శ్రద్ధ చూపించాలని అన్నారు. ముఖ్యంగా వ్యాపారవేత్తలు రోజంతా వ్యాపారపనుల్లో తలమునకలై ఉండి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారన్నారు.

డాక్టర్లు సైతం తమవద్దకు వచ్చే రోగులకు ఆరోగ్యం మీద జాగ్రత్తలు చెప్తూ, తాము ఆరోగ్యం మీద శ్రద్ధ చూపించడం లేదన్నారు. చెస్‌మాస్టర్ ప్రజ్ఞానంద చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తూ ఓడినా, గెలిచినా మన స్పందన ఒకే విధంగా ఉండాలన్నారు. ఓటమితో కుంగిపోవద్దని సూచించారు. జీవితంలో ప్రతి రోజు విద్యార్థిగా నేర్చుకునే వ్యక్తులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. తాను తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టే సమయంలో ఎంతోమంది విమర్శించారని, కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి ఎటువంటి అడ్మినిస్ట్రేటివ్ అనుభవం లేని తనను గవర్నర్‌గా నియమించడంపై పెదవి విరిచారన్నారు. కానీ నిత్య విద్యార్థిగా ఎంతో నేర్చుకున్నానని, ప్రస్తుతం పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా సైతం పనిచేస్తున్నానన్నారు. తాను వృత్తిరిత్యా గైనకాలజీ డాక్టర్‌ను అని, అప్పుడే పుట్టిన బిడ్డను ఎంత జాగ్రత్తగా చూసుకోవడం తెలుసని, అదే విధంగా కొత్త రాష్ట్రానికి సైతం గవర్నర్‌గా పనిచేయడం తెలుసన్నారు. తమ సంతోషాలను ఎప్పటికి త్యాగం చేయవద్దని విద్యార్థులకు సూచించారు. పూర్వవిద్యార్థుల సేవలు ప్రతి విద్యాలయానికి ఎంతో అవసరమని అన్నారు. తాను తెలంగాణ గవర్నర్‌గా బాధ్య తలు చేపట్టిన తరువాత పూర్వ విద్యార్థుల కోసం ఓ ప్లాట్‌ఫాంను ఏర్పాటు చేసి వారికి గుర్తింపు కార్డులను అందజేసినట్లు తెలిపారు. తమ విద్యా సంస్థలో 30ఏళ్ల క్రితం పనిచేసిన వారి అనుభవాలు, నేటి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయని, పూర్వ విద్యార్థుల సేవలతో విద్యా సంస్థలను అభివృద్ధి చేసుకోవచ్చున్నారు. ఈ సందర్భంగా ఐఎస్‌బి ఆవరణలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఐఎస్‌బి డీన్ మదన్ పిల్లుట్లతోపాటు అధికారులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖైరతాబాద్ గణేశ ఉత్సవ కమిటీ చైర్మన్ సుదర్శన్ ముదిరాజ్ కన్నుమూత



**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త :** ఖైరతాబాద్ గణేశ ఉత్సవ కమిటీ చైర్మన్ సుదర్శన్ ముదిరాజ్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న ఆయన శుక్రవారం అర్థరాత్రి 12.31 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్‌తోపాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఖైతరాబాద్‌లోని ఆయన స్వగృహంలోని సుదర్శన్ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సాయంత్రం పంజాగుట్ట శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. కాగా సుదర్శన్ మృతి పట్ల హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ.. ఆయనతో ఉన్న అనుబం ధాన్ని గుర్తు చేసుకున్నారు. 1954లో బాలగంగాధర్ తిలక్ పిలుపు మేరకు సుదర్శన్ ముదిరాజ్.. ఖైతరాబాద్‌లో ఒక అడుగు ఎత్తుతో వినాయకుడి విగ్ర హాన్ని ప్రతిష్టించారని చెప్పారు. 2022 నాటికి 68 యేళ్లు పూర్తి చేసుకుని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే ఎత్తైన వినాయకుణ్ణి ప్రతి సంవత్సరం ప్రతిష్టిం చారని వెల్లడించారు. వినాయక నవరాత్రులను ఎంతో ఘనంగా నిర్వహిస్తూ తెలంగాణకే కాక భారత దేశానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన మహానుభావుడు సుదర్శన్ అని కొనియాడారు. శ్రమశక్తి అవార్డు అందుకున్న సుదర్శన్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజల్లో ఉంటూ అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.

# 'అల్లు స్టూడియోస్' లాభాపేక్ష కోసం కాదు



నేడు పద్మశ్రీ అల్లు రామలింగయ్య శతజయంతి సందర్భంగా అల్లు అరవింద్ నేతృత్వంలో, మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా అల్లు కుటుంబ సభ్యులతో హైదరాబాద్‌లో కొత్త ఫిల్మ్‌స్టూడియో 'అల్లు స్టూడియోస్'ను ప్రారంభించారు. ఈ శతజయంతి వేడుకలో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, పాన్ ఐడియా స్టార్ అల్లు అర్జున్, అల్లు శిరీష్, మెగాస్టార్ చిరంజీవి పాల్గొన్నారు. ఈ వేడుకలో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. ముందుగా అల్లు రామలింగయ్య, మా మామయ్య శతజయంతి సందర్భంగా ముందుగా ఘన నివాళులు అర్పిస్తున్నాను. ఎంతోమంది నటులు ఉన్న కొందరికి మాత్రమే ఈ రకమైన ఆత్మీయత, అభిమానం లభిస్తుంది. రామలింగయ్య వేసిన బాటలో అల్లు అరవింద్ నిర్మాతగా, అల్లు అర్జున్, అల్లు శిరీష్ నటులుగా ఈ రోజు అగ్రస్థానంలో ఉన్నారంటే దానికి కారణం కొన్ని దశాబ్దాలు క్రితం అల్లు రామలింగయ్య మదిలో నటుడిగా నిలద్రొక్కుకోవాలి అనే ఒక ఆలోచన. అల్లు అరవింద్‌ని నిర్మాతను చేయాలని గీతాఆర్ట్స్ స్థాపించారు. అలానే అల్లు బాబి, అల్లు అర్జున్, అల్లు శిరీష్ ఈ రోజు ఈ స్థాయిలో నిలద్రొక్కుకున్నారంటే మీరందరూ ఆయనను తలుచుకోవాలి. ఆయనకు నివాళులలు అర్పించుకోవాలి. అల్లు స్టూడియోస్ లాభాపేక్ష కోసం చేసిందని నేను అనుకోవట్లేదు, ఇది ఒక స్టేటస్ సింబల్. ఇది అల్లు రామలింగయ్యకు ఘనమైన గుర్తింపు. అల్లు రామలింగయ్య కృతజ్ఞతను తీర్చుకోవడం కోసమే దీనిని నిర్మించారు. ఈ రకమైన ప్రయత్నం చేసినందుకు అల్లు అరవింద్‌కు, అల్లు అర్జున్‌కు, శిరీష్‌కు, బాబీకి నా అభినందనలన్నారు.

అగ్రనిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ ముందుగా చిరంజీవికి కృతజ్ఞతలు తెలుపుతూ మా నాన్న చనిపోయి సుమారు 18 సంవత్సరాలు అయింది. కానీ ఇప్పటికీ ప్రతి ఏటా ఒక ఈటీవీలోనో, జెమిని టీవీలోనో కనిపిస్తారు. ఇంకా స్టూడియో అనేది ఎంత లాభాన్ని తీసుకొస్తుంది. ఎంత వ్యాపారం అనే దృక్పథంతో కట్టలేదు. ఈ స్టూడియో తరాలుగా ఉండిపోయే ఒక జ్ఞాపిక. ఇది ఒక సొంత స్పెసిలిటీ, ఇకపై స్టూడియో కాని గీతా ఆర్ట్స్ కాని పై నుంచి చూస్తాను తప్ప ఈ బాధ్యతలను నా తరువాత తరానికి అప్పగిస్తాను. వీరంతా దీనిని దిగ్విజయంగా నడిపిస్తారు అని ఆశిస్తున్నాను.

పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ ముందుగా మెగాస్టార్ చిరంజీవి తన తరపున, అల్లు కుటుంబ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. అందరూ అనుకోవచ్చు అల్లు అరవింద్‌కు గీతా ఆర్ట్స్ బ్యానర్ ఉంది. వాళ్లకి పెద్ద ల్యాండ్ ఉండి ఉంటుంది. వాళ్లకి స్టూడియో పెట్టడం పెద్ద విశేషం కాకపోవచ్చు అని మీరు అనుకోవచ్చు. కానీ, ఈ స్టూడియో పెట్టిన పర్పస్ మాకేదో కమర్షియల్‌గా వర్కౌట్ అవుతుందని కాదు, ఈ స్టూడియోస్ పెట్టడానికి కారణం ఇది మా తాతయ్యకోరిక. ఆయన జ్ఞాపకంగా ఇది నిర్మించాం. ఇక్కడ మంచి మంచి సినిమాలు షూటింగ్ జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మాములుగా ఫాదర్ చనిపోతే కొన్నేళ్లు పూజ చేస్తారు. రోజులు మారే కొద్దీ చనిపోయిన వాళ్ల మీద ప్రేమ ఉంటుంది. వాళ్లు గుర్తుంటారు కాని ముందుగా చెప్పినంత భారీస్థాయిలో మళ్లీమళ్లీ ఫంక్షన్‌లు చెయ్యరు. కానీ మా నాన్నగారు సంవత్సరాలు గడుస్తున్నా కొద్దీ ఇంకా గ్రాండ్‌గా సెలబ్రేట్ చేస్తున్నారు. మా నాన్న వాళ్ల నాన్నగారిని ఇంతలా ప్రేమిస్తున్నారు అని చూస్తే నాకు ముచ్చటేస్తుంది. వాళ్ల నాన్నని అంతగా ఇష్టపడే మా నాన్నకు నా అభినందనలు. అలానే ముఖ్యంగా కొన్ని దశాబ్దాలుగా మమ్మల్ని ఎంకరేజ్ చేస్తున్నా మెగా అభిమానులకు, నన్ను ప్రేమించే నా ఆర్మీకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు, అలానే ఇక్కడ ఉన్న ప్రతీ ఒక్కరికీ, అలానే మీడియాకు, పోలీస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాన్నారు

# ప్రిషెడ్యూల్ వర్క్‌షాప్‌లో 'హరిహర వీర మల్లు'



విమర్శకుల ప్రశంసలు అందుకోవడంతో పాటు ప్రేక్షకులను మెప్పించగల విజయవంతమైన చిత్రాలను రూపొందించడంతో దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దిట్ట. ఆయన పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా 'హరిహర వీర మల్లు' అనే చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు.

సాధారణ చిత్రాలతోనే ఏ హీరోకి సాధ్యంకాని విధంగా అసాధారణమైన అభిమాన గణాన్ని సంపాదించుకున్నారు పవన్ కళ్యాణ్. మొదటిసారి ఆయన ఇలాంటి భారీ స్థాయి పీరియడ్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రంలో నటిస్తున్నారు. తన అభిమానులతో పాటు తెలుగు, భారతీయ సినీ ప్రేమికుల హృదయాలలో ఎప్పటికీ నిలిచిపోయే చిత్రాన్ని అందించడానికి ఆయన సిద్ధమవుతున్నారు.

వెండితెరపై అద్భుతం సృష్టించడం కోసం చిత్ర బృందం శక్తికి మించి కష్టపడుతోంది. చిత్రీకరణ నుండి కొంత విరామం తర్వాత రాబోయే షెడ్యూల్‌లో పాల్గొనే ప్రధాన నటీనటులు, కొంతమంది ముఖ్యమైన సాంకేతిక నిపుణులతో ప్రీ షెడ్యూల్ వర్క్‌షాప్ నిర్వహించాలని చిత్ర బృందం నిర్ణయించుకుంది. మునుపెన్నడూ లేని విధంగా భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రానికి వర్క్‌షాప్ అనేది ఎంతగానో సహాయపడుతుంది. చిత్ర బృందంలోని ప్రతి ఒక్కరూ ప్రేక్షకులకు ఓ పరిపూర్ణమైన చిత్రాన్ని అందించాలన్న సంకల్పంతో ఈవర్క్‌షాప్ తలపెట్టారు. దసరా నవరాత్రులు సందర్భంగా ఈ రోజు ఉదయం వేకువఝామున సరస్వతి అమ్మవారికి పూజాదికాలు నిర్వహించిన అనంతరం చిత్రబృందం ఈవర్క్‌షాప్‌కు సమాయత్తమైంది.

ఈ వర్క్ షాప్ గురించి పవన్ కళ్యాణ్‌తో దర్శకుడు క్రిష్ చర్చించారు. పవన్‌కళ్యాణ్ అంత పెద్ద స్టార్ అయినప్పటికీ షూటింగ్‌కి వెళ్లే ముందు తాను, తన తోటి నటీనటులు పాత్రల గురించి మరింత అవగాహన పొందేందుకు, స్క్రిప్ట్ గురించి బాగా చర్చించుకోవడానికి ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో వర్క్‌షాప్‌కు వెంటనే అంగీకరించారు. దర్శకుడు క్రిష్, పవన్ ప్రేక్షకులకు మునుపెన్నడూ లేని విధంగా భారీ స్థాయిలో వెండితెర అనుభూతిని అందించడానికి ఈ స్థాయిలో కష్టపడుతున్నారు.

ఈ ప్రీ షెడ్యూల్ వర్క్ షాప్‌లో పవన్ కళ్యాణ్‌తో పాటు నిధి అగర్వాల్, సునీల్, సుబ్బరాజు, రఘుబాబు, రచయిత-హాస్యనటుడు హైపర్ ఆది, వారితో పాటు చిత్ర సమర్పకులు ఎ.ఎం.రత్నం, నిర్మాత ఎ.దయాకర్‌రావు, సంగీత దర్శకులు కీరవాణి, ఛాయా గ్రాహకుడు వి.ఎస్.జ్ఞాన శేఖర్, విజయ్, చింతకింది శ్రీనివాసరావ్, ఇతర ముఖ్యమైన సాంకేతిక నిపుణులు పాల్గొంటున్నారు. వర్క్‌షాప్ ముగిసాక అక్టోబర్ రెండో వారం తర్వాత నుండి సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమవుతుంది.

మెగా సూర్య ప్రొడక్షన్స్‌లో, ప్రముఖ నిర్మాత ఎ.ఎం.రత్నం ఈ చిత్రాన్ని భారీ ఎత్తున ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 'ఖుషి'వంటి ఆల్‌టైం క్లాసిక్‌హిట్, 'బంగారం' చిత్రం తర్వాత పవన్‌తో ఎ.ఎం.రత్నం చేస్తున్న చిత్రమిది. లెజెండరీ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి తొలిసారిగా పవన్‌కళ్యాణ్ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.



## శ్రీవిష్ణు సరసన రెబా మోనిక

వెర్సటైల్ హీరో శ్రీ విష్ణు కొత్త సినిమా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో ఇటీవలే ప్రారంభమైన 'వివాహ భోజనంబు' (ఒటిటి రిలీజ్)తో ఆకట్టుకున్నారు. అనిల్ సుంకర సమర్పిస్తున్న ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి హాస్య మూవీస్ పతాకంపై రజేష్ దండా నిర్మిస్తున్నా ఈ చిత్రంలో శ్రీ విష్ణు సరసన కథానాయికగా రెబా మోనికాను ఎంపిక చేశారు. ఈమె గతంలో మలయాళం, తమిళం, కన్నడ భాషల్లో ఆకట్టుకున్నారు. హాస్య మూవీస్ ప్రొడక్షన్ నంబర్ 3గా పూర్తి ఫన్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రానికి భాను బోగవరపు కథని అందించగా, నందు సవిరిగాన డైలాగ్స్ అందిస్తున్నారు. అబ్బరాజు ఈ చిత్రానికి స్క్రీన్ ప్లేరాశారు. అత్యున్నత సాంకేతిక నిపుణుల బృందం గోపీ సుందర్ సంగీతం అందిస్తుండగా, రామ్ రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా, ఛోటా కె ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. తారాగణం: శ్రీ విష్ణు, రెబా మోనికా జాన్, సుదర్శన్, శ్రీకాంత్ అయ్యంగార్, దేవి. సమర్పణ: అనిల్ సుంకర, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: రామ్‌అబ్బరాజు, నిర్మాత రాజేష్ దండా.

# కసితో చేసిన సినిమా 'ది ఘోస్ట్'

కింగ్ నాగార్జున, క్రియేటివ్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారుల 'ది ఘోస్ట్' విడుదల తేదీ దగ్గరపడటంతో చిత్ర నిర్మాతలు ప్రమోషన్ల జోరుపెంచారు. థియేట్రికల్ ట్రైలర్‌తో సినిమాపై భారీ అంచనాలు పెంచిన మేకర్స్ తాజాగా రిలీజ్ ట్రైలర్‌ని విడుదల చేశారు. థియేట్రికల్ ట్రైలర్ లాగానే రిలీజ్ ట్రైలర్ కూడా యాక్షన్‌తో పాటు అన్ని కమర్షియల్ హంగులతో ఆకట్టుకుంది. ది ఘోస్ట్‌గా నాగార్జున పాత్రకు బిగినింగ్ యాక్షన్ బ్లాక్ హైవోల్టేజ్ ఎలివేషన్ ఇస్తుంది. 'డబ్బు, సక్సెస్ ఆనందం కంటే శత్రువులను ఎక్కువ తెస్తుంది' అని నాగార్జున చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది. ఇందులో నాగార్జునకి చాలామంది శత్రువులు ఉన్నారు. అండర్ వరల్డ్ నుండి అతని సోదరి కుటుంబాన్ని రక్షించే బాధ్యతను తీసుకోవడంతో శత్రువుల జాబితా మరింత పెరుగుతుంది. ట్రైలర్‌లో నాగార్జున హైలీ ఇంటెన్స్‌గా కనిపించి డెడ్లీ స్టంట్స్‌లో ఆశ్చర్య పరిచారు. స్టైలిష్, యాక్షన్ థ్రిల్లర్‌లను డీల్ చేయడంలో స్పెషలిస్టుయిన ప్రవీణ్ సత్తారు యాక్షన్ సినిమా ప్రేమికులకు ది ఘోస్ట్‌ని ఫుల్ మీల్ ఫీస్ట్‌గా తీర్చిదిద్దారు. అలాగే ఇందులో ఫ్యామిలీ, యూత్ ఎలిమెంట్స్ కూడా వున్నాయి. నాగార్జున, సోనాల్ చౌహాన్ ఇంటర్‌పోల్ ఆఫీసర్స్‌గా కనిపించారు. నాగార్జున సోదరిగా గుల్ పనాగ్, మేనకోడలుగా అనిఖా సురేంద్రన్ పాత్రలు కూడా ఆసక్తికరంగా వున్నాయి.



రిలీజ్ ట్రైలర్ ఈవెంట్ లాంచ్ ఈవెంట్‌లో నాగార్జున మాట్లాడుతూ..నారాయణ్ దాస్‌నారంగ్ నాతో సినిమా తీయాలని కోరిక. అలా ఈ సినిమా మొదలైంది. ముందుగా నిర్మాతలు సునీల్ నారంగ్ పుస్కూర్ రామ్‌మోహన్‌రావు, శరత్ మరార్‌కి కృతజ్ఞతలు. 'ది ఘోస్ట్' చిత్రాన్ని ఎక్కడా రాజీ పడకుండా గొప్ప నిర్మాత విలువలతో తీశారు. ఈ సినిమాని ఒక కసితో తీశాం. ఇందులో సాంకేతిక విలువలు నెక్స్ట్ లెవల్‌లో వుంటాయి. దర్శకుడు ప్రవీణ్‌తో పాటు మిగతా సాంకేతిక నిపుణులు అంతా అద్భుతమైన వర్క్ ఇచ్చారు. కంటెంట్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. రిలీజ్ ట్రైలర్‌ని కూడా ప్రవీణ్ అద్భుతంగా కట్ చేశారు. ఒక కాన్సెప్ట్‌తో వున్న కంటెంట్ ఇది. సినిమా కోసం చాలా ఎక్సయిట్‌గా ఎదురుచూస్తున్నాం. సాంకేతిక నిపుణుల, నటీనటులు పనితరం గరించి సక్సెస్ మీట్‌లో మాట్లాడతాను. అనంతపురం ఈవెంట్‌లో మెగాస్టార్ చిరంజీవి మా సినిమాకి బెస్ట్ విశేష్ అందించడం చాలా ఆనందంగా వుంది. చిరంజీవి కృతజ్ఞతలు. విడుదలౌతున్న అన్ని సినిమాలు అద్భుతంగా ఆడాలి' అని కోరారు. దర్శకుడు ప్రవీణ్ సత్తారు మాట్లాడుతూ ట్రైలర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. రిలీజ్ ట్రైలర్ కూడా మీ అందరికీ నచ్చడం ఆనందంగా వుంది. ది ఘోస్ట్‌తో నాగార్జున ఒక యాక్షన్ విజువల్ ఫీస్ట్‌ని ఇవ్వబోతున్నారు. సినిమా కోసం చాలా ఎక్సయిట్‌గా ఎదురుచూస్తున్నాం. మేము ఫైనల్ కాపీ చూసుకున్నప్పుడు ఎంత ఎక్సయిట్ అయ్యామో ఆ ఎక్సయిట్మెంట్ ప్రేక్షకులకు కూడా వస్తుందని నమ్ముతున్నాను. విజయదశమి రోజు ది ఘోస్ట్ వస్తోంది. మీ అందరి మనసులని గెలుచుకుంటుంది. బిగ్ స్క్రీన్‌పై సినిమాని ఎంజాయ్ చేయాలి' అని కోరారు.

సోనాల్ చౌహాన్ మాట్లాడుతూ ది ఘోస్ట్ నాకు చాలా స్పెషల్‌మూవీ. ఈ సినిమాలో నాకు కింగ్ నాగార్జునతో యాక్షన్ చేసే అవకాశం వచ్చింది. ప్రవీణ్ సత్తారు డైరెక్షన్‌లో చేయడం ఆనందంగా వుంది. నన్ను ఇలాంటి యాక్షన్ రోల్‌లో ప్రేక్షకులు ఇప్పటివరకూ చూడలేదు. అక్టోబర్ 5న ది ఘోస్ట్‌ని బిగ్ స్క్రీన్‌పై చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను. సునీల్‌నారంగ్, జాన్వి, అదిత్ మరార్ ఈ వేడుకలో పాల్గొన్నారు. నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి, నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ పై సునీల్ నారంగ్‌తో కలిసి పుస్కూర్ రామ్‌మోహన్ రావు, శరత్‌మరార్ ఈ చిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు.

భరత్, సౌరబ్ ద్వయం ఈ సినిమా పాటలని స్కోర్ చేస్తున్నారు. ముఖేష్ జి సినిమాటోగ్రఫర్‌గా, బ్రహ్మకడలి ఆర్ట్ డైరెక్టర్‌గా, దినేష్ సుబ్బరాయన్, కేచ్ స్టంట్ మాస్టర్స్‌గా ఈ చిత్రానికి పనిచేస్తున్నారు. భారీ అంచనాలున్న ఈ చిత్రం దసరా కానుకగా అక్టోబర్ 5న థియేటర్లలోకి రానుంది.

# 'ఓదెల రైల్వేస్టేషన్' సక్సెస్‌లో భాగమైన అందరికీ థాంక్స్: సంపత్ నంది



హెబ్బా పటేల్, వశిష్ట ఎన్.సింహా, సాయిరోనక్, పూజిత పొన్నాడ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఓదెల రైల్వే స్టేషన్'. కె.కె.రాధా మోహన్ నిర్మించిన ఈ చిత్రానికి అశోక్ తేజ దర్శకుడు. ప్రముఖ దర్శకుడు సంపత్ నంది ఈ చిత్రానికి కథను అందించారు. ఆగస్ట్ 26 నుంచి తెలుగు ఓటీటీ మాధ్యమం 'ఆహా'లో ఈ చిత్రం స్ట్రీమింగ్ అవుతుంది. రనా అండ్ రస్టిక్, ఇన్‌టెన్స్ మూవీగా ఓదెల రైల్వేస్టేషన్ మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సక్సెస్‌ను శుక్రవారం చిత్ర యూనిట్ సెలబ్రేట్ చేసింది. అందులో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులకు షీల్డులను అందించటంతో పాటు కేక్ కూడా కట్ చేసింది చిత్ర బృందం.

ప్రతి శుక్రవారం కొత్త కంటెంట్‌ను ప్రేక్షకులకు అందిస్తామని చెప్పటమే.. చెప్పిన మాటను నిలబెట్టుకుంటూ వస్తోన్న మాధ్యమం 'ఆహా'. తెలుగు ఆడియెన్స్ మెచ్చే, నచ్చే కంటెంట్‌ను అందిస్తూ వారి హృదయాల్లో స్థానాన్ని సంపాదించుకున్న 100 శాతం తెలుగు ఓటీటీ మాధ్యమం 'ఆహా'లో ఓదెల రైల్వే స్టేషన్ రిలీజై వైవిధ్యమైన చిత్రంగా ఇటు ప్రేక్షకులు, అటు విమర్శకుల ప్రశంసలు అందుకుంది.

గగన్ మాట్లాడుతూ "సంపత్ నంది పెద్ద దర్శకుడిగా సినిమాలు చేస్తున్నప్పటికీ చిన్న సినిమాలను కూడా రూపొందిస్తూ కొత్త నటీనటులను బాగా ఎంకరేజ్ చేస్తుంటారు. ఈ సినిమాలో భాగమైనందుకు చాలా ఆనందంగా ఉంది. ఓదెల రైల్వే స్టేషన్‌ను ప్రతి తెలుగువారికి దగ్గర చేసిన ఆహా టీమ్‌కు ధన్యవాదాలు" అన్నారు.

డైరెక్టర్ అశోక్ తేజ మాట్లాడుతూ "ఓదెల రైల్వేస్టేషన్" చిత్రానికి చాలా మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇంత మంచి కథను అందించిన సంపత్ నందిగారికి, నాకు దర్శకుడిగా అవకాశం ఇచ్చిన రాధా మోహన్‌కి జీవితాంతం రుణపడి ఉంటాను.సినిమాలో నటీనటులు, సాంకేతిక నిపుణులకు థాంక్స్" అన్నారు.

నిర్మాత కె.కె.రాధామోహన్ మాట్లాడుతూ "ఏమైంది ఈవేళ" చిత్రం నుంచి నాకు, సంపత్‌కి మధ్య అనుబంధం కొనసాగుతోంది. ప్రేక్షకులు కూడా ఆదరిస్తున్నారు. కోవిడ్ సమయంలో చాలా కేర్ తీసుకుని షూటింగ్ చేశాం. మా సినిమాను నమ్మి దాన్ని ప్రేక్షకులకు అందించటానికి ముందుకు వచ్చిన ఆహా యాజమాన్యానికి ధన్యవాదాలు. కథ వినగానే వశిష్ట అయితే రెమ్యునరేషన్ తీసుకోకుండా యాక్ట్ చేస్తానన్నాడు. డిఫరెంట్ రోల్‌లో కనిపించాడు. పూజిత పొన్నాడకు థాంక్స్. హెబ్బా పటేల్ గ్లామర్ పాత్రలకు భిన్నంగా ఆ రోల్ చేసిన తీరు అభినందనీయం. అశోక్ తేజ అండ్ టీమ్ మంచి సినిమాను అందించారు. అందరికీ థాంక్స్" అన్నారు.

సాయి రోనక్ మాట్లాడుతూ 'ఓదెల రైల్వేస్టేషన్'లో ఐపీఎస్ ఆఫీసర్ పాత్రలో నటించటానికి చాలా ప్రిపేర్ అయ్యాను. సంపత్ నందిగారు, మా డైరెక్టర్ అశోక్ ఎంతో హెల్ప్ చేశారు. ఆహాలో ఏ కంటెంట్ ఓపెన్ చేసినా చూడబుద్ధేస్తుంది. అంత మంచి కంటెంట్ అందుబాట్లో ఉంటుంది. ఇప్పుడు ఓదెల రైల్వే స్టేషన్‌తో వారితో అనుబంధం ఏర్పడటం చాలా సంతోసంగా ఉంది" అన్నారు.



# నవంబర్ 11న 'మసూద'

'మళ్లీ రావా', ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ' వంటి విజయవంతమైన బ్లాక్‌బస్టర్‌ల తర్వాత స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇప్పటికే తన మూడో సినిమా 'మసూద'ను ప్రకటించింది.

'మళ్లీ రావా' ఒక లవ్ స్టోరీ, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ ఒక డిటెక్టివ్ థ్రిల్లర్, ఇప్పుడు మేకర్స్ మసూదతో మరో కొత్త జానర్ హారర్-డ్రామాతో వస్తున్నారు. ఇది నవంబర్ 11న విడుదల కానుంది.ఈ సందర్భంగా చిత్ర నిర్మాత రాహుల్ యాదవ్ నక్క మాట్లాడుతూ "మనం ఒక మంచి హారర్ డ్రామాను చూసి చాలా కాలం అయ్యింది. మంచి హారర్ చిత్రాలలో మసూద ఒకటిగా నిలుస్తుందని నా గట్టి నమ్మకం. ఇప్పటివరకు విడుదలైన టీజర్‌కి, పోస్టర్స్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ, తమిళంలో కూడా ఒకేసారి విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం. అతి త్వరలో ఇతర వివరాలను తెలియస్తాయం" అన్నారు.

సంగీత, తిరువీర్, కావ్య కళ్యాణ్‌రామ్, శుభలేఖ సుధాకర్, అఖిలారామ్, బాంధవి శ్రీధర్, సత్యం రాజేష్, సత్యప్రకాష్, సూర్యారావు, సురభి ప్రభావతి, కృష్ణతేజ తదితరులు ఈ చిత్రంలో నటిస్తున్నారు.

## దసరాకు నాని 'దసరా' నుంచి మాసియెస్ట్ సాంగ్ రిలీజ్



నేచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ దసరా నుంచి మాస్, రగ్గడ్ డ్యాన్స్ మూవ్‌లతో కూడిన మాసియెస్ట్ లోకల్ స్ట్రీట్ సాంగ్ దసరా రోజున విడుదల కానుంది. సంతోష్ నారాయణ్ స్వరపరిచిన ధూమ్ ధామ్ ధోస్థాన్ పాటలో బొగ్గు గనుల్లో తన స్నేహితులతోపాటు అద్భుతమైన డ్యాన్స్‌లతో అలరించబోతున్నారు నాని. తాజాగా ఈ పాట నుంచి విడుదలైన పోస్టర్ నాని రా, రస్టిక్ గెటప్ ఊహాతీతంగా ఉంది. గుబురు గడ్డం, మాసీ జట్టు, లుంగీ ధరించి, లోపల బనియన్, ఓపెన్ షర్టుతో మిలియన్ డాలర్ల చిరునవ్వుతో మెస్మరైజ్ చేశారు నాని. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈ సినిమాతో శ్రీకాంత్ ఓదెల దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు.

జాతీయ అవార్డు విన్నర్ కీర్తి సురేష్ ఈ సినిమాలో నానికి జోడిగా కనిపించనుంది. సముద్రఖని, సాయి కుమార్, జరీనావహాబ్ కీలక పాత్రలలో కనిపించనున్న ఈ చిత్రానికి సత్యన్ సూర్యన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తున్నారు.

ఈ చిత్రానికి ఎడిటర్‌గా నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైనర్‌గా అవినాష్ కొల్లా, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా విజయ్ చాగంటి వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం తెలుగు, తమిళం, కన్నడ మల యాళం, హిందీ భాషల్లో 30 మార్చి 2023న విడుదల కానుంది. తారాగణం: నాని, కీర్తి సురేష్, సముద్రఖని, సాయి కుమార్, జరీనా వహాబ్ తదితరులు. దర్శకత్వం: శ్రీకాంత్ ఓదెల, నిర్మాత: సుధాకర్ చెరుకూరి, బ్యానర్: శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్, డివోపి: సత్యన్ సూర్యన్ ఐ.ఎస్.సి, సంగీతం: సంతోష్ నారాయణన్,



# మహిళా చైతన్య ఉద్యమ సారథిగా..

పెళ్లంటే ఏమిటో తెలియని వయసులోనే ఆమెను ఓ అయ్య చేతిలో పెట్టి చేతులు దులుపుకున్నాడు తండ్రి. పెళ్లయిన తర్వాత అతి కష్టం మీద ప్రైవేటు టెంత్ వరకు చదువుకుంది. ముగ్గురు పిల్లలను పెంచుకుంటూ ఎలాగో పన్నెండో తరగతి పూర్తి చేసింది. ఆ తర్వాత అనుకోకుండా అనేక మలుపులు తిరిగింది ఆమె జీవితం. మహిళా చైతన్య ఉద్యమ సారథిగా మారింది. ఆమె మూలంగా కొన్ని వేలమంది జీవితాలు బాల్య వివాహమనే చీకటిలో చిక్కుకోకుండా ఒడ్డున పడ్డాయి. ఆమె చేసిన పోరాటం సామాన్యమైనది కాదు. అందుకు స్ఫూర్తి ఎవరోకాదు. తనకు తనే మహారాష్ట్రలోని తుల్జాపూర్‌కు చెందిన ఓ లక్ష్మి .

పితృ స్వామ్య ఆధిపత్యం వల్ల మహిళా లోకానికి జరుగు తున్న అన్యాయం మీద గొంతు పెగల్చింది. తమకు హక్కులున్నాయనే నిజాన్ని మహిళలకు తెలియచెప్పింది. తమ జీవితంలో తమ ప్రమేయం లేకుండా జరుగు తున్న నిర్ణయాల మీద గళం విప్పుతున్నారు అక్కడి మహిళలు. లక్ష్మి చేపట్టిన మహిళా చైతన్య ఉద్యమంలో ఇప్పటి వరకు పదిహేడు వేల మంది జీవితాలు గట్టున పడ్డాయి. బాల్య వివాహపు ఊబిలో చిక్కుకోకుండా రక్షణ పొందిన వాళ్లు కొందరు, రెండవ వివాహపు కోరల్లో చిక్కకుండా తప్పించుకున్నవారు మరికొందరు.

పెద్దగా చదువులేని, ఒక సామాన్యగ్రామీణ మహిళ.. ఇంత పెద్ద ఉద్యమాన్ని చేపట్టడానికి స్ఫూర్తి ఎవరని లక్ష్మిని అడిగితే ఆమె చెప్పే సమాధానం ఒక్కటే. 'నాజీవితం బాల్యవివాహం అనే సుడిగుండంలో చిక్కుకుపోయింది. నన్ను నేను నిలబెట్టుకోవడానికి.. నేను చేసిన పోరాటం చిన్నది కాదు. ఇంతకంటే స్ఫూర్తి ఏం కావాలి' అని అడుగుతుంది.

లక్ష్మిది మహారాష్ట్ర, తుల్జాపూర్‌లో చర్మకారుల కుటుం బం. ఎనిమిదేళ్లకే పెళ్లి. వరుడు మేనమామ తనకంటే పదమూడేళ్ల పెద్దవాడు. 'ఇంట్లో ఉన్న ఆడపిల్లలందరినీ సంబంధాలు వెతికి పెళ్లి చేయడం కంటే చిన్నప్పుడే పెళ్లి చేస్తే ఒక బాధ్యత తప్పుతుందని మా అమ్మా నాన్నల ఆలోచన. అలా నాకు పెళ్లంటే ఏంటో తెలియని వయసులోనే పెళ్లయింది. కొంతలో కొంత మేలు ఏంటంటే.. పెళ్లయిన తర్వాత బడికి వెళ్లగలగడం. అయితే తొమ్మిదవ తరగతిలో ఉన్నప్పుడు మెచ్యూర్ కావడబతో అక్కడతో చదువు ఆగిపోయింది. చదువు కొనసాగించడానికి నా శాయశక్తులా ప్రయత్నించాను. భోజనం మానేసి అలకబూనాను. చచ్చిపోతానన్నా కూడా. మా అత్తవారింట్లో ఎవరూ నేను చదువుకోవడానికి ఒప్పు కోలేదు. పైగా వాళ్ల మాటను మా అమ్మచేత చెప్పించి నా నోరు నొక్కేశారు. కొన్నేళ్ల తరువాత ప్రైవేటుగా పదో తరగతి పూర్తి చేశాను. ముగ్గురు పిల్లలను పెంచుకుంటూ అతి కష్టం మీద పన్నెండు వరకు చదివాను. కానీ నాకు సంతృప్తి కలగలేదు' అని గతాన్ని గుర్తు చేసుకుంది లక్ష్మి.

**ఆర్థిక స్వావలంబన ..** ప్రభుత్వ సూచనతో స్వయం సహాయక బృందాల ఏర్పాటులో కూడా లక్ష్మి చురుగ్గా ఉంటోంది. అయితే ఆమె భర్త నుంచి విడిపోయిన మహిళలు, వితంతు మహిళల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. వాళ్ల కోసం విడిగా బృందాలు చేసింది. వాటి పేరు ఏకల్ మహిళా సంఘటన్. అంటే సింగిల్ ఉమెన్‌కు ష్యూరిటీ అవసరం లేకుండా బ్యాంకు రుణాలు అందే టట్లు చొరవ తీసుకుంది. దాదాపు 200 మంది ఔత్సాహిక మహిళలకు శిక్షణనిచ్చింది. వారి ద్వారా మహిళలను చైతన్యవంతం చేసే మహోద్యమాన్ని విస్తృతం చేసింది. ఇలా రెండు దశాబ్దాల పాటు సాగిన ఆమె సామాజిక సహాయక ఉద్యమంలో లక్ష్మి ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయం పొందిన వాళ్లు పదిహేడు వేల మంది ఉన్నారని లక్ష్మిని సిఐఐ సిఇవో సీమా అరోరా ప్రశంసల్లో ముంచెత్తారు.

**పూల వర్షమే కాదు..** లక్ష్మి జీవితంలో ఆటుపోట్లు, పోరాటాలు, ప్రశంసల పూల వానలు మాత్రమే కాదు, సూటిపోటి మాటల రాళ్లు కూడా ఉన్నాయి. ఆమె భరత నిరక్షరాసుయడు. గేదెలను మేపడం, సాయంత్రం మద్యం తాగి తూలుతూ రాత్రికి ఇంటికి రావడం అతడి దినచర్య. ఊరిని ఉద్ధరించింది చాలని మీద చెయ్యి చేసుకునేవాడు. 'నీకింకా ముప్పై ఎనిమిదేళ్లు మాత్రమే. ఇంకా చాలా జీవితం ఉంది. ఈ ముళ్లు విడిపించుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించ'మని చెప్పిన అక్కచెల్లెళ్లలో పిల్లల కోసం కొన్ని తప్పవు అంటుంది లక్ష్మి ఆవేదనగా. ముఖ్యంగా తల్లి కోసం మాత్రమే అతడిని భర్తగా భరిస్తున్నట్లు ఆపోతుంటుంది. తన వైవాహిక జీవితాన్ని చూసిన ఏ తల్లిదండ్రులూ తమ పిల్లలకు బాల్య వివాహాలు చేయరు. తన కష్టం మిగిలిన ఆడపిల్లలకు ఇలాగైనా ఉపయోగపడుతోంద. మంచిదేగా.. అంటుంది. పంటిబిగువున దుఃఖాన్ని అదిమిపెడుతూ. కొవ్వొత్తి కూడా తాను కాలిపోతున్నానని అనుకోదు. వెలునిస్తున్నానని మాత్రమే అనుకుంటుంది. లక్ష్మి కూడా అంతే.

**ఊరి డాక్టర్..** మా ఊరిలో చదువుకున్న వాళ్లు చాలా తక్కువ. రెండు వేల సంవత్సరంలో భారత్ వైద్య ప్రోగ్రామ్ ప్రారంభ మైంది. వైద్య సహాయకురాలిగా పని చేయడానికి ఆ మాత్రమైనా చదివిన మహిళను నేను మాత్రమే. ఊరిలో హెచ్ఐవి, టిబి, ఇతర అనారోగ్యాల చదివిన మహిళను నేను మాత్రమే. ఊరిలో హెచ్ఐవి, టిబి, ఇతర అనారోగ్యాల పాలైన వాళ్లను గుర్తించి వైద్య విభాగానికి రిపోర్టు ఇవ్వడంతో నా సర్వీస్ మొదలైంది. పంచాయతీ పెద్దల సూచనతో నాకు వైద్యంలో ప్రాథమిక నర్సింగ్ సేవల్లో శిక్షణ కూడా ఇచ్చారు. చిన్న చిన్న అనారోగ్యా లకు మందులివ్వడం, గర్భిణులను నెలనెలా పరీక్షల కోసం పెద్దాసుపత్రికి తీసుకెళ్లడం వంటి పనులప్పగించారు. 300లతో మొదలైన నా జీతం ఇప్పుడు ఐదువేల రూపాయలైంది. ఒక్క సెంటు భూమి కూడా లేని నేను నా జీతంతో హాయిగా జీవిస్తు న్నాను. ముగ్గురు పిల్లలను చదివిస్తున్నాను. మా ఊరిలో వాళ్లు నన్ను చిన్న డాక్టరమ్మ అంటారు. వాళ్లకు నేను చెస్తున్నాను. బాల్యవివాహాలను వద్దని చెప్తూ, నా పోరాటాన్నే వివరిస్తున్నాను. చదువుతో వచ్చే జ్ఞానం, వ్యక్తిత్వం, స్వం సాధికారతకు కూడా నన్నే మోడల్‌గ చూస్తున్నారు. దాంతో నా మాటకు విలువ పెరుగుతోంది. ❑

## నేటి అలంకరణ

# శ్రీ సరస్వతి దేవిగా దుర్గమ్మ



" ఘంటాశూల హలాని శంఖమునలే చక్రం ధనుస్సాయకం
హస్తాబ్జైర్ధధతీం ఘనాంత విలసచ్ఛీతాంశు తుల్య ప్రభామ్
గౌరీదేహ సముద్భవాం త్రిజగతామాధారాభూతాం మహా
పూర్వ మత్ర సరస్వతీ మనుభజే శుంభాది దైత్యార్ధినీమ్ ".

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో 7వ రోజు మూలా నక్షత్రానికి ప్రత్యేక విశిష్టత ఉంది. చదువుల తల్లి సరస్వతీ రూపంతో దుర్గాదేవి దర్శనమిచ్చే రోజు. బ్రహ్మ చైతన్య స్వరూపిణిగా సరస్వతిదేవిని పురాణాలు వర్ణిస్తున్నాయి. శ్వేత పద్మాన్ని ఆసనంగా అధిష్టించి వీణ, దండ, కమండలం, అక్షమాల ధరించి, అభయ ముద్రతో భక్తుల అజ్ఞాన తిమిరాలను ఈ దేవి సంహరిస్తుంది. శ్వేత వర్ణంలో వుండే హంస ఈ తల్లికి వాహనం. ఆధ్యాత్మిక పరిభాషలో హంసను ఉచ్ఛ్వాస, నిశ్వాసలకు ప్రతీకగా పేర్కొంటారు. మన ఉచ్ఛ్వాస నిశ్వాసల ద్వారా ఈ తల్లి మన మనో వికాసం, బుద్ధి, జ్ఞాన చైతన్యం కలిగించి మోక్షమార్గంలో పరమపద సోపానాన్ని కలిగిస్తుంది. వ్యాసుడు, వాల్మీకి, కాళీదాసు మొదలైన లోకోత్తర చరిత్రులకు ఈమె వాగ్వైభవాన్ని వరంగా ఇచ్చింది. శరన్నవరాత్రులంటే శరత్ రుతువు కాలంలో వచ్చే మొదటి 9 రోజులు. అలాగే శారదా మాతను ఆరాధనకు ముఖ్యమైన రోజులు. అలాంటి శారదా మాతకు ప్రియమైన మూలా నక్షత్రం రోజున అమ్మవారు సరస్వతీ దేవిగా మనకు దర్శనమిస్తుంది. సరస్వతీదేవిని కొలిస్తే విద్యార్థులకు చక్కని బుద్ధి వికాశం కలుగుతుంది. త్రిశక్తి స్వరూపాలలో సరస్వతీదేవి మూడో శక్తి స్వరూపం. సంగీత, సాహిత్యాలకు అధిష్టాన దేవత. సకల జీవుల జిహ్వాగ్రంపై ఈమె నివాసం ఉంటుంది.

**అలంకారం :** తెలుపు లేదా క్రీమ్ వర్ణంతో కూడిన పట్టుచీర అంచు మాత్రం మెరూన్ రంగు కలిగి వుండాలి.

**మంత్రం :** 'ఓం శ్రీం హ్రీం క్లీం మహాసరస్వత్యైననమః" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. పిల్లలకు పుస్తకాలు పంచుతూ, సరస్వతీదేవి అష్టోత్తరం పఠించాలి.

**నైవేధ్యం :** అమ్మవారికి దద్ధోద్యనం, పాయసం అమ్మవారికి నైవేద్యంగా సమర్పించాలి.

-భట్టిప్రోలు నటరాజకుమార్, **ప్రభాతవార్త, విజయవాడ**

## నేడు వెన్న ముద్దల బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో 8వ రోజైన వేపకాయ బతుకమ్మ అని పిలుస్తారు. తంగేడు, గునుగు, తదితర పూలను ఎనిమిది ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :** బెల్లం దంచి, నువ్వులు, వెన్న కలుపు తారు, వాటి ముద్దలు చేస్తారు

# సీతాకోకచిలుక.. సోయగాలు




సీతాకోక చిలుకలు..
స్వాతివాన చినుకులు..
అంటూ అందమైన అమ్మాయిలను
కవులు వర్ణించడం మామూలే.
ఆ రంగురంగుల రెక్కల సీతాకోక
చిలుకలు ఇప్పుడు బ్లవుజు డిజైన్లుగా
మారి పడతుల అందాన్ని మరింత
పెంచుతున్నాయి. ఏంటీ..
మీ మనసూ అటువైపు
ఎగురుతోంది!









## చెలి చిట్కా



నిమ్మపండ్లు ఎక్కువ రోజులు నిల్వ ఉండాలంటే. అవి ఉంచిన కవర్లో తొడిమ తీసిన పచ్చిమిర్చి ఒకటి వేసి ఫ్రిడ్జ్‌లో పెట్టండి. ❑

## మిల్క్ పౌడర్ లడ్డూ..



**కావలసినవి:** మిల్క్ పౌడర్–1 కప్పు, చిక్కటిపాలు – పావు కప్పు, (కాచి చల్లార్చినవి), పంచదార–పావు కప్పు, నెయ్యి–4 టేబుల్ స్పూన్లు, ఫుడ్ కలర్–కొద్దిగా (అభిరుచిని బట్టి)

**తయారీ :** ముందుగా ఒక పాన్ తీసుకుని అందులో పాలు, పంచదార, 2 టేబుల్ స్పూన్ల నెయ్యి వేసుకుని.. పంచదార కరిగే వరకూ గరిటెతో తిప్పుతూ ఉండాలి. తర్వాత స్టవ్ ఆన్ చేసుకుని.. పాన్ స్టవ్ మీద పెట్టి.. చిన్న మంట మీద ఉంచి.. కొద్దికొద్దిగా మిల్క్ పౌడర్ వేసుంటూ మొత్తం మిశ్రమాన్ని గరిటెతో తిప్పుతూ ఉండాలి. బాగా ముద్దలా అయిపోయిన తర్వాత రెండు భాగాలుగా చేసుకుని, ఒక భాగాన్ని తీసి పక్కన పెట్టుకుని.. మరో భాగాన్ని పాన్‌లోనే ఉంచి మిగిలిన నెయ్యి వేసుకుని బాగా తిపాలి. తర్వాత ఫుడ్ కలర్ వేసుకుని బాగా కలిపి.. పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు మొదటిగా తీసి పక్కన పెట్టుకున్న ముద్దను చిన్నచిన్న బాల్స్ చేసుకుని.. వాటిపైన ఫుడ్ కలర్ కలిపిన మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని ఒక్కోబాల్ చుట్టూ పెట్టుకుని.. నిమ్మకాయ సైజ్‌లో లడ్డూలు చేసుకోవాలి.

## క్యారెట్ పనియారం ..

**కావలసినవి:** దోసెల పిండి – 1 కప్పు, ఉల్లిపాయలు–3 (స్మాల్ సైజ్, చిన్నచిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి), పచ్చిమిర్చి–1 (చిన్నచిన్నగా కట్ చేసుకోవాలి), అల్లం పేస్ట్– పావు టీ స్పూన్, క్యారెట్ తురుము – 3 టేబుల్ స్పూన్లు, ఆవాలు–పావు టీస్పూన్, జీలకర్ర–పావు టీ స్పూన్, మినపప్పు–పసుపు టీస్పూన్, కరివేపాకు–1 లేదా 2 రెమ్మలు, ఇంగువ – చిటికెడు,పసుపు–కొద్దిగా, ఉప్పు–తగినంత, నూనె – 2 టీ స్పూన్లు.

**తయారీ :** ముందుగా ఒక బౌల్ తీసుకుని.. దోసెల పిండి, ఉల్లిపాయ ముక్కలు, పచ్చి మిర్చి ముక్కలు, అల్లం పేస్ట్, క్యారెట్ తురుము, ఆవాలు, జీలకర్ర, మినపప్పు, కరివే పాకు ఒకదాని తర్వాత ఒకటి వేసుకుని కలుపుకోవాలి. ఇప్పుడు అందులో ఇగువ పసుపు, ఉప్పు వేసుకుని మరోసారి బాగా కలుపుకుని.. పొంగనాల పాన్‌లో అడుగున నూనె రాసు కుని.. అందులో కొద్ది కొద్దిగా ఈ మిశ్రమం వేసుకొని, కుక్కర్‌లో లేదా ఓవెన్‌లో ఉడికించుకోవాలి.



# బంగాళాదుపంలు ఎక్కువ రోజులు నిల్వ ఉండాలంటే..

మనం ఎక్కువగా వండుకునే కూరగాయల్లో బంగాళాదుంపలు కూడా ఒకటి. రుచికరమైన కర్రీలు, ఫ్రైలు, చిప్స్.. ఇంకా రకరకాల వంటకాలను వీటితో తయారుచేసుకుంటాం. పిల్లలు కూడా వీటిని ఇష్టపడి తింటుంటారు. అయితే బంగాళాదుంపల నిల్వకు సంబంధించి తరచుగా కొనిన పొరపాట్లుచేస్తుంటారు కొంతమంది. వీటిని ఫ్రిడ్జ్‌లో స్టోర్ చేయడమో లేదా ప్లాస్టిక్ సంచుల్లో ఉంచడమో చేస్తుంటారు. ఫలితంగా ఇవి త్వరగా కుళ్లిపోయే అవకాశముంది. ఇతర పండ్లు, కూరగాయలతో పోల్చితే బంగాళాదుంపలను ఎక్కువ కాలం నిల్వ చేయచ్చు. అయితే అది సరైన పద్ధతులు పాటించినప్పుడే. లేకపోతే బంగాళాదుంపలపై మొలకలు వస్తాయి. రంగు మారిపోయి తాజాదనం, రుచిని కూడా కోల్పోతాయి. ఇవి వండుకోవడానికి ఏ మాత్రం పనికిరావు. ఈ క్రమంలో కొన్ని చిట్కాలు పాటిస్తే బంగాళాదుపలను ఎక్కువ రోజులు నిల్వ చేసుకోవచ్చు. మరి అవేంటో తెలుసుకుందాం రండి.

ఈ జాగ్రత్తలతో... ◗ బాగా గాలి తగిలే ప్రదేశాలు, చల్లని ప్రదేశాల్లో బంగాళాదుంపలను నిల్వ చేయాలి.

◗ చల్లటి టెంపరేచర్ ఉండే ఫ్రిజ్‌లో వీటిని స్టోర్ చేస్తే.. దుంపల్లోని స్టార్చ్ షుగర్‌గా రూపాంతరం చెందుతుంది. ఫలితంగా ఉడికించినప్పుడు ఇవి తియ్యగా మారిపోతాయి.

◗ సూర్యరశ్మి ఎక్కువగా తగిలే ప్రాంతాలు, ఉష్ణోగ్రత అధికంగా ఉండే ప్రదేశాల్లోనూ వీటిని నిల్వ చేయకూడదు. వీలైనంతవరకు చల్లని చీకటి ప్రదేశాల్లోనే స్టోర్ చేయాలి. ◗ రంధ్రాలున్న ప్లాస్టిక్ బ్యాగులు, పేపర్ సంచుల్లో వీటిని నిల్వ చేయడం వల్ల ఎక్కువ కాలం పాటు తాజాగా ఉంటాయి. ◗ నిల్వ చేసేముందు ఎట్టి పరిస్థితుల్లోనూ బంగాళాదుంపలను నీటితో కడగద్దు. దీనివల్ల త్వరగా పాడైపోయే అవకాశముంది. ◗ బంగాళాదుంపలను సరిగా స్టోర్ చేయకపోతే వాటి ఉపరితలం ఆకుపచ్చ రంగులోకి మారిపోతుంది. ఫలితంగా సొలనిన్ అనే రసాయనం ఉత్పత్తి అవుతుంది.

◗ సొలనిన్ వల్ల ఇవి తాజాదనం, రుచిని కోల్పోయి చేదగా మారిపోతాయి. వాటిని తినడం వల్ల పలు అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. ముఖ్యంగా చిన్న పిల్లలు, గర్భిణులు, వృద్ధులు వీటిని అసలు తీసుకోకూడదని నిపుణులు సూచిస్తున్నారు.


◗ అప్పుడప్పుడు బంగాళాదుంపలు మీద మొలకలు వస్తుంటాయి. తినేటప్పుడు లేదా వండేటప్పుడు వీటిని తొలగించుకోవాలి. చల్లగా ఉండే చీకటి ప్రదేశాల్లో నిల్వ చేయడం ద్వారా మొలకలు రాకుండా నిరోధించవచ్చు.

◗ మార్కెట్ నుంచి కొత్తగా తెచ్చిన దుంపలను పాత వాటితో కలపద్దు. అలాగే పాడైన దుంపలనుఎప్పటికప్పుడు వేరు చేయాలి. లేకపోతే మిగతావి కూడా కుళ్లిపోతాయి.

◗. ఇతర కూరగాయలతో కలిపి వీటిని నిల్వ చేయకూడదు. ❑



# ఈ ఫేస్‌ప్యాక్ అందం



తాజా పండ్లతో జ్యూసు చేసుకుని తాగితే తలనొప్పి నుంచి త్వరితగతిన ఉపశమనం లభిస్తుంది. బొప్పాయి పండును పేస్టులా చేసి లేదా బొప్పాయి రసాన్ని ముఖానికి రాసుకుంటే నల్లమచ్చలు పోతాయి. రోజు ఒక గ్లాసు చెరకు రసం తాగితే మూత్రాశయ సమస్యలు తగ్గుతాయి. కిడ్నీల్లో రాళ్ల కరుగుతాయి. ఇందులో కాల్షియం ఎక్కువగా ఉండడంవల్ల ఎముకలు దృఢంగా ఉంటాయి. మొటిమల సమస్యకు గుడ్డులోని తెల్లసొన బాగా పనిచేస్తుంది. మజ్జిగలో ఒక స్పూను మెంతులు వేసి రాత్రంతా నానబెట్టి, ఉదయాన ఆ నీళ్లను పరగడుపున తాగితే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గంధం పొడి, పసుపు, రోజ్ వాటర్ మిశ్రమాన్ని పేస్టులా చేసుకుని ముఖానికి రాసుకుంటే నల్లబడిన చర్మం మళ్లీ తాజాగా మారుతుంది. తేనెలో కొంచెం తులసి రసాన్ని కలిపి తాగితే జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ❑

# చిన్నారులలో నిద్రతో ..

నిద్ర అలసిన శరీరానికి ఉపశమనం ఇస్తుంది. రోజుకు ఎన్ని గంటలు నిద్రపోతే ఆరోగ్యకరంగా, ఆనందంగా ఉంటారన్న విషయాలపై అనేక పరిశోధనలు జరుగుతు న్నాయి. తాజాగా యూరప్‌లోని వార్విక్ యూనివర్సిటీ పరిశోధకులు చిన్నారుల నిద్ర వారిలో మేధాశక్తికి ఎంత మేరకు దోహదం చేస్తుందన్న విషయంపై పరిశోధనలు నిర్వహించారు. చిన్నారులు కంటినిండా నిద్రపోకుంటే వారిలో మేధాశక్తి ఆశించిన మేరకు పెరగదనీ, నిద్రవల్ల మెదడులో నిర్మాణాత్మక మార్పులు జరుగుతాయని వారు గుర్తించారు. తక్కువ సమయం నిద్రపోయే వారిలో మేధాశక్తి తగ్గడంతోపాటు మానసిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుందని వారు హెచ్చరిస్తున్నారు. వీరు 9 నుంచి 11 సంవత్సరాల వయసు కలిగిన పదకొండువేల మంది చిన్నారులపై పరిశోధనలు నిర్వహించారు. వాళ్లు రోజూ ఎంతసేపు నిద్రపోతున్నారు? వారి తేలివితేటలు ఏ విధంగా పెరుగుతున్నాయి? మేధాశక్తిలో ఎలాంటి మార్పులు జరుగు తున్నాయి? అనే అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేశారు.❑



# సఫారీలతో సిరీస్ కొట్టేసేందుకు టీమిండియా పట్టు

## నేడు గువాహతిలో రెండో టి20



**ముంబయి:** దక్షిణాఫ్రికాతో భారత ఆడుతున్న మూడు టి20ల సిరీస్‌లో రెండో టి20కి భారత్ సిద్ధం అవుతోంది. గువాహతి వేదికగా రెండోటీ20జరిగే రెండో టి20లో దక్షిణాఫ్రికాతో తలపడేందుకు టీమిండియా సిద్ధం అయింది. తొలి టి20లో గెలిచిన భారత్‌రెండో టి20లోను గెలిచి సిరీస్‌ను పట్టేయాలని చూస్తోంది. అలాగే తొలి టి20లో ఊహించని ఓటమితో ఉన్న సౌతాఫ్రికా రెండో టి20 గెలిచి సిరీస్‌ను సమంచేసే పట్టుదలతో ఉంది. ఇక గువాహతి పిచ్‌బౌలింగ్‌కు అనుకూలించేదిగా ఉంటుంది. దాంతో పేసర్లు మరోసారి చెలరేగడం ఖాయం. అయితే తొలి టి20 తర్వాత బుమ్రా గాయంతో సిరీస్‌కు దూరం కావడం ఆతనిస్థానంలో సిరాజ్‌రావడం వంటివి జరగడంతో టీమిండియాలోప్రస్తుతం కొంతమేర సందిగ్ధత నెలకొంది. వీటన్నింటినీ పక్కనపెడుతూ రోహిత్‌సేన రెండో టి20లో అదరగొట్టాలనే లక్ష్యంతో ఉంది. చివరినిమిషంలో జట్టులోకి వచ్చిన మహ్మద్‌సిరాజ్‌కు తుదిజట్టులో అవకాశం దక్కేఛాన్స్ ఉంది. బుమ్రా గాయంతో వైదొలగడంతో ఆతనిస్థానంలో జట్టులో కివవరిని తీసుకోవాలన్న అంశంపై బిసిసిఐ తలలుపట్టుకుంది. ఈక్రమంలో సిరాజ్‌ను ఈసిరీస్‌లోపరీక్షించే అవకాశం ఉంటుంది. ఆతడు ఏమేర రాణిస్తాడో తెలుసుకునే లక్ష్యంతో బిసిసిఐ ఉంది. ఆతడు జట్టులోకి వస్తే మరో ప్లేయర్‌పై వేటువేయాల్సి ఉంది. గువాహతి పిచ్ పేసర్లకు సహకరిస్తుందని పంత్‌ను తప్పించి సిరాజ్‌ను తీసునే అవకాశం ఉందని దాంతో నలుగురుపేసర్లతోపాటు ఇద్దరు స్పిన్నర్లతో ఆడే అవకాశం ఉంది.

పంత్‌కు ఛాన్స్ ఇవ్వాలనుకుంటేమాత్రం దీపక్‌చాహర్ లేదా అశ్విన్‌లలో ఒకరిని తప్పించే ఛాన్స్ ఉంది. ఇంగ్లండ్ కౌంటీల్లో ఉన్న సిరాజ్‌ను వెంటనే భారత్‌కు రప్పించింది. జట్టుతో కలిసింది. ఇప్పటికే ప్రాక్టీస్‌కూడా ప్రారంభించాడు. బుమ్రాస్థానంలో వచ్చిన దీపక్‌చాహర్ దుమ్మురేపాడు. దీనివల్ల సిరాజ్‌కు స్థానం వస్తుందా అన్నది అనుమానంగా ఉంది. మూడు వికెట్లతో సత్తాచూపినఅర్షదీప్‌సింగ్‌తోపాటు హర్షల్‌పటేల్‌లను పక్కనపెట్టలేని స్థితి ఉంది. బుమ్రాకు ప్రత్యామ్నాయంగామాస్తున్న సిరాజ్ స్కిల్‌సెట్ వేరుగాలనుకుంటే దీపక్‌చాహర్‌ను పక్కనపెడతారు. లేదా రిషభ్‌పంత్‌నుపక్కనపెట్టి నలుగురుపేసర్లతో బరిలోకి రావచ్చు. స్పిన్ ఆల్‌రౌండర్‌గా అక్షర్ ఖాయం. స్పెషలిస్టు స్పిన్నర్‌గా చాహల్‌కు బదులు మరోసారి అశ్విన్ ఆడే అవకాశం ఉంది. ఇక బ్యాటర్లలో ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చు. రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీలు విఫలం అయినా సూర్యకుమార్‌యాదవ్,కెఎల్‌రాహుల్‌లు అదరగొట్టారు. ఆసీస్ సిరీస్‌లో దినేష్ కార్తీక్ ఫినిషర్‌గా సత్తా చూపించాడు. హార్దిక్ స్థానంలో ఈ ఐదుగురు బ్యాటర్లు కొంత జాగ్రత్తగా ఉండాలి. ఆదివారం గువాహతిలో జరిగే రెండో టి20లో అంచనాజట్టుగా రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లి, సూర్యకుమార్‌యాదవ్, రిషబ్‌పంత్, దినేశ్‌కార్తీక్, అక్షర్‌పటేల్, హర్షల్‌పటేల్, అర్షదీప్‌సింగ్; మహ్మద్‌సిరాజ్, దీపక్ చాహర్, రవిచంద్రన్ అశ్విన్‌లు ఉంటారని నిపుణుల అంచనా.



# ఆసియాకప్‌లో భారత్ మహిళా జట్టు బోణీ

## శ్రీలంక జట్టుపై 41 పరుగులతేడాతో గెలుపు

**సిల్‌హెట్:** మహిళల ఆసియాకప్ 2022 టి20 టోర్నీలో భారత మహిళల జట్టు బోణీ కొట్టింది. శ్రీలంక మహిళల జట్టుతో శనివారం జరిగిన మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్‌కౌర్ కెప్టెన్సీలోని భారత జట్టు 41పరుగుల తేడాతో గెలిచింది. భారత్ ఆరు వికెట్లనష్టానికి 150 పరగులుచేస్తే శ్రీలంక మహిళలజట్టు 18.2 ఓవర్లలో 109 పరుగులుమాత్రమేచేసి అన్ని వికెట్లను కోల్పోయింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా జెమీమా రోడ్రిగ్స్ ఎంపికయింది. భారత బ్యాటింగ్‌లోజెమీమా రోడ్రిగ్స్ 53 బంతుల్లో 11ఫోర్లు, ఒక సిక్స్‌తో 76 పరుగులుచేసింది. బౌలింగ్‌లో హేమలత 3/15, దీప్తిశర్మ 2/15, పూజావస్త్రాకర్ 2/12 తమ సత్తాను చూపించారు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 150 పరుగులుచేసింది. ఓపెనర్లు స్మృతి మంధాన ఆరు, షెఫాలివర్మ 10 విఫలమైనా క్రీజులోకి వచ్చిన జెమీమా రోడ్రిగ్స్ హర్మన్‌ప్రీత్ కౌర్‌జట్టును ఆదుకున్నారు. మూడో వికెట్‌కు 92 పరుగులుజోడించారు. హర్మన్‌ప్రీత్ ఔట్ అయినా జెమీమా తన జోరును కొనసాగించింది. గాయంతో ఇంగ్లండ్ టూర్‌కు దూరమయిన జెమీమారోడ్రిగ్స్ రీ ఎంట్రీలో తన మొదటి మ్యాచ్‌లోనే దుమ్మురేపింది. జెమీమా ధాటికి భారత్ భారీ స్కోర్‌చేసింది. కానీ 18వ ఓవర్‌లో ఆటపట్టు ఆమె ఇన్నింగ్స్‌కు చెక్‌పెట్టడంతో సాధారణస్కోరుకే పరిమితం అయింది. హేమలత 13 నాటౌట్, దీప్తిశర్మ ఒకపరుగుతోనాటౌట్‌గా నిలిచారు. రిజాఘోష్ తొమ్మిది, పూజావస్త్రాకర్ ఒకే ఒక్కపరుగుచేసి రాణించలేకపోయారు. లంక బౌలర్లలో ఒశాడి మూడు వికెట్లున కుమారి, ఆటపట్టు తలొక వికెట్‌తీసారు. లక్ష్యఛేదనకు దిగిన శ్రీలంక 18.2 ఓవర్లలో 109 పరుగులకు కుప్పకూలింది. హాసిని పెరీరా 30 హర్షిత సమర విక్రమ 26 పరుగులతో టాప్ స్కోరర్లుగా నిలిచారు. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. భారత బౌలర్లలో హేమలత మూడు వికెట్లు తీస్తే పూజ, దీప్తి, రెండేసి వికెట్లుతీసారు. రాధాయాదవ్‌కు ఒక వికెట్ దక్కింది. భారత మహిళలజట్టు తమ తదుపరి మ్యాచ్‌ను సోమవారం మలేసియాతో ఆడింది.



# ఆసీస్ టి20కి కాశ్మీర్ స్పీడ్‌స్టర్ ఉమ్రాన్‌మాలిక్

**ముంబయి:** రోహిత్‌కెప్టెన్సీలోని భారత క్రికెట్‌జట్టు టి20 ప్రపంచకప్‌టోర్నీకోసం సిద్ధం అవుతోంది. వెన్నెముక గాయంతో స్పీడ్‌గన్ జస్‌ప్రీత్‌బుమ్రా తప్పుకున్న సంగతి తెలిసిందే. దక్షిణాఫ్రికాతో టి20, వన్డే ఇంటర్నేషనల్స్‌కు అందుబాటులో ఉండలేకోయాడు. బుమ్రాస్థానంలో హైదరాబాద్ స్పీడ్ బౌలర్ మహ్మద్‌సిరాజ్‌ను ఎంపికచేసారు. మిగిలిన రెండు టి20లకోసం ఆతడిని బిసిసిఐ ఎంపికచేసింది. తర్వాతవచ్చే మూడు వన్డేలకు మహ్మద్‌షమీని తీసుకోవచ్చని భావించారు. అయితే ఇపుడు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో పేసర్ స్పీడ్‌స్టర్ ఉమ్రాన్ మాల్లిక్‌ను కూడా పిలిచింది.

ఉమ్రాన్, మహ్మద్‌సిరాజ్ ఇద్దరూ టి20 ప్రపంచకప్‌కోసం జట్టుతోకలిసి ఆస్ట్రేలియా విమానం ఎక్కుతారని అంచనా. నెట్‌ప్రాక్టీస్ లోటు భర్తీకి వీరిద్దరినీ బిసిసిఐ ఆసీస్‌కు పంపిస్తున్నట్లు సమాచారం. నెట్‌బౌలర్లకు బ్యాకప్‌గా ఇద్దరూ ఆస్ట్రేలియాలకు బయలుదేరి వెళుతున్నట్లు తెలుస్తోంది. ఉమ్రాన్‌కు ఐపిఎల్‌లో మంచి ట్రాక్ ఉంది. నిలకడగా 150 కిలోమీటర్లకుపైగా వేగంతో బంతులు సంధించాడు.

ఐపిఎల్ 2022 సీజన్‌లో మొత్తంగా 22 వికెట్లుతీసాడు. టి20 అంతర్జాతీయంలోకూడా అరంగేట్రంచేసాడు. జూన్‌లో ఐర్లాండ్‌లోపర్యటించాడు. అక్కడ రాణించలేకపోయాడు.మూడు టి20ల్లో రెండు వికెట్లే తీసాడు.



# మరడోనా జెర్సీకి ఆన్‌లైన్ వేలంలో భారీ మొత్తం

**దోహా:** అర్జంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం డిగో మరడోనా హ్యాండ్‌ఆఫ్ గాడ్ జెర్సీకి మరో అరుదైన గౌరవం లభించింది. ఖతార్‌లోజరిగే ప్రతిష్టాత్మక ఫిఫా ప్రపంచకప్‌లో మరడోనా జెర్సీని ప్రత్యేక డిస్‌ప్లేలో ఉంచుతున్నారు. ఆదివారం నుంచి ఏప్రిల్ ఒకటవ తేదీవరకూ ఖతార్‌లోని స్పోర్ట్స్ మ్యూజియంలో ఉంటుందని ఇక్కడి అధికారులు ప్రకటించారు. నాలుగునెలలక్రితమే మరడోనా హ్యాండ్‌ఆఫ్ గాడ్ జెర్సీని వేలంవేస్తే భారీమొత్తం వచ్చింది. అయితే జెర్సీని కొన్న వ్యక్తిపేరును ఇప్పటికీ బయటపెట్టలేదు. మరడోనాకు వీరాభిమాని అయిన అజ్ఞాతవ్యక్తిజెర్సీని 71 లక్షలపౌండ్లకు అంటే భారత కరెన్సీలో సుమారు 67 కోట్ల 72 లక్షలకు కొనుగోలుచేసాడు. 1986 సాకర్ వరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్‌తోజరిగిన క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో మరడోనా ఈ జెర్సీనే ధరించాడు. ఈ మ్యాచ్‌లో మరడోనా రెండు గోల్స్‌చేయగా అందులో ఒకటి హ్యాండ్‌ఆఫ్ గోల్‌కూడా ఉంది. ఈ గోల్ అప్పట్లో వివాదాస్పదం అయింది. మరడోనా తన ఆటతో అర్జంటీనాను 2:1తో గెలిచి సెమీఫైనల్‌కు చేర్చాడు. మ్యాచ్ తర్వాత తన జెర్సీని మరడోనా ఇంగ్లండ్‌ప్లేయర్ స్టీవ్ హాడ్జ్‌కు అందచేసాడు. ఇప్పటివరకూ దాచుకున్న హాడ్జ్ ఏప్రిల్‌లో సోతీబై అనే ఆన్‌లైన్ వేలం సైట్‌లో అమ్మకానికి పెట్టాడు.

# బుమ్రా విషయమై ఇప్పటికిప్పుడు చెప్పలేం

## టీమిండియా కోచ్ రాహుల్ ద్రావిడ్



**న్యూఢిల్లీ:** టీమిండియా పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా టి20 ప్రపంచకప్ జట్టులో ఉంటాడా లేదాఅన్న ఉత్కంఠ ఇప్పటికీ వీడలేదు. వెన్నునొప్పి కారణంగా దక్షిణాఫ్రికా సిరీస్‌కు దూరం అయిన సంగతి తెలిసిందే. మెగా టోర్నీకి కూడా కష్టమేనన్న వ్యాఖ్యలు వస్తున్నాయి. అయితే బుమ్రా గాయంపై బిసిసిఐ అధ్యక్షుడుసౌరభ్ గంగూలీ ఇప్పటికే స్పందించాడు. బుమ్రా ఇంకాప్రపంచకప్‌నుంచి నిష్క్రమించలేదు. దీనిపై ఉత్కంఠ ఉంది. ఆతడు జట్టుకు దూరం అయినట్లు ఇప్పుడే చెప్పలేమన్నాడు. తాజాగా టీమిండియా కోచ్ రాహుల్‌ద్రవిడ్‌కూడా బుమ్రా అంశంప్రస్తావించాడు. ఇప్పటివరకూ బుమ్రా దక్షిణాఫ్రికాతో టి20 సిరీస్‌కు మాత్రమే అందుబాటులోలేడు. జాతీయ క్రికెట్ అకాడమీకి వెళ్లాడు. అక్కడ వైద్యబృందంపరిశీలించి పరిస్థితి ఏంటనేది వెల్లడిస్తుంది. రాబోయే రెండుమూడురోజుల్లో ఏంజరుగుతుందనేది తెలియాలంటే వేచిచూడాలి. గత మెడికల్‌రిపోర్టులు లోతుగాపరిశీలించలేదు. నిపుణులు చెప్పేదానిపైనే నేను ఆధారపడతానని అన్నాడు. ప్రస్తుతం బుమ్రాను దక్షిణాఫ్రికాతో సిరీస్‌కుమాత్రమే తప్పించారు. అధికారికంగా ఇప్పటికీ ఆతడు టి20 ప్రపంచకప్‌నుంచి వైదొలిగినట్లు కాదు. మనకు అనుకూలంగానే నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నామని ద్రవిడ్ మీడియాకు తెలిపాడు. దక్షిణాఫ్రికాతో మిగిలిన రెండు టి20లకు మహ్మద్‌సిరాజ్‌ను ఎంపికచేసిన సంగతి తెలిసిందే.



# ఐపిఎల్ వేలంలోకి ఆల్‌రౌండర్ యూసుఫ్ పఠాన్

**ముంబయి:** క్రికెట్‌లోని అన్నిఫార్మాట్లకు గుడ్‌బై చెప్పిన టీమిండియా ఆల్‌రౌండర్ యూసుఫ్‌పఠాన్ ఐపిఎల్‌లోకి రీ ఎంట్రీ ఇస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చేనెల 13,14న బెంగళూరు వేదికగా జరుగుతున్న ఐపిఎల్‌మెగా వేలంలో పఠాన్‌పాల్గొంటాడని తెలుస్తోంది. 39 ఏళ్ల పఠాన్ 2019లో క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్లనుంచి తప్పుకున్నాడు. ప్రస్తుతం ఫామ్‌పరంగా, ఫిట్‌నెస్‌పరంగా మంచి స్థితిలో ఉన్నాడు. ఈ ఏడాది ఐపిఎల్ ఆడే ఆలోచనలో ఉన్నట్లు ఆయన మిత్రులు చెపుతున్నారు. లెజెండ్స్ లీగ్‌లోజరిగిన మ్యాచ్‌లో యూసుఫ్ పఠాన్ తన పాత ఆటతీరును కనబరుస్తూ చెలరేగాడు.

దీంతో యూసుఫ్ ఈ ఏడాది ఐపిఎల్‌లో ఆడటం ఖాయమేనని తెలుస్తోంది. యూసుఫ్‌ను కొనుగోలుచేసేందుకు పలు జట్లుకూడా ఆసక్తితోఉన్నాయి. లెజెండ్స్‌లీగ్‌లో మహారాజాస్ తరపున బరిలోకి దిగిన యూసుఫ్ 176 పరుగుల లక్ష్యఛేదనలో 34 పరుగులకే మూడు వికెట్లుకోల్పోయి కష్టాల్లో ఉన్న సమయంలో యూసుఫ్‌క్రీజులోకి వచ్చాడు. 40 బంతుల్లోనే 80 పరుగులతో తుఫాన్ ఇన్నింగ్స్ ఆడాడు. తొమ్మిదిఫోర్లు, ఐదు సిక్స్‌లు బాదాడు. 200 స్ట్రైక్‌రేట్‌తో బ్యాటింగ్‌చేసాడు. ఐదుసిక్స్‌లు, నాలుగుఫోర్లతో అంతకుముందు 28 బంతుల్లోనే అర్ధశతకంచేసాడు.

కెప్టెన్ మహ్మద్ కైఫ్‌తో కలిసి నాలుగో వికెట్‌కు 117 పరుగులు జోడించాడు. ఐపిఎల్‌లో గతంలో యూసుఫ్ పఠాన్ పలు జట్లలో ఆడాడు. కోల్‌కత్తా నైట్‌రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్‌లున్నాయి. మొత్తం 174 మ్యాచ్‌లు ఆడిన పఠాన్ 29 సగటుతో 3204 పరుగులుచేసాడు. ఆతడి అత్యధిక స్కోరు 100 పరుగులు, ఈక్రమంలో 262 ఫోర్లు, 158 సిక్స్‌లు బాదాడు.

# మోడీ చేతులమీదుగా 5జి సేవలు షురూ

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** భారత్‌లో 5జి సేవలు శనివారం మొదలయ్యాయి. ఢిల్లీలో జరుగుతున్న ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసి)లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ సేవలను అధికారికంగా ప్రారంభించారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ ఈ నెల 4వ తేదీ వరకు కొనసాగుతుంది. దీన్ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికం, సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కలిసి నిర్వహిస్తున్నాయి. ఈ యేడాది ఆగస్టులో జరిగిన 5జి స్పెక్ట్రమ్ వేలంలో ఒకటిన్నర లక్షల కోట్ల రూపాయల మొత్తం బిడ్లను డాట్ అందుకుంది.



స్పెక్ట్రమ్ వేలంలో రిలయన్స్ జియో, అదానీ గ్రూప్, భారతీఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలు పాల్గొన్నాయి. అదానీ గ్రూప్ తన సొంత అవసరాల కోసం స్పెక్ట్రమ్‌ను కొన్నది. రిలయన్స్ జియో, ఎయిర్ టెల్, విఐ ద్వారా 5జి సేవలు ఢిల్లీ, ముంబైతో పాటు ఏడు నగరాల్లో అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. అయితే ఇందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉంది. రిలయన్స్ జియో ఇప్పటికే జియో 5జి సర్వీస్‌ను దశల వారీగా అందించాలని తమ వార్షిక సర్వసభ్య సమావేశంలో నిర్ణయించింది. ఈ దీపావళి నాటికి నాలుగు ప్రధాన నగరాలు అంటే ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబైలో 5జి సేవలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అంటే ఈ నెలాఖరు వరకు ఈ నగరాల్లో 5జి నెట్‌వర్క్ అందుబాటులోకి వస్తుంది. దేశంలోని ఇతర ప్రాంతాల్లో జియో 5జి సేవలు పొందాలంటే వచ్చే యేడాది వరకు వేచి చూడాల్సి ఉంటుంది. కాబట్టి 5జి సేవలు శనివారం మొదలైనా, అందరూ దాన్ని ఉయోగించడం కుదరదు. తెలుగు రాష్ట్రాల్లో 5జి ఇప్పుడే మొదలయ్యే అవకాశం లేదు. వాస్తవానికి ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబై నగరాల్లో కూడా దీపావళి నాటికి కొన్ని ప్రాంతాల్లోనే జియో 5జి సేవలు అందుబాటులో ఉంటాయి. ఢిల్లీ విమానాశ్రయం మూడో టెర్మినల్‌లో ఇప్పుడు సేవలకు 5జి సిద్ధంగా ఉంది. అక్కడి ప్రయాణికులు 20 రెట్ల వేగవంతమైన కనెక్టివిటీని పొందుతారు. 5జి సేవలు ప్రారంభించిన తర్వాత రెండు, మూడేళ్లలో దేశంలోని ప్రతి ప్రాంతానికి ఈ సేవలను అందుబాటులోకి తెస్తామని కేంద్ర ఐటి మంత్రి అశ్విని వైష్ణవ్ ఇటీవల ప్రకటించారు.

# సిఎన్‌జి ధరలకు రెక్కలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** ప్రస్తుత తరుణంలో ధరలు పెరిగిపోతున్నాయి. నిత్యవసర సరకులతో పాటు అన్నింటి ధరలు ఎగబాకుతున్నాయి. ఇక తాజాగా సహజవాయువు ధరలకు రెక్కలొచ్చాయి. విద్యుత్ ఉత్పత్తికి, ఎరువుల తయారీకి ఉపయోగించే సహజవాయువు ధరలను (నాచురల్ గ్యాస్) కేంద్ర ప్రభుత్వం 40 శాతం మేరకు పెంచింది. అంతర్జాతీయ రేట్లకు అనుగుణంగా ఈ పెంపు నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిత్వ శాఖకు చెందిన పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలసిస్ సెల్ తెలిపింది. ఈ ధరల పెంపు అమలు అక్టోబరు 1 నుంచి అమల్లోకి రానున్నట్లు పేర్కొంది. అయితే వాహనాల్లో సిఎన్‌జిగానూ, ఇళ్లల్లో వంట కోసం ఉపయోగించే పైప్‌లైన్ గ్యాస్‌నూ సహజ వాయువుగా వినియోగిస్తుంటారు. ఢిల్లీ, ముంబై వంటి ప్రధాన నగరాల్లో ఈ ధరలు పెరగనున్నాయి. అయితే ఈ సిఎన్‌జి ధరలు పెరిగితే వాహనదారులపై భారం పడనుంది. అయితే ఈ సహజ వాయులు ధర 2019 ఏప్రిల్ నుంచి మూడోసారి పెరిగింది. విద్యుత్ ఉత్పత్తి, ఎరువుల తయారీ, ఆటోమొబైల్స్ నడపడానికి సిఎన్‌జిగా మార్చబడే సహజ వాయువు. అదే సమయంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, దాని భాగస్వామి బిపి పిఎల్‌సి మాత్రం కేజి బేసిన్‌లో డి6బ్లాక్ నుంచి గ్యాస్ ధరను 9.92 డాలర్ల నుంచి 12.6 డాలర్లకు పెంచేసింది.



గత సంవత్సరం సిఎన్‌జి గ్యాస్ పెరగడంతో పైప్డ్ గ్యాస్ ధరల పెరుగుదల ఉండే అవకాశం ఉంది. ప్రభుత్వం ఏడాదికి రెండుసార్లు గ్యాస్ ధరలపై సమీక్ష జరుపుతుంది. అమెరికా, కెనడా, రష్యాలో గ్యాస్‌ధరలు ఎక్కువగా ఉండడం వల్ల, మిగతా దేశాల్లో ధర నిర్ణయించడం ఆలస్యం అవుతుంది. ప్రస్తుతం ఉన్న 6.10 డాలర్ల నుంచి 8.57 డాలర్లకు పెంచారు. అలాగే రిలయన్స్‌ఇండస్ట్రీస్, బిపి కలిసి సముద్రంలో అత్యంత లోతైన కేజి డి6 బ్లాక్ లో వెలికితీస్తున్న గ్యాస్‌కు ప్రస్తుతం చెల్లిస్తున్న 9.92 డాలర్లకు బదులు ఇకపై 12.6 డాలర్లు చెల్లించనున్నారు. ధరల పెరుగుదలపై ఫోకస్ గత 8 నెలల నుంచి ధరల నియంత్రణపై ఆర్‌బిఐ మరింత దృష్టి సారించింది.

# వాణిజ్యం

# వచ్చే యేడాదికి గ్రామాల్లోనూ 5జి సేవలు: అంబానీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** దేశ టెలికం రంగంలో కొత్త శకానికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ శ్రీకారంచుట్టారు. ఢిల్లీలో శనివారం జరిగిన ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2022లో భాగంగా 5జి సేవలను ప్రధాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్‌అంబానీ సహా పలువురు టెలికంరంగ ప్రముఖులుపాల్గొన్నారు. ఈసందర్భంగా అంబానీ మాట్లాడుతూ, వచ్చే యేడాది డిసెంబర్ నాటికి ప్రతి గ్రామానికీ 5జి సేవలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. 5జి సేవలను మేం తీసుకొస్తున్నందుకు చాలా గర్వంగా ఉంది. టెలికం రంగంలో నాయకత్వ పాత్ర పోషించేందుకు మేం సిద్ధంగాఉన్నాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, రోబోటిక్స్, బ్లాక్ చెయిన్, మెటావర్స్ వంటి 21వ శతాబ్దపు సాంకేతికతకు ఇదే పునాదికానుంది అని ముఖేష్ అంబానీ తెలిపారు. దేశ ప్రజలందరికీ అందుబాటు ధరల్లో 5జి సేవలను అందించేందుకు రిలయన్స్ జియో సిద్ధమవుతోందని అంబానీ ఈ సందర్భంగా తెలిపారు. 2023 డిసెంబరు నాటికి దేశంలోని ప్రతి మారుమూల ప్రాంతానికి ఈ సేవలను అందుబాటులోకి వ్యక్తం చేశారు.

# జిఎస్‌టి వసూళ్లు రూ.1.40 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** దేశంలో వస్తు సేవల పన్ను వసూళ్లు మరోసారి రికార్డుస్థాయిలో నమోదయ్యాయి. సెప్టెంబరు నెలకుగానూ రూ.1,47,686 కోట్లు వసూలైనట్లు కేంద్ర ఆర్థిక శాఖ శనివారం వెల్లడించింది. గతేడాది సెప్టెంబరు నెలతో పోలిస్తే 26శాతం వృద్ధి నమోదైంది. కాగా జిఎస్‌టి వసూళ్లు రూ.1.40 లక్షల కోట్లపైన నమోదవ్వడం వరుసగా ఇది ఏడోసారి కావడం విశేషం. జిఎస్‌టి కౌన్సిల్ తీసుకున్న పలు చర్యలు, ఆర్థిక వ్యవస్థ పుంజుకోవడం, భారీ స్థాయిలో జిఎస్‌టి వసూళ్లకు దోహదం చేసినట్లు ఆర్థిక శాఖ వెల్లడించింది. సెప్టెంబరు నెల జిఎస్‌టి వసూళ్లలో సిజిఎస్‌టి రూ.25,271 కోట్లు కాగా, రూ.31,813 కోట్లు ఎస్‌జిఎస్‌టి రూపంలో వచ్చాయి. ఇంటిగ్రేటెడ్ జిఎస్‌టి రూ.80,464 కోట్లు, సెస్ రూపంలో మరో రూ.10,137 కోట్లు సమకూరినట్లు ఆర్థిక శాఖ వెల్లడించింది. గత నెలలో దిగుమతుల ద్వారా వచ్చిన ఆదాయం 39శాతం పెరిగిందని, ఇక దేశీయ లావాదేవీల ఆదాయంలో 22 శాతం వృద్ధి నమోదైందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇక రాష్ట్రాల పరంగా వసూళ్లు చూసినప్పుడు తెలంగాణలో గతేడాదితో పోలిస్తే ఈ యేడాది వసూళ్లు 12 శాతం పెరిగాయి. తెలంగాణ 2021లో సెప్టెంబరులో రూ.3,494 కోట్లుగా ఉన్న ఈ వసూళ్లు, గత నెలలో రూ.3,915 కోట్లుగా నమోదయ్యాయి. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో జిఎస్‌టి వసూళ్లలో 21 శాతం వృద్ధి కనిపించింది. ఎపిలో గతేడాది సెప్టెంబరులో రూ.2,595 కోట్లుగా ఉన్న వసూళ్లు, గత నెలలో రూ.3132 కోట్లకు పెరిగాయి.



# ఎల్‌పిజి వాణిజ్య సిలిండర్ ధర తగ్గింపు

**ముంబై, అక్టోబరు 1:** పండుగ సీజన్‌లో ఎల్‌పిజి సిలిండర్ల ధరల్లో ఉపశమనం లభించింది. ప్రతి నెల ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ ధరలను సవరిస్తుంటాయి చమురు కంపెనీలు. అయితే ఈ ఉపశమనం కేవలం వాణిజ్య సిలిండర్ల వినియోగించే వారికి మాత్రమే. అయితే డొమెస్టిక్ ఎల్‌పిజి సిలిండర్‌లో ఎలాంటి మార్పు చేయలేదు. చమురు కంపెనీలు ఇచ్చిన సమాచారం ప్రకారం 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర అక్టోబరు 1 నుంచి రూ.25.2 తగ్గింది. అదే సమయంలో కోల్‌కతాలో రూ.36.5, ముంబైలో రూ.32.5, చెన్నైలో రూ.35.3 సిలిండర్ ధర తగ్గింది. ఎల్‌పిజి ధరలు ప్రతి నెలా మొదటి తేదీన సమీక్షించబడతాయి. సమీక్ష తర్వాత హోటళ్లు, రెస్టారెంట్ల ధరలు తగ్గుతాయని అంచనా. ధరల మార్పు తర్వాత 19 కిలోల ఇండేన్ సిలిండర్ ఢిల్లీలో రూ.1859.5 ఉండగా, ఇది గతంలో 1885 ఉంది. అదే సమయంలో కోల్‌కతాలో వాణిజ్య సిలిండర్ ధర రూ.1959గా ఉంది. ఇది గతంలో రూ.1995.5కు అందుబాటులో ఉంది. ముంబైలో వాణిజ్య సిలిండర్ ధర రూ.1844 నుంచి రూ.1811.5కి తగ్గింది. చెన్నైలో ఎల్‌పిజి సిలిండర్ ధర రూ.2045 నుంచి రూ.2009.5కి తగ్గింది. అంతకుముందు సెప్టెంబర్‌లో సిలిండర్ ధర రూ.19.5 తగ్గినప్పుడు ధరలు కూడా తగ్గించబడ్డాయి. అక్టోబర్‌లో తగ్గింపుతో వరుసగా గత 5 నెలలుగా వాణిజ్య గ్యాస్ ధరలలో ఉపశమనం లభించింది. సెప్టెంబర్ 1న కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర తగ్గింది. అంతకుముందు జులై 6న 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధరపై రూ.8.5 తగ్గింది. ఇక జులై 6న 14.4 కిలోల గ్యాస్ సిలిండర్ ధర రూ.50 పెంచారు. అంతకుముందు అంటే మే 19న గ్యాస్ ధరలను సవరించబడ్డాయి. ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో రూ.10.53, కోల్‌కతాలో రూ.1079, ముంబైలో రూ.1052, చెన్నైలలో రూ.1068 ఉంది. హైదరాబాద్‌లో రూ.1101గా ఉంది.



# వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

| | | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 106 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 128 |
| విత్ స్కిన్ | (with skin) | 186 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 211 |

# రెండేళ్లలో దేశం మొత్తం 5జి సేవలందిస్తాం

## ఎయిర్‌టెల్ ఛైర్మన్ సునీల్ భారతి మిట్టల్

**ముంబై, అక్టోబరు 1:** కొన్ని నగరాల్లో మాత్రమే ప్రారంభించిన 5జి సేవలను 2024 మార్చినాటికి దేశం మొత్తం అమలుచేస్తామని ఎయిర్‌టెల్ ఛైర్మన్ సునీల్ మిట్టల్ ప్రకటించారు. భారతీ ఎయిర్‌టెల్ ప్రతినిధిగా సునీల్‌భారతి మిట్టల్ మాట్లాడుతూ 5జి సేవలను దేశంలోని మరిన్ని నగరాలకు 2023 మార్చినాటికి అందిస్తామని, 2024 మార్చినాటికి దేశం మొత్తం 5జి సేవలు అమలుచేస్తామని ప్రకటించారు. ఆరో మొబైల్ కాంగ్రెస్‌నుద్దేశించి ఆయన మాట్లాడుతూ కంపెనీ విస్తరణ ప్రణాళికలను వివరించారు. శనివారం ఎయిర్‌టెల్ కూడా జియోతోపాటు ఎనిమిది నగరాల్లో 5జి సేవలను ప్రారంభించింది. ఇపుడు 13 నగరాల్లో 5జి సేవలు అందించేందుకు సిద్ధంచేసామని, ప్రస్తుతం ఐదింటిలోనే అమలుకు వచ్చినట్లు తెలిపారు. 5జినెట్‌వర్క్‌తో ఎయిర్‌టెల్ దేశంలో అతిపెద్ద నెట్‌వర్క్ కలిగి ఉన్న టెల్కోగా రూపాంతరం చెందుతుందని వెల్లడించారు. మూడో అతిపెద్ద కంపెనీగా ఉన్న వొడాఫోన్ ఐడియా మాత్రం ఎప్పటి నుంచి 5జి సేవలందిస్తామన్నది స్పష్టంచేయలేదు. అయితే మిట్టల్ మాట్లాడుతూ 5జిసేవలు అందించడంద్వారా భారత్ ఐదులక్షలకోట్ల ఆర్థిక వ్యవస్థగా రానున్న కొద్దిరోజుల్లోనే రూపాంతరం చెందుతుందని, డిజిటల్ ఆర్థికవ్యవస్థ పరంగా ఇప్పటికే లక్ష కోట్ల డాలర్ల వ్యవస్థగా మారిందని చెప్పారు. 2023 నుంచి 2040 లోపు 455 బిలియన్ డాలర్ల వ్యవస్థ వృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.